




# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY








బుధవారం 03-09 -2025 | సంపుటి: 27 సంచిక: 143 | Wednesday 03- 09- 2025 | Vol.No 27 Issue No .143 | హైదరాబాద్ Hyderabad | పేజీలు: 12+12 | వెల: రూ.1.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA | www.visionandhra.in


## ఉద్యోగ సంఘాలతో మంత్రుల చర్చలు

• ఆందోళనలు వాయిదా వేసుకున్న ఉద్యోగులు




హైదరాబాద్,సెప్టెంబర్ 1:సచివాలయంలో ఉద్యోగ సంఘాల జేఏసీతో డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు చర్చించారు. ఈనెల 8న విధివిధానాలు ఖరారు చేసి, త్వరలో హెల్త్ కార్డులు మంజూరు చేస్తామని కేబినెట్ సబ్ కమిటీ- హామీ ఇచ్చింది. టీచర్ల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక సమావేశం ఏర్పాటు- చేస్తామని మంత్రివర్గ ఉప సంఘం తెలిపింది. పెండింగ్ బిల్లుల విడుదల, నర్సింగ్ డైరెక్టరేట్ ఏర్పాటుకు హామీ లభించింది. విజిలెన్స్, ఏసీబీ కేసులతో రెండేళ్లకు పైగా సస్పెన్షన్‌లో ఉన్న ఉద్యోగులకు పోస్టింగ్‌లు ఇచ్చేందుకు కేబినెట్ సబ్ కమిటీ- అంగీకారం తెలిపింది. ఈ నేపథ్యంలో ఈనెల 8 నుంచి 19 వరకు చేపట్టనున్న జిల్లా బస్సు యాత్ర, 12న ఛలో హైదరాబాద్ వాయిదా వేస్తున్నట్టు- ఉద్యోగ సంఘాల ఐకాస తెలిపింది.

## సవాళ్లు ఎదురైనా.. భారత్ 7.8 శాతం వృద్ధి రేటు

• పరోక్షంగా అమెరికా సుంకాలపై ఘాటు వ్యాఖ్యలు
• సెమికాన్ ఇండియా సదస్సులో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,సెప్టెంబర్2 : ఎన్ని సవాళ్లు ఎదురైనప్పటికీ భారత్ 7.8 శాతం వృద్ధి రేటును సాధించిందని.. దేశ ఆర్థిక వ్యవస్థ అంచనాలను మించి రాణిస్తోందని ప్రధాని మోడీ అన్నారు. దిల్లీలోని యశోభూమిలో నిర్వహించిన సెమీకాన్ ఇండియా 2025 సదస్సులో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికా విధిస్తున్న సుంకాలను ఉద్దేశిస్తూ.. ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇతరుల ఆర్థికస్వార్థం వల్ల ప్రపంచ పరిస్థితుల్లో అనిశ్చితి నెలకొన్నప్పటికీ భారత్ మాత్రం స్థిరంగా అభివృద్ధి వైపు ముందడుగు వేస్తోందన్నారు. ప్రపంచంలోని వివిధ కంపెనీలు మేకిన్ ఇండియా కోసం భారత్‌కు రావాలని.. ప్రపంచం కోసం తయారీలు చేపట్టాలని పిలుపునిచ్చారు. సెమీకాన్ ఇండియా 2025 సదస్సులో 40 దేశాల ప్రతినిధులు పాల్గొనడంపై సంతోషం వ్యక్తంచేశారు. తమ ప్రభుత్వ పాలనలో భారత్‌లో రాజకీయ స్థిరత్వం, ఆర్థిక స్థిరత్వం, విధానాల్లో పారదర్శకత వంటి పలు




మార్పులు చోటుచేసుకున్నాయని అన్నారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత్.. త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని విశ్వాసం వ్యక్తంచేశారు. ఈ వృద్ధి కేవలం ఒకే రంగానికి పరిమితం కాకుండా అన్నిరంగాల్లో కనిపిస్తోందని మోదీ అన్నారు. ఆర్థిక స్వార్థం వల్ల ఎదురయ్యే సవాళ్లు ఎదుర్కొంటామని ప్రధాని మోడీ

మిగతా 2లో..

## 5వేలమంది విఆర్‌వోలకు నియామక పత్రాలు

• 5న సిఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందచేత



హైదరాబాద్,సెప్టెంబర్ 1 : నూతనంగా నియమితులైన 5వేల మంది విలేజ్ రెవెన్యూ ఆఫీసర్లకు ఈ నెల 5వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియామక పత్రాలను అందజేయనున్నట్టు- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు తెలియజేశారు. వీఆర్వోలకు నియామక పత్రాలను మాదాపూర్ లోని హైటెక్స్ లో 5వ తేదీ నాలుగు గంటలకు అందజేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి తో పాటు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తదితర మంత్రులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమ ఏర్పాట్లపై మంగళవారం సంబంధిత కార్యదర్శులు ఉన్నతాధికారులతో సి.ఎస్. టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.

మిగతా 2లో..

## పరస్పర ప్రయోజనకర ఒప్పందాలకు సిద్ధమే

• ఏ విషయంలోనూ డెడ్‌లైన్స్ పనిచేయవు
• కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూశ్ గోయల్

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 1 : పరస్పరం ప్రయోజనకరమైన ఒప్పందాలకు తాము సిద్ధమని భారత వాణిజ్యశాఖ మంత్రి పీయూశ్ గోయల్ అన్నారు. అమెరికాతో వాణిజ్య చర్చల విషయంలో ప్రతిష్టంభన నెలకొన్న తరుణంలో మంత్రి స్పందించారు. డెడ్‌లైన్స్ పనిచేయవని తేల్చిచెప్పారు. డెడ్‌లైన్స్ పెట్టుకొని మేం వాణిజ్య ఒప్పందాలపై ఎన్నడూ చర్చలు జరపబోం. ఇరువర్గాలకు ప్రయోజనం చేకూర్చే వాణిజ్య ఒప్పందం కోసం మేం ఎల్లప్పుడూ చర్చలకు సిద్ధమే అని పరిశ్రమ వర్గాలతో జరిగిన కార్యక్రమంలో గోయల్ వెల్లడించారు. మార్చిలో మొదలైన భారత్-అమెరికా వాణిజ్య చర్చలు.. ఇప్పటివరకు ఐదు దఫాలుగా జరిగాయి. ఇవి జరుగుతుండగానే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ మనపై సుంకాల మోత మోగించారు. దాంతో గతంలో విధించిన 25 శాతానికి అదనంగా మరో 25 శాతం కలిపి



భారత్ ఎగుమతులపై 50శాతం భారం పడుతోంది. ఈ తరుణంలో ఆరవ రౌండ్ చర్చలు ప్రస్తుతానికి వాయిదా పడ్డాయి. మరోపక్క భారత్ యూరోపియన్ యూనియన్ మధ్య వాణిజ్య చర్చలు తుదిదశకు చేరుకున్నాయని,

మిగతా 2లో..

## కవితది వారి కుటుంబ సమస్య

• ఆస్తుల పంపకంలో వచ్చిన తగాదాలు
• ఆమె సస్పెన్షన్‌పై మేం స్పందించబోం
• కవితను కాంగ్రెస్‌లో చేర్చుకునేది లేదు
• పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ తదితరుల విమర్శలు

హైదరాబాద్,సెప్టెంబర్ 1: భారత రాష్ట్ర సమితి నుంచి ఎమ్మెల్సీ కవిత సస్పెండ్ కావడంపై తాము స్పందించబోమని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు.ఆమెపై సస్పెన్షన్ ఆ పార్టీ అంతర్గత వ్యవహారమని చెప్పారు. ఆస్తులు, వాటాల్లో వారి మధ్య తగాదాలు న్నాయని గతంలోనే తాను చెప్పినట్లు- గుర్తు చేశారు. ఆ తగాదాలే సస్పెన్షన్‌కు దారి తీసి ఉండొచ్చన్నారు. కొందరు కవిత వెనుక ఉన్నామన్నారు. మరికొందరు హరీశ్‌రావు, సంతోష్ వెనుక ఉన్నామని చెబుతున్నారు. కానీ, మేం ప్రజల వెంట ఉన్నాం. మిగతా ఎవరి వెనకాల లేము. మేం ప్రభుత్వాన్ని నడుపుతున్నాం. ప్రజలు మా వెంట ఉన్నారు. ఎవరికో వత్తాసు పలకాల్సిన అవసరం మా పార్టీకి, సీఎంకు లేదని మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.



అవినీతిపరులందరినీ దూరం పెడతాం. కేసీఆర్ కుటుంబం కూడా అవినీతిలో కూరుకుపోయింది. అవినీతి సంపదలో వాటాల విషయంలో తగాదా వచ్చినట్లుంది. వారి తగాదాలతో మాకు సంబంధం లేదని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు.అలాగే కవితను కాంగ్రెస్‌లో చేర్చుకునేది లేదని, అవినీతిపరులకు ఇందులో స్థానం లేదన్నారు. ఇదిలావుంటే కల్వకుంట్ల కవితను బీఆర్‌ఎస్ పార్టీ సస్పెండ్ చేయడంపై కాంగ్రెస్ పార్టీ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ మంగళవారం హైదరాబాద్‌లో స్పందించారు. కల్వకుంట్ల కవితది కుటుంబ సమస్య, డబ్బులు సమస్య అని ఆయన అవర్ణించారు. కవిత సస్పెన్షన్ విషయం కాంగ్రెస్ పార్టీతో సంబంధం లేని అంశమని స్పష్టం చేశారు. పంపకాలలో తేడా వచ్చినందుకే కవిత మాట్లాడుతోందని విమర్శించారు. గత పదేళ్ల పాలనలో జరిగిన అవినీతిపై పూర్తి విషయాలు బయట పెట్టాలంటూ కవితను ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ డిమాండ్

మిగతా 2లో..

## వారం రోజుల్లో 27,470 మెట్రిక్ టన్నుల యూరియా

• సరఫరాలో రైతులకు ఇబ్బందులు రాకుండా పంపిణీ
• 5 రోజులలో పంట నష్టం సర్వే పూర్తి
• అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశాలు

హైదరాబాద్,సెప్టెంబర్ 1 : రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఎరువుల సరఫరా విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటు-ందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు స్పష్టం చేశారు. రైతులకు అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచడానికి, కేంద్రంతో



ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని చెప్పారు.

మిగతా 2లో..

## కాళేశ్వరం కూలింది... బిఆర్‌ఎస్ కుప్పకూలింది

• మూడు పిల్లర్లు కూలితే..ఇప్పుడు పార్టీ మూడు ముక్కలు
• సిబిఐకి ఆధారాలు ఇచ్చి రేవంత్ నిజాయితీ చాటాలి
• కవిత వ్యాఖ్యలతో కాళేశ్వరం అనకొండలు బయటపడ్డాయి
• బిజెపి ఎంపి లక్ష్మణ్ వ్యాఖ్య

హైదరాబాద్,సెప్టెంబర్ 1 : మొన్న కాళేశ్వరం కూలింది, నిన్న బీఆరెస్ కూలిందని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ విమర్శించారు. కాళేశ్వరం మూడు పిల్లర్లు కూలిపోతే, బీఆర్‌ఎస్ మూడు ముక్కలు అయ్యిందని ఎద్దేవా చేశారు. అవినీతి పరులకు బీజేపీలో చోటులేదని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు.. రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతి కేసు విషయంలో కేంద్రానికి లేఖ రాసిందని తెలిపారు. సీబీఐతో దర్యాప్తు



చేయాలంటూ.. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని చెప్పుకొచ్చారు. కాళేశ్వరం విషయంలో 22 నెలల నుంచి సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు కాలయాపన చేశారో.. తెలంగాణ

మిగతా 2లో..

## జస్టిస్ సుదర్శన్ రెడ్డి గెలుపు అత్యావశ్యకం

మీడియాతో ప్రొఫెసర్ కోదండరామ్




హైదరాబాద్,సెప్టెంబర్ 1 : ఈ ఉపరాష్ట్రపతి ఎన్నికలు.. దేశ ప్రయాణం ఏ దిశలో సాగాలో నిర్దేశించే ఎన్నికలని తెలంగాణ జన సమితి అధ్యక్షుడు

మిగతా 2లో..

## రాష్ట్రంలో డిమాండ్‌ను మించి ఎరువులు

• రైతులు ఎవ్వరూ ఆందోళన చెందవద్దు
• ఇ-క్రాప్ ద్వారా పంటల సాగు వివరాలు నమోదు
• ఉల్లి నిల్వలను పూర్తిగా కొనుగోలు చేయాలి
• అధికారులను ఆదేశించిన సిఎం చంద్రబాబు

అమరావతి,సెప్టెంబర్1 :రాష్ట్రంలో ఎరువుల సరఫరాపై రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. డిమాండ్ కంటే అదనంగానే నిల్వలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఎరువులు బ్లాక్ మార్కెట్‌కు తరలిపోకుండా కఠినంగా వ్యవహరించాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఉద్యాన పంటలు, ఎరువుల లభ్యత, మార్కెటింగ్ శాఖపై సమీక్ష నిర్వహించారు. ఇ-క్రాప్ ద్వారా రాష్ట్రంలో ఎంత మేర ఏ పంటలు సాగు అవుతున్నాయి. ఎరువుల వినియోగం ఎంత జరుగుతుందన్న లెక్కలు తీయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. నిరంతర పర్యవేక్షణ



ద్వారా సమస్య రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈసారి 2.02 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి సరఫరా అయ్యిందని.. వాస్తవ డిమాండ్ కంటే అదనంగా నిల్వలు ఉన్నాయని అధికారులు వివరించారు. గతంతో పోలిస్తే

మిగతా 2లో..

## ఉత్తరాదిలో వర్ష బీభత్సం

• మళ్లీ పెరిగిన వరదలు
• పలు రాష్ట్రాల్లో వరదలతో అతలాకుతలం
• ఢిల్లీని ముంచెత్తిన యుమునా వరదలు



మిగతా 2లో..

## సీఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట

• కేసులో వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు




మిగతా 2లో..

హైదరాబాద్,సెప్టెంబర్2: తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. 2021లో నమోదైన కేసులో వ్యక్తిగత హాజరు నుంచి తెలంగాణ హైకోర్టు

## కవితది వారి కుటుంబ సమస్య

చేశారు. హరీష్ రావు, సంతోష్ రావు వెనక రేవంత్ రెడ్డి ఎందుకు ఉంటారని ఆయన సందేహం వ్యక్తం చేశారు. హరీష్, సంతోష్ బాగోతాన్ని బయటపెట్టిందే సీఎం రేవంత్ రెడ్డి అని ఈ సందర్భంగా ఎంపీ అనిల్ గుర్తు చేశారు. ఇక ఇదే అంశంపై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కవిత చెప్పిన విషయాలను సాక్ష్యంగా తీసుకోవాలని ఆయన అభిప్రాయ పడ్డారు. 10 ఏళ్ల అవినీతి విషయాలను రాతపూర్వకంగా సీబీఐకి ఇవ్వాలని ఈ సందర్భంగా కవితకు ఆయన సూచించారు. తన కుటుంబంలో ఎవరెంత అవినీతి చేశారో కూడా బయట వచ్చి చెప్పాలంటూ కవితను ఆయన డిమాండ్ చేశారు. అయితే కాంగ్రెస్ పార్టీలోకి కవితను తీసుకునేదే లేదని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## వారం రోజుల్లో 27,470 మెట్రిక్ టన్నుల యూరియా

నిన్న ఒక్కరోజులోనే రాష్ట్రానికి 9,000 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా కాగా, ఈ రోజు మరో 5,000 మెట్రిక్ టన్నులు చేరనున్నాయని వెల్లడించారు. ఈ యూరియా రైల్వే రేక్ పాయింట్లయిన సనత్ నగర్, వరంగల్, జడ్చర్ల, నాగిరెడ్డిపల్లి, మిర్యాలగూడ, కరీంనగర్, నిజామాబాద్ ప్రాంతాలకు చేరుకుంటు-ందని తెలిపారు. ఇంకా, వచ్చే వారం రోజుల్లో కరాయికల్, గంగవరం, దామ్ర పోర్టుల ద్వారా మరో 27,470 మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి చేరనుందని తెలిపారు. ఈ ఎరువులను రైతులకు ఎటు-వంటి ఇబ్బందులు కలగకుండా డిమాండ్ కు అనుగుణంగా పంపిణీ చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు- మంత్రిగారు పేర్కొన్నారు. రైతులకు ఎరువుల కొరత ఉండకుండా, అవసరమైన చోట తక్షణమే అందేలా సమన్వయం చేయాలని అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా ఇటీ-వల వర్షాల కారణంగా జరిగిన పంట నష్టానికి పరిహారం చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు. రైతులకు ఎటు-వంటి అన్యాయం జరగకుండా, సకాలంలో సహాయం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. అందుకోసం పంట నష్టం సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని, 5 రోజుల్లోపు పంటనష్టంపై పూర్తి నివేదికను పూర్తి చేయాల్సిందిగా సంబంధిత అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేసినట్లు- మంత్రిగారు వెల్లడించారు. రైతుల సంక్షేమం, వారి పంటల రక్షణ రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని మంత్రి పునరుద్ఘాటించారు.

## సీఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట

మినహాయింపు ఇచ్చింది. కౌంటర్ దాఖలు చేయాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వర్ రావును కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ అక్టోబర్ 7వ తేదీకి వాయిదా వేసింది. సైఫాబాద్ పోలీస్‌స్టేషన్‌లో తనపై నమోదైన కేసును కొట్టేయాలని సీఎం రేవంత్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఏఐసీసీ పిలుపు మేరకు 2021లో పీసీసీ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఆయనపై కేసు నమోదు అయింది. రేవంత్ రెడ్డిపై పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రస్తుతం నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో ఈ కేసు పెండింగ్‌లో ఉంది. ఈ కేసును కొట్టివేయాలని హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్ట్.. రేవంత్ రెడ్డికి హాజరు మినహాయింపు ఇచ్చింది. తదుపరి విచారణ వచ్చే నెల 7వ తేదీకి వాయిదా వేసింది. మరోవైపు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో తనపై నమోదైన కేసును కొట్టేయాలని పిటిషన్ దాఖలు చేశారు. సృజన్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని తెలంగాణ హైకోర్టు పీపీని ఆదేశించింది. తదుపరి విచారణ వచ్చే నెల 9కి వాయిదా వేసింది.

## తల్లినిలా దూషిస్తారని అనుకోలేదు

### రాహుల్ తదితరుల వ్యాఖ్యలపై మోడీ ఆవేదన

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 1 : బీహార్‌లో ఇటీవల కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో జరిగిన 'ఓటర్ అధికార్ యాత్ర'లో కొంతమంది ప్రధాని నరేంద్ర మోదీ తల్లిపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారంటూ బీజేపీ తీవ్ర ఆరోపణలు చేసింది. ఈ క్రమంలోనే ప్రధాని మోదీ స్పందిస్తూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై మాట్లాడుతూ ప్రధాని మోదీ భావోద్వేగానికి లోనయ్యారు. చనిపోయిన తన తల్లిని కాంగ్రెస్-ఆర్జేడీ ఈ విధంగా దూషిస్తారని ఊహించలేదని అన్నారు. ఈ అవమానం తన తల్లికి మాత్రమే కాదు. బీహార్ తల్లులు, కుమార్తెలకు కూడా అవమానమని వ్యాఖ్యానించారు. మంగళవారం బీహార్ రాజ్య జీవిక నిధి సాఖ్ సహకారి సంఘ్ లిమిటెడ్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన సందర్భంగా చేసిన ప్రసంగంలో ఆయన ఈ కామెంట్స్ చేశారు. బిహార్ రాజ్య జీవికనిధి శాఖ సహాయ సంఘ్ లిమిటెడ్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన అనంతరం ప్రధాని మోదీ సుమారు 20 లక్షల మంది మహిళలతో మాట్లాడారు. ఈ సందర్భంగా కొన్నాళ్ల క్రితం బీహార్‌లో ఆర్జేడీ-కారగ్రెస్ రాజకీయ కార్యక్రమంలో కొందరు నేతలు తన తల్లి హీరాబెన్‌ను అవమానకరంగా దూషించారని ప్రస్తావించారు. రాజకీయ వేదికలపై చనిపోయిన తన తల్లిని లాగడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు.

# సవాళ్లు ఎదురైనా.. భారత్ 7.8 శాతం వృద్ధి రేటు

అన్నారు. జూన్ త్రైమాసికంలో భారతదేశం బలమైన ఆర్థిక పనితీరును కనబరిచిందని ప్రశంసించారు. ఆర్థిక స్వార్థం ద్వారా నడిచే సవాళ్లను దేశం ఎలా ఎదుర్కొంది అనే చక్కని ఉదాహరణ భారత్ 7.8 శాతం వృద్ధి రేటును సాధించిందని.. దేశ ఆర్థిక వ్యవస్థ అంచనాలను మించి రాణిస్తోందన్నారు. ఇక భారతదేశంలో సెమికండక్టర్ భవిష్యత్తును నిర్మించడానికి అంతర్జాతీయ సమాజం సిద్ధంగా ఉందనే స్పష్టమైన సందేశాన్ని సెమికాన్ ఈవెంట్ పంపించిందని తెలిపారు. తాము మేడిన్ ఇండియా ఉ త్పత్తులను వినియోగిస్తున్నట్లు- ప్రపంచదేశాలన్నీ చెప్పుకొనే రోజు త్వరలోనే రానుందని పేర్కొన్నారు. ప్రపంచ దేశాలకు భారత్‌పై నమ్మకం పెరిగిందనడానికి ఇదే ఉదాహరణ అని పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా పోటీ- పెరిగిన తరుణంలోనూ భారత్‌కు ఆదరణ తగ్గలేద న్నారు. భారత్‌పై అమెరికా భారీగా పన్నులు విధిస్తున్న నేపథ్యంలో మోదీ మాటలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ప్రతి పరికరంలో ఇండియన్ మేడ్ చిప్ ఉండాలనేది తమ కల అని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. సెమికాన్ ఇండియా 2025 సదస్సులో తొలి 'మేకిన్-ఇండియా' మైక్రో ప్రాసెసర్ చిప్‌లను ప్రధాని మోదీకి ఆయన అందించారు. భారత్ తయారుచేసిన విక్రమ్ 32-బిట్ ప్రాసెసర్‌తోపాటు- 4 -టెస్ట్ చిప్స్‌ను అందించారు. ఈ తొలి మైక్రో ప్రాసెసర్ చిప్‌ను ఇస్రో సెమీ కండక్టర్ ల్యాబ్ అభివృద్ధి చేసిందన్నారు. వాహక నౌకల్లో కఠిన వాతావరణ పరిస్థితుల్లోనూ పనిచేసేలా దీనిని రూపొందించినట్లు- తెలిపారు. సెమీ కండక్టర్ ఎకోసిస్టమ్ పెంపొందించడమే లక్ష్యంగా కేంద్రం చర్యలు తీసుకుంటుందన్నారు. కొన్నేళ్ల క్రితం ప్రధాని దూరదృష్టితో ఆలోచించి.. దీనిని ప్రారంభించినట్లు- తెలిపారు. దీంతో కేవలం 3.5 సంవత్సరాల వ్యవధిలో ప్రపంచదేశాలు భారతదేశం వైపు నమ్మకంగా చూస్తున్నాయన్నారు. ప్రస్తుతం దేశంలో ఐదు సెమికండక్టర్ యూనిట్ల నిర్మాణం వేగంగా జరుగుతోందని అన్నారు. ఇటీవల జపాన్ పర్యటనకు వెళ్లిన ప్రధాని మోదీ భారత్-జపాన్ సంయుక్త ఆర్థిక సదస్సు లో ప్రసంగించారు. సెమికండక్టర్ల పరిశ్రమల నుంచి స్టార్టప్‌ల వరకు జపాన్ భారత్‌కు అత్యంత కీలక భాగస్వామిగా ఉందని ప్రధాని పేర్కొన్నారు. జపాన్ సంస్థలు భారత్‌లో 40 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడులు పెట్టాయని గుర్తుచేశారు. జపాన్ ప్రధాని ఇషిబాతో ఏఐ, సెమీ కండక్టర్లు, బుల్లెట్ రైలు, పెట్టుబడులే అజెండాగా ద్వైపాక్షిక చర్చలు జరిపారు.

## కాళేశ్వరం కూలింది... బిఆర్ఎస్ కుప్పకూలింది

ప్రజలకు జవాబు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. పీసీసీ ప్రెసిడెంట్‌గా ఉన్న సమయంలో తన దగ్గర ఆధారాలు ఉన్నాయని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి, ఇప్పుడు సీబీఐకి ఆ ఆధారాలు ఇచ్చి విచారణకు సహకరించాలని ఎంపీ లక్ష్మణ్ సూచించారు. కాగ్ కూడా అవినీతి జరిగింది, లోపాలు ఉ న్నాయని చెప్పిందని స్పష్టం చేశారు. ఘోష్ కమిషన్ నివేదికలో క్రిమినల్ రిఫరెన్స్ లేకుండా నాయకులు, అధికారులు, కాంట్రాక్టర్ల పాత్ర ఏంటో స్పష్టంగా చెప్పలేదని ఆరోపించారు. ఎమ్మెల్సీ కవిత బహిరంగంగా హరీష్ రావు, సంతోష్ అవినీతికి పాల్పడ్డారు అని చెప్పారని గుర్తు చేశారు. హరీష్ రావు, సంతోష్ అవినీతి అనకొండలు అని చెప్పిందని స్పష్టం చేశారు. తెలంగాణ ఏర్పాటుకు యువత, ఉద్యోగులు, ప్రజలు పోరాటం చేశారు. అమరుల త్యాగాలను కేసీఆర్ కుటుంబం క్యాష్ చేసుకుంది. భారత రాష్ట్ర సమితి రూ. వందలకోట్లకు పడగలెత్తింది. ఇటీవల కాళేశ్వరం కూలితే.. తాజాగా భారత రాష్ట్ర సమితి కూలిపోయింది. ఎమ్మెల్సీ కవిత బహిరంగంగా హరీశ్‌రావు, సంతోష్ అవినీతికి పాల్పడ్డారని, వారిద్దరూ అవినీతి అనకొండలు అని వ్యాఖ్యానించారు. కేసీఆర్‌ను బలిపశువును చేశారని అన్నారు. అంటే హరీశ్‌రావు, సంతోష్ అవినీతిలో కేసీఆర్‌కు పాత్ర ఉందనే అర్థం. నిష్పక్షపాతంగా సీబీఐ దర్యాప్తు జరగాలి.. అవినీతిపరులకు శిక్ష పడాలి. అవినీతిలో అధికారులు, కాంట్రాక్టర్లు ఎవరున్నా వారిని శిక్షించాలని ఎంపీ లక్ష్మణ్ అన్నారు. ఇరువురు తెలంగాణ ఆస్తులు కొల్లగొట్టారని విమర్శించారు. రాష్ట్ర ఏర్పాటుకు అనేక మంది యువత, ఉద్యోగులు, ప్రజలు తెలంగాణ కోసం పోరాటం చేశారని గుర్తు చేశారు. అమరుల త్యాగాలను కేసీఆర్ కుటుంబం క్యాష్ చేసుకుని, కోట్లకు పడగలు ఎత్తిందని మండిపడ్డారు. నిష్పక్షపాతంగా సీబీఐ దర్యాప్తు జరగాలి, అవినీతిపరులకు శిక్ష పడాలని డిమాండ్ చేశారు. కేసీఆర్‌ను బలిపశువును చేసారని కవిత అంటు-న్నారు, అంటే హరీష్ రావు, సంతోష్ రావుల అవినీతి కేసీఆర్‌కు తెలుసా అని అనుమానం వ్యక్తం చేశారు. కాళేశ్వరం అవినీతిలో అధికారులు, కాంట్రాక్టులు ఎవరున్నా వారిని శిక్షించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## రాష్ట్రంలో డిమాండ్‌ను మించి ఎరువులు

ఈసారి 91 వేల మెట్రిక్ టన్నుల యూరియా అదనంగా వచ్చినట్టు- తెలిపారు. ఇక డిఏపి 51,700 మెట్రిక్ టన్నుల మేర వచ్చిందని.. గత ఏడాదితో పోలిస్తే 16 వేల మెట్రిక్ టన్నులు ఇది అదనమని అధికారులు సీఎంకు తెలిపారు. కాంప్లెక్స్ ఎరువులు కూడా ప్రస్తుత ఏడాదిలో 2.72 లక్షల మెట్రిక్ టన్నుల మేర వచ్చిందని వివరించారు. గతంతో పోలిస్తే 1.20 లక్షల మెట్రిక్ టన్నులు ఇది అదనమని తెలియచేశారు. దీనిపై స్పందించిన సీఎం రాష్ట్రంలో ఎరువుల లభ్యత ఇంతగా ఉన్నా.. కొందరు కావాలని దుష్ప్రచారం చేస్తున్నారని.. ఇంటిగ్రేటెడ్ ఫెర్టిలైజర్ మేనేజ్మెంట్ సిస్టం ద్వారా యూరియా వినియోగం కూడా లెక్కించాలని అన్నారు. రసాయన ఎరువులు, పురుగు మందుల రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఆ మేరకు వాటి వినియోగం తగ్గించేలా రైతుల్లో అవగాహన కల్పించాలని స్పష్టంచేశారు. పంటల సాగులో రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగం తగ్గించిన రైతులకు రాయితీలు ఇచ్చే అంశంపై ప్రణాళికలు చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఎవరు ఎంత వినియోగిస్తున్నారనే అంశాన్ని రైతు సేవా కేంద్రాల ద్వారా పర్యవేక్షించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఎప్పటికప్పుడు రైతు సేవా కేంద్రాల ద్వారా కూడా ఎరువుల వినియోగంపై గణాంకాలు నమోదు చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని 11 ఉద్యాన పంటలకు సంబంధించి సాగు వ్యయానికి తగినట్టే ఆయా పంటలకు కనీస ధర వచ్చేలా చూడాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ నష్ట పోవడానికి వీల్లేదని ముఖ్యమంత్రి తేల్చి చెప్పారు. మరోవైపు కాఫీ తోటలకు కొత్తగా వచ్చిన బోరర్ తెగులు పై తక్షణమే చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. కొత్త తెగులు వచ్చిన కాఫీ పంట 20 ఎకరాల్లో ఉందని...దానిని తక్షణం తొలగించాల్సిన అవసరం ఉందని అధికారులు సీఎంకు తెలిపారు. ఇతర ప్రాంతాలకు తెగులు ఇతర ప్రాంతాలకు వ్యాపించకుండా చర్యలు చేపట్టాలని సీఎం సూచించారు. అలాగే తొలగించిన పంటకు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని స్పష్టం చేశారు. వచ్చే మూడేళ్ల పాటు- ట్రాప్ లను ఏర్పాటు- చేసి నిరంతరం పర్యవేక్షించాల్సిందిగా ముఖ్యమంత్రి సూచనలు జారీ చేశారు. మరోవైపు ఉల్లి పంట మొత్తాన్ని కొనుగోలు చేయాల్సిందిగా అధికారులకు సీఎం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు చేసిన ఉల్లిని స్థానికంగా కమ్యూనిటీ హాళ్లను తీసుకుని ఆరబెట్టాలని సీఎం సూచనలు జారీ చేశారు. ఇప్పటి వరకూ హెచ్డీ బర్లీ పొగాకు కొనుగోళ్లకు సంబంధించి రూ. 54 కోట్ల రూపాయల చెల్లింపులు జరిగాయని .. మరో రూ. 59 కోట్లు- చెల్లించాల్సి ఉందని తెలిపారు. అలాగే ఈ సమీక్షకు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, సీఎస్ కె. విజయానంద్, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# ఉత్తరాదిలో వర్ష బీభత్సం

న్యూఢిల్లీ,సెప్టెంబర్2 : ఉత్తరాది రాష్ట్రాల్లో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. వాగులు, వంకలు, నదులు ప్రమాదకర స్థాయిలో ఉ ధృతంగా ప్రవహిస్తున్నాయి. యమునా ఉధృతితో ఢిల్లీ నగరం నీట మునిగింది. ఇప్పటికే ఇళ్లలోకి నీరు చేరుతోంది. దిల్లీలోని యమునా నదిలో నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. నదీ ప్రవాహక ప్రాంతాల్లో నివసించే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని అధికారులు సూచించారు. ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్‌ల్లో కొండచరియలు విరిగిపడి ఏడుగురు మృతిచెందారు. రాష్ట్రంలో పలుచోట్ల ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో సిమ్లాలోని వేర్వేరు ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడి తండ్రీ, కుమార్తె సహా ఐదుగురు మరణించారు. ఉత్తరాఖండ్‌లోని సోన్‌ప్రయాగ్ గౌరీకుండ్ మధ్య ఉన్న కేదార్‌నాథ్ జాతీయ రహదారిపై కొండచరియలు విరిగిపడి ఇద్దరు మృతిచెందారు. ఆరుగురు గాయపడ్డారు. దీంతో ఈ నెల 3 వరకు కేదార్‌నాథ్ యాత్రను అధికారులు తాత్కాలికంగా నిలిపివేశారు. ఉత్తరకాశీ జిల్లాలోని కమ్లా నదితో పాటు, దేహ్రాదూన్‌లోని శాలినీ నది, తెహ్రీ జిల్లాలోని అగ్లర్ నది, రుద్రప్రయాగ్‌లోని అలకనందా, మందాకిని నదులు ప్రమాదస్థాయిని మించి ప్రవహిస్తున్నాయి. పంజాబ్, హరియాణా, చండీగఢ్‌ల్లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిశాయి. లూథియానాలో అత్యధికంగా 216.70 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. పఠాన్‌కోట్, గుర్‌దాస్‌పుర్, ఫాజిల్కా, కపుర్థలా, తరన్‌తరన్, ఫిరోజ్‌పుర్, హోశియార్‌పుర్, అమృత్‌సర్ జిల్లాల్లోని పలు గ్రామాలు నీట మునిగాయి. ఈ ఆరు జిల్లాల్లో మంగళవారం వరకూ భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీచేసింది. పంజాబ్‌లో వర్షాల కారణంగా పలు రైళ్లు రద్దయ్యాయి. రాష్ట్రంలోని 793 రోడ్లను మూసి వేశారు. ఈ నెల 3వరకు అన్ని విద్యాసంస్థలను మూసివేయాలని పంజాబ్ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు ఇచ్చింది. రాజస్థాన్ రాజధాని జైపుర్‌తో సహా పలు ప్రాంతాల్లో వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. రాష్ట్రంలో పిడుగుపాటుకు ఇద్దరు మృతిచెందారు. ఒకరు నదీ ప్రవాహంలో కొట్టుకుపోయారు. జమ్మూ, పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్‌లలో వరదల్లో చిక్కుకొన్న 5 వేల మందిని, 300 మంది పారామిలటరీ దళాల సిబ్బందిని రక్షించామని సైన్యం తెలిపింది. పంజాబ్‌లో ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఆ రాష్ట్ర గవర్నర్ గులాబ్ చంద్ కటారియాతో పాటు- ముఖ్యమంత్రి భగవంత్ మాన్‌తో కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఫోన్‌లో మాట్లాడారు. మరోవైపు జమ్మూకశ్మీర్‌లో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి అధికారులతో సమీక్షించారు. వరదల్లో నష్టపోయిన పంజాబ్, జమ్మూకశ్మీర్‌లను కేంద్రం అన్ని విధాలా ఆదుకుంటుందని హామీఇచ్చారు.

## మహేశ్ కో ఆపరేటివ్ బ్యాంక్ అవకతవకలు

### రూ.1.1 కోట్ల విలువైన స్థిరాస్తుల ఈడీ అటాచ్

హైదరాబాద్,సెప్టెంబర్ 1 : హైదరాబాద్ నగరంలోని మహేశ్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు అవకతవకలపై ఈడీ చర్యలకు ఉపక్రమించింది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఆదిభట్లలోని రూ. 1.1 కోట్ల విలువైన స్థిరాస్తులను ఈడీ అటాచ్ చేసింది. బ్యాంకు మాజీ ఎండీ, సీఈవో ఉమేష్ చంద్ అసవా కుమారుడు రోహిత్ అసవా పేరిట ఈ ఆస్తులు ఉన్నాయి. రుణాల కోసం 2, 4శాతం కమిషన్ వసూలు చేసినట్టు- ఆరోపణలున్నాయి. అక్రమ సొమ్ముతో ఆస్తులు కొనుగోలు చేసినట్టు- ఈడీ గుర్తించింది. మాజీ ఛైర్మన్ రమేష్ కుమార్ బంగ్, ఉమేష్ చంద్ అసవా, పురుషోత్తం దాస్ మందానపై ఇప్పటికే ఎఫ్ఐఆర్‌లు కూడా నమోదయ్యాయి. అక్రమాస్తుల కొనుగోలు ద్వారా మనీలాండరింగ్ జరిగినట్టు ఈడీ భావిస్తోంది. ఈ మేరకు కేసు నమోదు చేసి లోతుగా దర్యాప్తు చేస్తున్నట్టు ఈడీ అధికారులు తెలిపారు.

## ఎక్లాస్పూర్ గ్రామం ఐక్యత, సోదర భావానికి ప్రతీక - ఎస్సై వెంకటేశ్వర్లు



నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 02,(విజన్ ఆంధ్ర): గణేష్ ఉత్సవాల సందర్భంగా నారాయణపేట మండలంలోని ఏ క్లాస్ పూర్ గ్రామంలో, గ్రామం మొత్తంలో ఒకే ఒక విగ్రహాన్ని ఏర్పాటు చేసినందున పేట టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు మంగళవారం రోజు గ్రామాన్ని సందర్శించి గణపతి దేవుని ఆశీర్వాదం, తీర్థప్రసాదాలు స్వీకరించి అనంతరం ఉత్సవ కమిటీ పెద్దలను,యువకులను అభినందించారు. ఈ సందర్భంగా ఎస్ఐమాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు శాంతియుతంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించడానికి గ్రామ ప్రజలు తీసుకున్న నిర్ణయం విశేషంగా నిలిచింది అని, గ్రామం మొత్తానికి ఒకే ఒక్క గణేష్ విగ్రహాన్ని ప్రతిష్ఠించడం ద్వారా ఎక్లాస్ పూర్ గ్రామస్తులు ఐక్యత, సోదరభావాన్ని చాటారని తెలిపారు. గ్రామస్తులంతా ఈ నిర్ణయం శాంతి భద్రతల పరిరక్షణకు సామాజిక సమైక్యతకు ఎంతో దోహదం చేస్తుందని తెలిపారు. ఒకే విగ్రహం ఏర్పాటుతో ఉత్సవాలు మరింత భక్తి శ్రద్ధతో సాంప్రదాయ వాయిద్యాలతో నిర్వహించు కోవడం సమాజానికి ఆదర్శప్రాయాన్ని అన్నారు. గ్రామంలో యువత డిజేలు,అశ్లీల ప్రదర్శన నుంచి దూరంగా ఉండి,సాంప్రదాయ పద్ధతులలో కేవలం పిల్లల ఆటపాటలు సాంప్రదాయ నృత్యాలతో వినాయక నిమజ్జనం చేయడం ఉత్సవ కమిటీ పెద్దలను యువకులను ఎస్ఐ అభినందించారు. మిగతా గ్రామాలు కూడా ఎక్లాస్పూర్ గ్రామాన్ని ఆదర్శంగా తీసుకోని గణేష్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఎస్ఐ కోరారు.

## 5వేలమంది విఆర్‌వోలకు నియామక పత్రాలు

వివిధ జిల్లాల నుండి ఎంపికైన వీఆర్వోలు మధ్యాహ్నం రెండు గంటల లోపు హైటెక్స్ చేరుకునేలా ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సులను ఏర్పాటు- చేశామని చెప్పారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే వారికి దాదాపు 120 కి పైగా ఆర్టీసీ బస్సులు ఏర్పాటు- చేయాలని ఆర్.టి.సి ఎం.డి ని ఆదేశించారు. ఈ బస్సుల పార్కింగ్, ట్రాఫిక్ నిర్వహణను చేపట్టాలని సైబరాబాద్ కమిషనర్ ను ఆదేశించారు. టెలికా÷-ఫరెన్స్‌లో రోడ్లు భవనాలు శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, రెవిన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి, ఫైర్ సర్వీస్ డీజీ నాగిరెడ్డి, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పరస్పర ప్రయోజనకర ఒప్పందాలకు సిద్ధమే

గణనీయమైన పురోగతి ఉందని మంత్రి చెప్పారు. వ్యవసాయ ఉత్పత్తుల పై సుంకాలు తగ్గించాలని అమెరికా చాలాకాలంగా డిమాండ్ చేస్తోంది. అందుకు ఆమోదిస్తే.. దేశంలోని రైతుల ప్రయోజనాలు దెబ్బతింటాయనే ఆందోళన ఉంది. ఇది రాజకీయంగా సున్నితమైన అంశం అయినందున.. వ్యవసాయ ఉత్పత్తులపై సుంకం మినహాయింపునకు భారత్ ససేమిరా అంది. గతంలోనూ ఈ విషయంపై ఇరు దేశాల మధ్య పలుమార్లు చర్చలు జరిగినా ఏకాభిప్రాయం కుదరలేదు. ఇదే అగ్రరాజ్యం ఆగ్రహానికి కారణమైంది. మరోవైపు, రష్యా నుంచి న్యూదిల్లీ చమురు కొనుగోలును కూడా అమెరికా తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. అమెరికా ఒత్తిళ్ల మధ్య కూడా భారత్‌కు రష్యానే అతిపెద్ద చమురు సరఫరాదారుగా నిలవడం గమనార్హం.

## జస్టిస్ సుదర్శన్ రెడ్డి గెలుపు అత్యావశ్యకం

ప్రొఫెసర్ కోదండరామ్ అన్నారు. రాజ్యాంగ నిపుణుడైన సుదర్శన్ రెడ్డి గెలుపు అవసరమన్నారు. కొందరి ఆధిపత్యం అడ్డుకోవాలంటే ఆయన గెలవాలని కోదండ అన్నారు. ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి మద్దతుగా సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో కోదండరామ్ మీడియాతో మాట్లాడారు. ప్రజాస్వామ్య పరిరరక్షణ దేశ ప్రయోజ నాలను జస్టిస్ సుదర్శన్ రెడ్డి కాపాడతారు. ఆయనకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నట్లు కోదండరామ్ అన్నారు. ఆధిపత్యం, అధికారం కోసం మాత్రమే ఆలోచిస్తున్న కొం దరికి అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా స్వామ్య వ్యవస్థలను రక్షించడం కోసం పార్టీలకు అతీత కంగా ముందుకొచ్చి జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని గెలిపించాల న్నారు. న్యాయ కోవిదులు, యూనివర్సిటీల మాజీ వీసీలు, రాజ్యాంగబద్ధ సంస్థల మాజీ ఛైర్మన్‌లు, సీనియర్ జర్నలిస్ట్‌లు, రచయితలు, సామాజిక కార్యకర్తలు, సినీ ప్రముఖులు, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన వ్యక్తులు సుదర్శన్ రెడ్డికి మద్దతుగా సంతకాల చేశారని చెప్పారు. అర్బన్ నక్సలైట్ అంశంపై కోదండరామ్ మాట్లాడుతూ.. అర్బన్ నక్సలైట్ అంటే అర్థం ఏంటో నాకు ఇప్పటికీ అర్థం కాలేదు. అర్బన్ ఏరియాలో పని చేసినంత మాత్రాన నక్సలైట్ ముద్ర వేయడం ఏంటి?ప్రజాస్వమ్య పరిరక్షణ కోసం పనిచేస్తే ఆ ముద్ర వేసేస్తారా?సామాజిక అభివృద్ధి, వికాసం పట్ల ఈ ముద్ర వేసేవారికి వ్యతిరేకత ఉందని అనుకోవాలి. అణచివేసే ప్రయత్నం చేస్తున్నారంటేనే.. ప్రజాస్వామ్యం పట్ల వ్యతిరేకత ఉందని అర్థం అన్నారు.

## ధన్వాడ ఎస్సీ బాలుర వసతి గృహానికి నూతన భవనం మంజూరు చేయాలని మంత్రిని కోరిన ఎమ్మెల్యే




నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 02,(విజన్ ఆంధ్ర): మంగళవారం హైద్రాబాద్ లో ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ని నారాయణపేట ఎమ్మెల్యే డా చిట్టెం పర్ణిక రెడ్డి కలిసి వినతిపత్రం అందజేశారు. ధన్వాడ మండల కేంద్రంలో శిథిలావస్థలో ఉన్న ఎస్సీ బాలుర వసతి గృహానికి నూతన భవనాన్ని మంజూరు చేయాలని,నియోజకవర్గంలోని రోడ్డు కనెక్టివిటీ లేని తండాలకు రోడ్ల మంజూరు చేయాలని కోరారు. స్పందించిన మంత్రి త్వరలో మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.

## అడుగడుగునా సామాన్యుడి పక్షం

### పవన్‌కు బాబు, తనయుల శుభాకాంక్షలు

అమరావతి,సెప్టెంబర్2 : జనసేన అధినేత, డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్‌కు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజు శు భాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. పవన్‌ది అడుగడుగునా సామాన్యుడి పక్షం.. అణువణువునా సామాజిక స్పృహ.. మాటల్లో పదును.. చేతల్లో చేవ.. మాటకు కట్టుబడే తత్వం.. జన సైన్యానికి ధైర్యం.. రాజకీయాల్లో విలువలకు పట్టం.. అన్నీ కలిస్తే పవనిజం అని నమ్మే అభిమానులు, కార్యకర్తలు, ప్రజల దీవెనతో నిండు నూరేళ్లూ వర్ధిల్లాలి.. మరెన్నో విజయ శిఖరాలను అందుకోవాలి. పాలనలో, రాష్ట్రాభివృద్ధిలో మీ సహకారం మరువలేనిదని అన్నారు. వెండితెరపై అభిమానులను పవన్ కల్యాణ్ పవర్ స్టార్‌గా అలరించారని మంత్రి లోకేశ్ అన్నారు. జనహితమే అభిమతంగా రాజకీయాల్లో ప్రవేశించిన ఆయన పీపుల్ స్టార్‌గా ఎదిగారని కొనియాడారు. ప్రజల కోసం తగ్గుతారు.. ప్రజాస్వామ్యాన్ని గెలిపించేందుకు నెగ్గి తీరుతారని ప్రశంసించారు. సొంత తమ్ముడి కంటే ఎక్కువగా తనను పవన్ అభిమానిస్తారన్నారు. అండగా నిలుస్తున్న పవనన్నకు హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు అని లోకేశ్ పేర్కొన్నారు



ఛత్రినాక మిత్ర యువజన సంఘం ఆధ్వర్యంలో 58వ వార్షిక గణేష్ నవరాత్రి ఉత్సవాలలోభాగంగా మంగళవారం సాయంత్రం గణపతి పూజ, నక్షత్ర దీపోత్సవం ఘనంగా నిర్వహించారు. సంఘం సభ్యులు బి. జయలక్ష్మి,




ఎస్.శైలజ,అనంతలక్ష్మి,లహరి,ప్రణతి,కమిటీ ప్రధాన కార్యదర్శి ఎస్.పి.క్రాంతి కుమార్, బి. రవీందర్, బి. వెంకటేష్ ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## షాంఘై సదస్సులో దౌత్య విజయం!

షాంఘై సదస్సు ఎలా ఉన్నా దాని ఫలితాలు మాత్రం ఇండియా కోరుకున్నట్లుగానే కనిపిస్తున్నాయి. ప్రధానంగా పాక్ ప్రధాని షహబాజ్ షరీఫ్‌కు కొంత అవమానకర పరిస్తితి తలెత్తింది. అలాగే ట్రంప్‌కు చురకు అంటించేలా మోడీ, జిన్‌పింగ్,పుతిన్‌లతో స్వేచ్ఛగా కలియతిరుగుతూ కనిపించారు. ఓ రకంగా భారత్, చైనాల మధ్య పెద్దగా సంబంధాలు లేవు. ఈ క్రమంలో తాజా సదస్సు ఓరకంగా ట్రంప్‌కు చెక్ పెట్టేలా ఉందనే భావించాలి. సుంకాలతో రెచ్చిపోతున్న ట్రంప్‌కు ఇది మింగుడు పడని వ్యవహారంగా చూడాలి. అలాగే ట్రంప్ వ్యతిరేక వర్గం కూడా ఈ సదస్సు ద్వారా అమెరికాకు తీవ్రనష్టం కలిగించే వ్యవహారంగా భావిస్తోంది. ఇదే అదనుగా కొందరు అప్పుడే విమర్శలు మొదలు పెట్టారు. ట్రంప్ భారీ సుంకాల మోతల దశలో చైనా వేదికగా సాగిన షాంఘై భేటీ ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇకపోతే పాకిస్థాన్ ప్రధాని షహబాజ్ సమక్షంలోనే షాంఘై సదస్సు వేదికపై భారతదేశానికి అత్యంత కీలకమైన దౌత్య విజయం దక్కింది. భారత్‌లోని కశ్మీర్‌లో జరిగిన పహల్గామ్ ఉగ్రదాడిని ఖండిస్తూ షాంఘై సహకార శిఖరాగ్ర సదస్సు సంయుక్త తీర్మానంలో స్పందన వెలువడింది. ఇతర అంతర్జాతీయ విషయాలతో పాటు ఈ ఉగ్రదాడిని ప్రస్తావించిన షాంఘై సదస్సు విషయంలో భారతదేశానికి పూర్తి సంఘీభావం, సంపూర్ణ సహకారం ఉంటుందని ప్రకటించింది. రెండు నెలల క్రితం క్వింగ్దావో షాంఘైసదస్సులో తమ పట్టు నెగ్గకపోవడంతో వాకౌట్‌కు దిగిన భారత్ ఇప్పుడు తన పంతం నెగ్గించుకుంది. ఎప్రిల్ 22వ తేదీన పహల్గామ్ ఉగ్రదాడిని సభ్యదేశాలన్ని ఖండిస్తున్నాయని తీర్మానంలో తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సంతాపం సానుభూతి వ్యక్తం చేశారు. ఇటువంటి ఉగ్రదాడులకు ప్రేరకులు పాత్రధారులు సూత్రధారులు ఎవరైనా సరైన శిక్షలకు విచారణకు అర్హులు, వారికి తగు శిక్ష పడాల్సిందే అని తెలిపారు. ఉగ్రవాదం వేర్పాటువాదం, తీవ్రవాదం పట్ల ఎటువంటి ఉపేక్ష తగదు. ఏ దేశం కూడా ఉగ్రవాద స్థావరాలకు వేదికలు కారాదు. ఈ క్రమంలో ఎక్కడైనా ప్రయత్నాలు జరిగితే అటువంటి చర్యలను ఆయా దేశాల ప్రభుత్వాలు మొగ్గలోనే తుడిచిపెట్టాల్సి ఉంటుందని ప్రకటించారు. ఉగ్రవాదానికి ఊతం ఇస్తోన్న దేశాలను కూడా ఉగ్రవాద దేశాలుగా ప్రకటించాల్సి ఉందనే భారత్ వాదనకు షాంఘై సదస్సు మద్దతు పలికింది. ఉగ్రవాదం ఏ రూపంలో ఏ కోణంలో ఉన్నా అది గర్హనీయం అవుతుంది. ఉగ్రవాద నిర్మూలనలో ద్వంద్వ ప్రమాణాలు, సాకులు వెతకడం కుదరదు. కేవలం ఈ జటిల సమస్య పరిష్కారమే లక్ష్యంగా అంతర్జాతీయ సమాజం కలిసికట్టుగా సాగాల్సి ఉందని ఈ సదస్సు ద్వారా పిలుపు నిచ్చారు. ఇది ఓ రకంగా పాక్‌కు చెంపదెబ్బగా భావించాలి. అలాగే పాక్‌ను సమర్థించిన చైనాకు కూడా ఓ హెచ్చరికగా చూడాలి. మొత్తంగా ఈ రెండు విషయాల్లో భారత్ ఓ రకంగా దౌత్య విజజయం సాధించిందనే చెప్పాలి. ఎందుకంటే అంతకు ముందు రెండు నెలల క్రితం చైనాలోని క్వింగ్డావోలో జరిగిన షాంఘై సదస్సులో ఇటువంటి ప్రకటన లేకపోవడంపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వాకౌట్ జరిపారు. ఇప్పుడు షాంఘై సదస్సు ద్వారానే భారత్ వాదనకు బలం చేకూరింది. షాంఘై వేదిక పై ప్రసంగించిన ప్రధాని మోడీ ఉగ్రవాదం అణచివేతలో శషభిషలు వద్దు, దాటివేతలు, ద్వంద్వ ప్రమాణాలు పనికి రావని తేల్చిచెప్పారు. పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ పేలవ హాజరీ, చైనా అధినేత జిన్‌పింగ్, రష్యా అధినేత పుతిన్ ఇతర దేశాల అధినేతలతో జరిగిన వార్షిక సదస్సులో ప్రధాని మాట్లాడుతూ ఉగ్రవాదంపై పోరు, కలిసికట్టు– పోరు మానవీయ కోణంలో జరిపే విద్యుక్త ధర్మంగా గుర్తు చేశారు. పాకిస్థాన్‌కు, ఉగ్రవాదానికి మద్దతు ఇస్తోన్న ఇతరులకు ప్రధాని మోడీ ఈ వేదిక నుంచి నిర్థిష్ట హెచ్చరికలు చేశారని గుర్తించాలి. ఇకపోతే ఉగ్రవాదాన్ని భారత్ తిప్పికొడుతుంది. ఈ క్రమంలోనే భారత్ మే 10వ తేదీన ఆపరేషన్ సిందూర్‌ను నిర్వహించింది. ఇతర దేశంలోని ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసిందని గుర్తు చేశారు. ఇక్కడ మిత్రదేశాల కలయికతో సాగే ఎస్‌సిఒ అంటే సెక్యూరిటీ, కనెక్టివిటి ఆపర్చునిటి అని భద్రతా అనుసంధాన సమాన అవకాశాల వేదిక ఇది కావాలని పిలుపు ఇచ్చారు. ఎస్‌సిఒ మరింత కీలక శక్తి కావల్సి ఉంది. ఇక్కడ నుంచి ప్రాంతీయ సహకారానికి, ప్రపంచ శాంతి సుస్థిరత భద్రతలకు సరైన పిలుపు వెలువడాల్సి ఉందన్నారు. ఎస్‌సిఒ నుంచి నాగరికతల పరిరక్షణ వేదిక కూడా ఏర్పాటు కావల్సి ఉందని పిలుపు నిచ్చారు. ఇకపోతే చైనాలోనే జరిగిన ఈ వేదిక ద్వారా ప్రధాని మోడీ చైనా ప్రతిపాదిత బెల్ట్ రోడ్ ఇన్షియేటివ్ పట్ల నిరసన వ్యక్తం చేశారు. ఇతర దేశాల సార్వభౌమాధికారం, సమగ్రత, ప్రాదేశికతకు సవాలు విసిరే నిర్మాణాల పరస్పరం విశ్వాసం కోల్పోయే స్థితిక తీసుకువస్తాయని హెచ్చరించారు. ఈ దశలో ఆయన పాక్, చైనాలను కలిపి విమర్శించారు. ప్రధాని మోడీ తమ ప్రసంగంలో భారతదేశ ప్రగతి ప్రస్థానం వివరించారు. రిఫార్మ్ పర్‌ఫాం, ట్రాన్స్‌ఫామ్ ఆర్‌పిటితో కదులుతున్నామని, దీనిని ఈ వేదిక ద్వారా ప్రపంచానికి తెలియచేస్తానని వివరించారు. మొత్తంగా ప్రత్యక్షంగా పాకిస్థాన్‌కు, పరోక్షంగా ట్రంప్‌కు షాంఘై సదస్సు ద్వారా భారత్ గట్టి సమాధానం ఇచ్చినట్లుగా భావిస్తున్నారు. ఇది మన దౌత్య విజయంగా కూడా చూడాలి. అలాగే మన వ్యవహారాలు ఎలా ఉన్నా కలసి నాడవాలని చైనాకు కూడా సూచించారు. రష్యాతో తమ బంధం విడదీయరానిదని తేల్చి చెప్పారు. ట్రంప్ విధిస్తున్న సుంకాలను కలసికట్టుగా ఎదుర్కొనే అవకాశాలను పరోక్షంగా షాంఘై సదస్సు ప్రపంచానిక తెలిపింది. మిగతా దేశాలు కలిసి నడిస్తే నీ పెత్తనం సాగదన్న హెచ్చరికను తెలిపారు. అందుకే ట్రంప్ వ్యతిరేకులు దీనిని అప్పుడే ప్రస్తావిస్తూ రావడం గమనార్హం.

## ఆకట్టుకున్న యోగిత "నాట్య కైంకర్యం"



హైదరాబాద్ సెప్టెంబర్ 2025 (ఆకెళ్ళ విశ్వనాథ్ ) : ప్రముఖ సాంస్కృతిక సంస్థ శృతి ఆర్ట్ అకాడమీ వ్యవస్థాపకురాలు ప్రఖ్యాత నృత్య గురువు శృతకీర్తి జొన్నలగడ్డ నేతృత్వంలో శిష్యురాలు కుమారి జె.యోగిత చేసిన "నాట్య కైంకర్యం" ప్రేక్షకులను ఎంతగానో అలరించింది, ఆకర్షించింది. సోమవారం రవీంద్రభారతి మెయిన్ ఆడిటోరియం, హైదరాబాద్ లో గురువు శృతకీర్తి నటువాంగానికి, గాత్రానికి, పక్క వాయిద్యాలకి అనుగుణంగా ఎంతో శృతిపక్వంగా లయబద్ధంగా చక్కటి ముఖ కవలళికలతో హావభావాలతో అభినయంతో కుమారి జె.యోగిత నేత్రపర్వంగా నర్తించిన నాట్య కైంకర్యం నృత్యాంశాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి, సంగీత సాగరంలో మైమరిపింపజేశాయి. కనువిందు చేసిన ఈ నృత్య కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నటి, మాజీ మంత్రి ఆర్.కె. రోజా సెల్వమణి, గీత రచయిత, దర్శకుడు జె.కె. భారవి పాల్గొని కుమారి జె. యోగితని ప్రశంసించి అభినందించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత డాక్టర్. పి. విజయ బాబు మాజీ కమీ షనర్, ఛైర్మన్ అధికార భాషా సంఘం అధ్యక్షత వహించారు. ప్రత్యేక అతిథులుగా న్యాయమూర్తి, వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ సభ్యులు మాధవి పాల్గొన్నారు. నయనానం దకరంగా సాగిన ఈ కార్యక్రమంలో జె.వి. రాజేశ్వరి ఇతరులు, కుమారి జె. యోగిత శ్రేయో భిలాషులు, బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## కళారూపాలతో ప్రజలలో చైతన్యం

### – జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 02 ( విజన్ ఆంధ్ర ) : ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలతో పాటు ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచే దిశగా కళారూపాలు ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ సూచించారు. జిల్లాలో తెలంగాణ సాంస్కృతిక సారధి లో పనిచేస్తున్న గారెపాక బిక్షపతి, చింతల స్వప్న లు రంగారెడ్డి జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఛాంబర్ లో ఇరువురికి జిల్లా పౌర సంబంధాల అధికారి ఆకుల చెన్నమ్మ, సిబ్బందితోపాటు జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ శాలువాలతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో కళారూపాల ద్వారా ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల ప్రచారంతో పాటు పరిసరాల పరిశుభ్రత, ప్రజల వ్యక్తిగత ఆరోగ్యలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అంటువ్యాధులు తదితర అంశాలపై ప్రజల్లో చైతన్యం తీసుకోవడానికి కళారూపాలు ఎంతగానో దోహద పడ్డాయన్నారు. బదిలీపై వెళ్తున్న కళాకారులు ఆయా జిల్లాలో తమ వృత్తి ధర్మాన్ని పాటిస్తూ, సాంస్కృతిక కార్యక్రమాల్లో తమ నైపుణ్యాన్ని పెంచుకుంటూ ప్రజల్లో వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తూ అధికారుల మన్ననలను పొందాలని అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ సూచించారు.

## నిమజ్జనానికి కట్టుబాటు.. ఆదర్శం వడ్యాల్



నిర్మల్ సెప్టెంబర్ 2 (విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి): గణనాధుని మజ్జనం అనగానే ఎప్పుడు పూర్తవు తుందో చెప్పలేం. కానీ లక్ష్మణచాంద మండలంలోని వడ్యాల్ గ్రామంలో నిర్దేశిత సమయానికి జరగాల్సిందే.. గ్రామ పెద్దలు విధించిన కట్టుబాటును పది సంవత్సరాలుగా ఆచరిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. లక్ష్మణచాంద మండలం వడ్యాల్ గ్రామంలో వినాయకుని నవరాత్రులను వైభవంగా నిర్వహిస్తారు. ఇక్కడ 4వేలకు పైగా జనాభా ఉంటుంది. యువజన సంఘాలు, కుల సంఘాలు, చిన్నారులు ఇలా దాదాపు 15 వినాయక విగ్రహా లను ఏర్పాటు చేశారు. నవరాత్రుల్లో 5వ రోజు, 7వ రోజు, 9వ రోజు, 11వ రోజు గణనాధులను గ్రామ సమీపంలోని చెరువులో నిమజ్జనం వడ్యాల్ నిమజ్జన శోభాయాత్ర చేస్తారు. శోభాయాత్ర ప్రారంభమైన రోజు అర్ధ రాత్రి నిర్దేశించిన సమయానికి నిమజ్జనం చేయా లన్నదీ గ్రామస్థుల కట్టుబాటు, సుదీర్ఘంగా శోభా యాత్ర నిర్వహించటం, తెల్లవారి మరుసటి రోజు వేస్తామంటే ఇక్కడకుదరదు. గ్రామ పెద్దలు నవ రాత్రులు ప్రారంభానికి వారం రోజుల ముందే మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వ హించి కట్టుబాటును వివరిస్తారు. వడ్యాల్ నిమ జ్జన కట్టుబాటును ఆదర్శంగా తీసుకుని కొన్ని గ్రామాల్లో పాటించటం విశేషం

## పశువులను నీటి ప్రవాహ ప్రదేశాలకు తీసుకువెళ్లవద్దు

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**వరద ప్రవాహానికి దెబ్బతిన్న రహదారుల మరమ్మతుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి**

**రైతులు, ప్రజలు, మత్స్యకారులు జాగ్రతగా ఉండాలి**

**గంభీరావుపేట మండలంలోని భారీ వర్షాలు, వరద ప్రవాహంతో దెబ్బతిన్న రోడ్లు, మిషన్ భగీరథ పైపులైన్లు, విద్యుత్ లైన్ ల పరిశీలన**



విజన్ ఆంధ్ర రాజన్న సిరిసిల్ల (ఆర్ సి), సెప్టెంబర్ – 02: భారీ వర్షాల నేపథ్యంలో మానేరు ప్రవహించే గ్రామాల రైతులు, పశువుల యజమానులు మూగజీవాలను నీరు పారే ప్రాంతాలకు తీసుకువెళ్ళవద్దని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. ఇటీవల భారీ వర్షాలు, వరదల ప్రవాహంతో గంభీరావుపేట మండలంలో దెబ్బతిన్న రోడ్లు, మిషన్ భగీరథ పైపులైన్లు, విద్యుత్ పరికరాలను కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. నర్మాల నుంచి లింగన్నపేట వెళ్లే రహదారి మొత్తం వరదలకు పాడైంది. రహదారులు, మిషన్ భగీరథ పైప్ లైన్లు, విద్యుత్ పరికరాలకు వెంటనే మరమ్మతు చేయించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, పనులు వేగంగా పూర్తి చేసి నీటి, విద్యుత్ లైన్ లను పునరుద్ధరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు . అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. వర్షాలు తగ్గే వరకూ పశువుల కాపరులు నీటి ప్రవాహం ప్రదేశాలకు జీవాలను తీసుకువెళ్ళవద్దని సూచించారు. రైతులు, ప్రజలు, మత్స్యకారులు వరద ప్రవాహాల వద్దకు వెళ్లకూడదని పేర్కొన్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఇక్కడ గంభీరావుపేట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొమిరిశెట్టి విజయ, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, తహసిల్దార్, ఎంపీడీఓ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సులభ పద్ధతిలో పాఠ్యాంశాలు బోధించాలి

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**ప్రతి విద్యార్థి అన్ని సబ్జెక్టులపై పట్టు సాధించాలి**

**విద్యాలయం ఆవరణ పరిశుభ్రంగా ఉండాలి**

**నర్మాలలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ విద్యాలయం ఆకస్మిక తనిఖీ**



రాజన్న సిరిసిల్ల (ఆర్ సి), విజన్ ఆంధ్ర సెప్టెంబర్ – 02: విద్యార్థులకు సులభమైన పద్ధతిలో పాఠ్యాంశాలు బోధించాలని, అన్ని సబ్జెక్టులపై పట్టు సాధించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. గంభీరావుపేట మండలం నర్మాలలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ విద్యాలయాన్ని కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యాలయంలోని అన్ని తరగతి గదులు, వంటగదిని స్వయంగా తిరిగి పరిశీలించారు.

**పాఠాలు బోధిస్తూ...ప్రశ్నలు అడిగి.. సమాధానాలు రాబట్టి..**

7,8,9,10 తరగతులలోని విద్యార్థులకు మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, ఇంగ్లీష్, హిందీ పాఠాలను బోధించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. తొమ్మిదో తరగతి విద్యార్థులు హిందీ టెక్స్ట్ బుక్ లోని పాఠ్యాంశాన్ని చదవలేకపోవడం గమనించి టీచర్ పై అసహనం వ్యక్తం చేశారు

**భవనం పైకప్పు లీకేజీ కాకుండా మరమ్మత్తు చేయించాలి**

విద్యాలయం గదుల్లోకి దోమలు, పురుగులు, పాములు రాకుండా కిటికీలను రిపేర్, మెష్ లు ఏర్పాటు చేయించాలని, వాటర్ లీకేజీలు, బిల్డింగ్ మీద నీరు నిల్వకాకుండా రూఫ్ లీకేజీ కాకుండా మరమ్మత్తు (వాటర్ ప్రూఫింగ్) చేయించాలని అధికారులకు సూచించారు. విద్యాలయం, సిబ్బంది క్వార్టర్స్ ఆవరణలోని పరిసరాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచాలని పంచాయతీ సెక్రటరీ ని ఆదేశించారు.

**15 రోజుల్లో మళ్లీ వస్తా..**

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని సూచించారు. అన్ని పాఠ్యాంశాలపై విద్యార్థులకు పట్టు వచ్చేలా మెరుగైన రీతిలో బోధించాలని ఆదేశించారు. మరో 15 రోజుల్లో విద్యాలయానికి మళ్లీ వస్తానని, తనిఖీ చేస్తానని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ విజయ సిరిసిల్ల ఆర్డిఓ వెంకటేశ్వర్లు తాసిల్దార్ ఎంపీడీవో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మానేరులో గల్లంతైయిన వ్యక్తి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సాయం

**సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రూ. 5 లక్షల చెక్కు అందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**వరదలో మృతి చెందిన పశువుల యజమానులకు రూ. లక్ష 50 వేల పరిహారం చెక్కుల పంపిణీ**



పశువుల యజమానులకు...

విజన్ ఆంధ్ర రాజన్న సిరిసిల్ల (ఆర్ సి), సెప్టెంబర్ – 02: గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్ట్ వద్ద గల్లంతైయిన వ్యక్తి కుటుంబానికి సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేసింది. అలాగే వరదలో చనిపోయిన పశువుల యజమానులకు పరిహారం చెక్కులను పంపిణీ చేసింది.

ఆర్థిక సహాయం అందించి.. భరోసా కల్పించి..

గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్ట్ వద్ద పంపుకాడి నాగయ్య మానేరు దాటుతూ గల్లంతు అయ్యారు. ఆయన ఆచూకీ కనిపెట్టేందుకు ఐదు శాఖల అధికారులు, సిబ్బందితో ఇప్పటికే వెతుకుతున్నారు. ఈ సందర్భంగా పంపుకాడి నాగయ్య భార్య లక్ష్మీకి రూ. ఐదు లక్షల విలువైన చెక్కును కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంగళవారం అందజేశారు.

గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామానికి చెందిన గడ్డమీది మణెమ్మకు చెందిన రెండు పశువులు, ప్రవీణ్ గౌడ్ కు చెందిన ఒక పశువు వరదలో గల్లంతు అయ్యాయి. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నష్ట పరిహారం చెక్కులు గడ్డమీది మణెమ్మకు రూ. లక్ష, ప్రవీణ్ గౌడ్ కు రూ. 50 వేల విలువైన చెక్కును జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అందజేశారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డిఓ వెంకటేశ్వర్లు జిల్లా పశువుల మధ్య శాఖ అధికారి రవీందర్ రెడ్డి తాసిల్దార్ ఎంపీడీవో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ బీసీలకు రిజర్వేషన్లు ఇస్తుందన్న నమ్మకం లేదు

**బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ,ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్**



మహబూబ్ నగర్ (విజన్ ఆంధ్ర) : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే కులగణన చేపట్ట కుండా దాదాపు 8 నెలలు కాలాన్ని వృధా చేసిందని, మొక్కుబడులుగా కమిటీలు వేస్తూ చివరకు కులగణన రిపోర్టు కూడా బయట పెట్టలేదని అలాంటప్పుడు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామంటే ఎలా నమ్ముతామని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ ఒక ప్రకటనలో అనుమానం వ్యక్తం చేశారు. తమిళనాడు తరహాలో ఆర్టికల్ 31సి ప్రకారం చట్టం చేసి దాన్ని 9వ షెడ్యూల్లో చేర్చితే 31బి ప్రకారం రాజ్యాంగ రక్షణ ఉండే అవకాశాలు ఉంటాయని అప్పుడే ఈ పద్ధతి ప్రకారం ముందుకు వెళ్తే న్యాయస్థానాల్లోనూ కొట్టి వేసే పరిస్థితి ఉండదని, బీసీ రిజర్వేషన్లు అమలు అయ్యేందుకు అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. బీసీ రిజర్వేషన్లపై ముందుకు పోయి బీసీలకు న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ భావించి తమిళనాడు రాష్ట్ర తరహాలో ప్రయత్నాలు చేసి ముందుకు వెళ్లి ఉంటే బీసీ రిజర్వేషన్లు ఇస్తుందన్న నమ్మకం బీసీ సమాజంలో కలిగేదని శ్రీనివాస్ సాగర్ అన్నారు. ఈరోజు రాష్ట్రంలో అన్ని ప్రధాన పార్టీలను నడిపిస్తున్నది అగ్రవర్ణ నాయకులే కాబట్టి వాళ్ల రాజకీయ లబ్ధి, స్వలాభం కోసమే బీసీ రిజర్వేషన్ల అంశాన్ని వాడుకుంటున్నట్లు స్పష్టంగా అర్థం అవుతుందని అన్నారు. చాలా రాష్ట్రాల్లో రిజర్వేషన్లను జీవోల ద్వారా 50 శాతం దాటి ఇవ్వాలని చూసినప్పుడు కోర్టులు కొట్టివేయడం చూసామన్నారు. గతంలో ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అలాగే కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రిజర్వేషన్ల పెంపు కోసం ప్రయత్నించగా హైకోర్టులు కొట్టివేసిన సంగతిని మరువద్దన్నారు..

## మాజీ సీఎం వైయస్ఆర్‌కు ఘన నివాళి


**- ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిన నేత డాక్టర్ వైయస్ఆర్**

**- డా. వైయస్ఆర్ వర్ధంతి సందర్భంగా జడ్చర్లలో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి నివాళి**

జడ్చర్ల (విజన్ ఆంధ్ర) : మాజీ ముఖ్యమంత్రి, ప్రజల మనసుల్లో చిరస్మరణీయ నాయకుడైన డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని నేడు జడ్చర్ల కేంద్రంలోని వైయస్సార్ విగ్రహానికి జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆచరణలో పెట్టిన సంక్షేమ పాలన ప్రజల జీవితాల్లో అమూల్యమైన మార్పులు తెచ్చింది. ఆయన సంకల్పమే నేడు మనకెంతో బలమిచ్చే మార్గదర్శకం. ప్రజల అభివృద్ధే లక్ష్యంగా ఆయన చూపిన మార్గంలోనే మేము కొనసాగుతాము" అని తెలిపారు. రాష్ట్రంలో విద్య, వైద్యం అభివృద్ధి కోసం ఆనాడు రాజశేఖర రెడ్డి ఎంతో కృషి చేశారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

నివాళుల కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్కలత నరసింహులు చైర్ పర్సన్ తంగేళ్ల జ్యోతి అల్వాల్ రెడ్డి ,స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# భారీ వర్షాలకు బ్రిడ్జిపై ఏర్పడ్డ పెద్ద గుంత

నిర్మల్, సెప్టెంబర్ 1 (విజన్ ఆంధ్ర జిలా ప్రతినిధి): నిర్మల్ జిల్లా కేంద్రంలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నిర్మల్ రూరల్ మండలం సిద్దాపూర్ గ్రామంలోని బ్రిడ్జి వద్ద భారీ గుంత ఏర్పడింది. భారీ వర్షాలు కురవడంతో వరద నీరు బ్రిడ్జి పైనుండి ప్రవహించి ఒక భాగం వద్ద పెద్ద గుంత ఏర్పడి వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఈ బ్రిడ్జి గుండానే వందలాది వాహనాలు రాకపోకలు కొనసాగిస్తుంటాయి. అలాగే కౌట్ల కే, సిద్దిలకుంట, జాఫ్రాపూర్ తదితర గ్రామాల ప్రజలు ఈ బ్రిడ్జి గుండా వాహనదారులు ప్రతినిత్యం వెళు తుంటారు. అధికారులు స్పందించి బ్రిడ్జిపై ఏర్పడ్డ పెద్ద గుంతకు మరమ్మతులు చేయించాలని గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు. లేనియెడల వాన దారులు ఏమాత్రం ఆద మరిచిన ప్రమాదం జరిగి ప్రాణాలు పోయే అవకాశం ఉందని పలువురు పేర్కొంటున్నారు.

## డాక్టర్ వైఎస్. రాజశేఖర్ రెడ్డి వర్ధంతి.. నివాళులర్పించిన ఎమ్మెల్యే జియంఆర్



దేవరకద్ర (విజన్ ఆంధ్ర )దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ. డాక్టర్ వైఎస్. రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలోని వైయస్సార్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రిగా వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ, 108, ఫీజు రియంబర్స్మెంట్ వంటి అద్భుతమైన పథకాలను తీసుకువచ్చి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహా నాయకుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి ని ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు.

## సిరిసిల్లలో బి ఆర్ ఎస్ నేతల ఆందోళన



రాజన్న సిరిసిల్ల (ఆర్ సి) (విజన్ ఆంధ్ర) సెప్టెంబర్ 2: బీఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ పై కాలేశ్వరం ప్రాజెక్టు విషయంలో అవకతవకలు జరిగాయని రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో చర్చించి సిబిఐ దర్యాప్తుకు ఆదేశిస్తున్నట్లు ప్రకటించడం తో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు తో జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు తోట ఆగయ్య ఆధ్వర్యంలోసిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు నల్లజెండాలతో నిరసన తెలిపారు. రోడ్డు పై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమం లో రాజన్న సిరిసిల్ల జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట అగయ్య తో పాటు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గూడూరి ప్రవీణ్, చీటి నర్సింగరావు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుంబాల మల్లారెడ్డి, బొల్లి రామ్మోహన్, మ్యాన రవి, సత్తర్,మురళి,దార్ల సందీప్, శ్రీనివాస్, చిన్న, మనోజ్, వరుణ్, మహిళ నాయకురాళ్ళు ,బారీగా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా వైద్యాధికారి రజిత



విజన్ ఆంధ్ర ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 2:ఎల్లారెడ్డి పేట మండలం రాచర్ల బొప్పా పూర్ ,వెంకటాపూర్ గ్రామం లోని డ్రై డే పనులని డి ఎం హెచ్ ఓ డా.రజిత ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇంటింటికీ జ్వర సర్వే సరిగ్గా చేస్తున్నారా లేదా పరిశీలించారు పరిసరాల పరిశుభ్రతగురించి నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసు కోవాలని దోమలు వ్యాప్తి చెందకుండ జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్య సిబ్బంది కి ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా ప్రోగ్రామ్ ఆఫీసర్ ఏంజలీనా వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## సెప్టెంబర్ 4వ తేదిన చిన్నారులకు ఉపకరణ నిర్ధారణ శిబిరం

### – ఇన్చార్జి డిఇఓ సిద్ధార్థ రెడ్డి



ములుగు సెప్టెంబర్ 01 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): జిల్లాలోని ప్రత్యేక అవసరాల చిన్నారులకు ఉపకరణాల నిర్ధారణ శిబిరం సమగ్ర శిక్ష మరియు అలింకో వారి సౌజన్యంతో ములుగు జిల్లా కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయం కల భవిత కేంద్రం యందు సెప్టెంబర్ 4వ తేదీ గురువారం రోజు నిర్వహించబడునని ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నిర్ధారణ శిబిరాన్ని దివ్యాంగత్వం కలిగిన పిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని , శిబిరానికి చిన్నారులను తీసుకువచ్చే తల్లిదండ్రులు వారి పిల్లల దివ్యాంగత్వం కలిగిన రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, 40 శాతం కన్నా ఎక్కువగా దివ్యాంగత్వం ఉన్నట్లు సదరం ధృవపత్రం లేదా ప్రభుత్వ వైద్యుడు జారీ చేసిన ధృవపత్రం, ఆదాయం లేదా రేషన్ కార్డ్ , ఆధార్, UDID కార్డులతో హాజరు కావాలని , మరింత సమాచారం కోసం మీ మండలంలోని IERP , స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లను సంప్రదించాలని అన్నారు.

# గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా పటిష్ట ఏర్పాట్లు

### అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ముందుగా ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలి

### జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి , ధర్మపురి లలో గణేష్ నిమజ్జన ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

జగిత్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 2 ( విజన్ ఆంధ్ర ) : గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా చూడాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం గణేష్ నిమజ్జన ప్రాంతాలైన జగిత్యాలలోని చింతకుంట చెరువు, కోరుట్లలోని అంబేద్కర్ కాలనీ దగ్గర పెద్ద వాగు, మెట్ పల్లిలోని వట్టి వాగును పరిశీలించారు. గణేష్ నిమజ్జన ప్రాంతాల్లో చేస్తున్న ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిమజ్జనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం గణేష్ నిమజ్జమం సులభంగా జరుగుటకు నిమజ్జన ప్రాంతాల్లో బారికేడింగ్ ను ఏర్పాటు చేయాలని, అవసరమైన క్రేన్లను, విగ్రహాల నిమజ్జనానికి సరిపోను తెప్పలను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. నిమజ్జనం సమయంలో రద్దీని నియంత్రించడం, ప్రజల భద్రత వంటి అంశాలపై దృష్టి సారించాలని అధికారులకు వారు సూచించారు. ఆయా నిమజ్జన ప్రాంతాల్లో శానిటేషన్, తగినంత హై మాస్ట్ లైటింగ్, మంచినీటి సౌకర్యం, ఏర్పాట్లు ఉండేలా చూడాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మున్సిపల్, నీటిపారుదల, విద్యుత్, అగ్నిమాపక పోలీసు శాఖల అధికారుల సమన్వయంతో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరుగకుండా చూడాలని అన్నారు. విగ్రహాల తరలింపు సమయంలో ఎక్కడ విద్యుత్ షాక్ గురికాకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గణేష్ నిమజ్జనం చేసుకునేందుకు అవసరమైన రూట్ మ్యాప్ ను సిద్ధం చేసుకోవాలని, నిమజ్జనం రూట్ లో అవసరమైన రోడ్డు



మరమ్మతుల పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఎత్తైన విగ్రహాల తరలింపు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. విగ్రహాల తరలింపుకు అడ్డ వచ్చే విద్యుత్ వైర్లను సరిచేయాలని తెలిపారు. నిమజ్జనం ప్రశాంత వాతావరణం లో జరిగే విధంగా చూడాలని, చెరువులో నీటి మట్టం ఎక్కువగా ఉన్నందున గజ ఈతగాళ్లు అందుబాటు లో ఉండేలా సంసిద్ధం గా ఉండాలని అన్నారు. అధికారులు సమన్వయంతో నిమజ్జన ప్రాంతాలలో ఏర్పాట్లను పూర్తి చేసి విధులను నిర్వర్తించాలన్నారు. నిమజ్జన ప్రదేశాలలో తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. వాహనాల రాకపోకలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా ప్రశాంతంగా నిమజ్జనం జరిగేలా అన్ని చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి ఆర్డీఓలు మధు సుధన్, శ్రీనివాస్, జీవాకర్ రెడ్డి, డిఎస్పీ రఘు చందర్, రెవెన్యూ, మున్సిపల్, నీటిపారుదల, విద్యుత్, పోలీసు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ పై కుట్ర అంటే తెలంగాణ పైన కుట్రనే

## లింగాల కమల్ రాజు

మధిర సెప్టెంబర్ 2 (విజన్ ఆంధ్ర) : అపర భగీరథుడు కేసీఆర్ పై అక్రమ కేసులు పెట్టి, బీడు భూములను తడిపిన తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరాన్ని విఫలయత్నంగా చూపించి.. గోదావరి జలాలను ఆంధ్రకు తరలించేందుకు రేవంత్ చేస్తున్న కుట్రలకు నిరసనగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు మధిర నియోజకవర్గ కేంద్రంలో లింగాల కమల్ రాజు ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రజల ఉద్దేశించి కమల్ రాజు మాట్లాడుతూ..బిజెపి కాంగ్రెస్ కలిసి చేస్తున్న ఈ కుట్రలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని, కెసిఆర్ ని ముట్టుకుంటే రాష్ట్రం అగ్నిగుండం గా మారుతుందని అన్నారు.కెసిఆర్ పైన చేస్తున్న కుట్ర మాత్రమే కాదు%ొ% తెలంగాణ నదీ జలాలను ఒక్క రాష్ట్రాలకు తరలించి, కాలేశ్వరాన్ని ఎండబెట్టే ప్రయత్నంలో భాగంగానే ఇది జరుగుతున్నది అని ఆయన పేర్కొన్నారు. సిబిఐకి కాలేశ్వరం అప్పజెప్పడం అంటే పూర్తిగా ప్రాజెక్టును మూసివేసే కుట్ర జరుగుతుందని అన్నారు. నిన్నటిదాకా సిబిఐ పైన వ్యతిరేకంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి ఒక్కరోజులోనే మాట ఎందుకు మార్చాడు అని కమల్ రాజు ప్రశ్నించారు. ఇది కచ్చితంగా కాంగ్రెస్ బిజెపి ఆడుతున్న నాటకం చేస్తున్న కుట్రనే అని విమర్శించారు. బెదిరింపులు కేసులు మా పార్టీకి కొత్త కాదు అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎన్ని పోరాటాలైన త్యాగాలైనా చేస్తాం అని లింగాల కమల్ రాజు అన్నారు. భట్టి విక్రమార్క అంటే అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ అని, జాలుమూడి ప్రాజెక్



126 కోట్లతో కట్టి ఐదు ఎకరాలకు కూడా నీళ్లు ఇవ్వట్లేదని తీవ్ర విమర్శలు చేశారు. అటువంటి వ్యక్తి కెసిఆర్ పై మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఎద్దేవ చేశారు. ఈ కార్యక్రమంలో మధిర బి ఆర్ఎస్ పార్టీ మండల పట్టణ నాయకులు చిత్తారు నాగేశ్వరరావు అరిగే శ్రీనివాసరావు బొగ్గుల భాస్కర్ రెడ్డి చావా వేణు వంకాయలపాటి నాగేశ్వరరావు కూన నరేందర్ రెడ్డి యన్నం శెట్టి అప్పారావు ఆళ్ల నాగబాబు కటికల సత్యనారాయణరెడ్డి డోకుపర్తి సత్యంబాబు కందుకూరి నాగబాబు ఐలూరి ఉమామహేశ్వర్ రెడ్డి మోరబోయిన ప్రసాదు బి ఆర్ ఎస్ పార్టీ చింతకాని మండల నాయకులు పెంట్యాల పుల్లయ్య బొడ్డు వెంకట రామారావు హనుమంతరావు మంకెన రమేష్ బోనకల్ మండల నాయకులు పారా ప్రసాద్ వేమూరి ప్రసాద్ జెర్రిపోతుల రవీంద్ర కొండ ఎరుపాలెం మండల నాయకులు శీలం కవిత అన్నం శ్రీనివాస్ రెడ్డి సేగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి సంక్రాంతి కృష్ణారావు మల్లికార్జున్ రెడ్డి తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం నాణ్యమైన పోషకాహారం అందించాలి

**కిచెన్ షెడ్ నిర్మించాలి**

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**ఎల్లారెడ్డిపేట మండలం పోతిరెడ్డిపల్లి, వెంకటాపూర్ పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీ**

విజన్ ఆంధ్ర ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ – 02: విద్యార్థులకు మెనూ ప్రకారం పోషకాహారం అందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్కూల్ లో 25 మంది విద్యార్థులు ఉండగా, మరో విద్యా వాలంటీర్ ను నియమిచాలని ఆదేశించారు. పిల్లలకు మధ్యాహ్న భోజనంలో భాగంగా గోంగూర పచ్చడి మాత్రమే పెట్టడం కలెక్టర్ గమనించారు. గ్రామంలో పలు కాలనీలలో అపరిశుభ్రంగా ఉన్న పరిసరాలు, చెత్తాచెదారం ఉండడాన్ని గమనించారు. గ్రామంలోని అన్ని వార్డుల్లో నిత్యం పారిశుధ్య పనులు చేయించాలని, పరిశుభ్రంగాస ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి స్కూళ్లో మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలని మధ్యాహ్న భోజన నిర్వాహకులకు సూచించారు. స్కూల్ ఆవరణలో కిచెన్ షెడ్ ను నిర్మించాలని గ్రామ పంచాయతీ కార్యదర్శిని కలెక్టర్ ఆదేశించారు.
వెంకటాపూర్ ప్రభుత్వ పాఠశాలలో..



ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ గ్రామంలోని మండల ప్రజాపరిషత్ ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థుల హాజరు వివరాలు అటెండెన్స్ రిజిస్టర్ ప్రకారం తనిఖీ చేశారు. డిజిటల్ స్కూల్లో విద్యార్థుల సంఖ్య బెంచీల సంఖ్య తరగతి గదుల వివరాలు పలు అంశాలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకు కలెక్టర్ మ్యాథ్స్ పాఠాలు బోధించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యూనిఫామ్ లు విద్యార్థులకు పంపిణీ చేయాలని, కంప్యూటర్ ల్యాబ్ అందుబాటులోకి తీసుకురావాలని, గ్రీన్ బోర్డులు తరగతి గదుల్లో ఏర్పాటు చేయించాలని, ఆహార పదార్థాలు గ్యాస్ స్టౌ పైనే సిద్ధం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సవేరా బేగం, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలను అందించాలి

**ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన రికార్డుల నిర్వహణ పారదర్శకంగా ఉండాలి**

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**వడ్డేపల్లిలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్**

హనుమకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 2 ( విజన్ ఆంధ్ర ) : వైద్య సేవల నిమిత్తం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలను అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ వడ్డేపల్లిలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలలో భాగంగా ఓపి, గర్భిణీలు, బాలింతలకు సంబంధించిన రికార్డులను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. సరిపోల్చి చూసిన అనంతరం రికార్డులలో సమగ్ర వివరాలు నమోదు చేయకపోవడంపై సిబ్బందిని కలెక్టర్ మందలించారు. ఆరోగ్య కేంద్రంలోని పలు విభాగాలను సందర్శించి వాటి వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్ టెక్నీషియన్ అందుబాటులో లేకపోవడంపై కలెక్టర్ ఆరా తీయగా తెలంగాణ డయాగ్నస్టిక్ సెంటర్ కు ల్యాబ్ టెక్నీషియన్ డిప్యూటేషన్ పై పంపించినట్లు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య కలెక్టర్ కు తెలియజేశారు. పేషెంట్స్ కు వైద్య పరీక్షలను ఎలా నిర్వహిస్తున్నారని కలెక్టర్ అడగగా వారంలో రెండు రోజులపాటు



( సోమ, శుక్రవారాలు) స్టాఫ్ నర్స్ ద్వారా రక్త నమూనాలను సేకరించి వాటిని తెలంగాణ డయాగ్నస్టిక్ సెంటర్ కు పంపిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వివరణ ఇచ్చారు. అదేవిధంగా వడ్డేపల్లిలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నిర్మిస్తున్న శాశ్వత భవన నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. నిర్మాణ పనులు పూర్తి చేయడానికి ఇంకెంత సమయం పడుతుందని కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా హనుమకొండ తహసీల్దార్ రవీందర్ రెడ్డి, వడ్డేపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మాలిక, ఇతర వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేటలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల ధర్నా రాస్తారోకో

### నాయకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు



ఎల్లారెడ్డిపేట, (విజన్ ఆంధ్ర) సెప్టెంబర్ 2: కాళేశ్వరం ప్రాజెక్టు పై విచారణ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం సి బి ఐ కి లేఖ ఇవ్వడాన్ని నిరసిస్తూ బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. సిరిసిల్ల కామారెడ్డి ప్రధాన రహదారి పై బైఠాయించి రాస్తారోకో తో ధర్నా నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు చేపట్టిన ఆందోళనతో సిరిసిల్ల కామారెడ్డి మార్గంలో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ప్రభుత్వానికి, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి వ్యతి రేకంగా నినాదాలు చేశారు. దీంతో ఎల్లారెడ్డి పేట ఎస్ ఐ రాహుల్ రెడ్డి పోలీస్ కానిస్టేబుల్లతో ధర్నా చేస్తున్నబి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులను ధర్నా విరమించాలని కోరిన వారు వినక పోవడంతో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాజీ జడ్పీటీసీ చీటి లక్ష్మణ్ రావును, ఫ్యాక్స్ చైర్మెన్ గుండారపు కృష్ణారెడ్డి లను అదుపులోకి తీసుకున్నారు.

## ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ ప్రథమ సంవత్సరంలో చేరే విద్యార్థులకు మరొక అవకాశం



నల్గొండ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 2(విజన్ ఆంధ్ర) : డా. బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ చేయాలనుకునే విద్యార్థి విద్యార్థినులకు డిగ్రీ ప్రథమ సంవత్సరంలో చేరుటకు సెప్టెంబర్ 12.తేది వరకు పొడగించడం జరిగిందని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొ.శ్రీనివాస రాజు ,కోఆర్డినేటర్ డా. రాజారామ్ ఒక ప్రకటనలో తెలిపారు. మహిళల కోసం ప్రత్యేకంగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో స్టడీ సెంటర్ కలదు ఆర్థిక స్తోమత లేక, చదువ మధ్యలో ఆపేసిన వారు, వితంతువులు, ఇతర కారణాల వలన చదువు మధ్యలో ఆపేసిన వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని,అలాగే ప్రస్తుతం ద్వితీయ మరియు తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థినిలు ట్యూషన్ ఫీజును చెల్లించడానికి కూడా సెప్టెంబర్ 12వ తేదీ చివరి తేదీ అని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఆన్లైన్లో సెప్టెంబర్ 12 లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 8919436579, 7382929758 సంప్రదించగలరు.

## తోలారం వెల్నెస్ లిమిటెడ్ తో సాంప్రే న్యూట్రిషన్స్ లిమిటెడ్ ఒప్పందం

SAMPRE
Sampre Nutrition Limited

హైదరాబాద్, సెప్టెంబర్ 02 (విజన్ ఆంధ్ర) : ప్రముఖ మిఠాయి తయారీదారు అయిన సాంప్రే న్యూట్రిషన్స్ లిమిటెడ్ నైజీరియాలోని టోలారామ్ వెల్నెస్ లిమిటెడ్తో గత నెల ఆగస్టు 16 తయారీ ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు సాంప్రే న్యూట్రిషన్స్ లిమిటెడ్ ప్రతినిధులు మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. న్యూట్రాస్యూటికల్, ఆహార కార్యకలాపాలను పెంచడానికి, సంస్థ కార్యకలాపాలను విస్తరించడానికి మూడు సంవత్సరాల ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు. ఒప్పందం ప్రకారం, సాంప్రే న్యూట్రిషన్స్ అంగీకరించిన స్పెసిఫికేషన్లు, నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా టోలారామ్ వెల్నెస్కు న్యూట్రాస్యూటి కల్, ఆహార ఉత్పత్తులను తయారు చేసి సరఫరా చేస్తుందన్నారు.

## ఘనంగా గణపతి పూజ



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 02, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ప్రతిష్టించబడిన గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా అధికారులు. గణపతి పూజా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధికారులు..పూజా కార్యక్రమం అనంతరం మహా అన్నదాన ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, సెకండ్ బెటాలియన్ కమాండెంట్ నీతిక పంత్, డి ఎఫ్ ఓ ప్రశాంత్ బాజీరావు పాటిల్, ఉట్నూరు ఎఎస్పీ కాజల్ సింగ్ ఏ ఆర్ హెడ్ క్వార్టర్స్ నందు ప్రతిష్టించిన గణపతి విగ్రహానికి ప్రత్యేక పూజ. స్వయంగా సిబ్బందికి వడ్డించి అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాల్గొన్న జిల్లా పోలీసు సిబ్బంది అధికారులు.

## ఎన్డీఎస్ఏ నివేదిక ఆధారంగా సీబీఐ విచారణ

### తెలంగాణ ప్రభుత్వం సిఫారసు

హైదరాబాద్,సెప్టెంబర్2 : కాళేశ్వరంపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఎన్డీఎస్ఏ నివేదిక ఆధారంగా సీబీఐ విచారణకు తెలంగాణ ప్రభుత్వం సిఫారసు చేసింది. ఈ మేరకు కేంద్ర హోంశాఖకు రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసింది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో లోపాలు ఉన్నట్లు– ఎన్డీఎస్ఏ గుర్తించిందని.. ప్రణాళిక, డిజైన్, నాణ్యత, నిర్మాణంలో లోపాలు ఉన్నాయని ప్రభుత్వం పేర్కొంది. అందుకే ఈ అంశంపై సీబీఐతో విచారణ జరిపించాలని కోరింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిటీ– కూడా విచారణ జరిపి లోపాలను గుర్తించిందని తెలిపింది. ఎన్డీఎస్ఏ నివేదికపై అసెంబ్లీలో చర్చించామని లేఖలో ప్రభుత్వం ప్రస్తావించింది. మరోవైపు రాష్ట్రానికి సీబీఐ రాకుండా గతంలో ఉన్న ఆదేశాలను సడలిస్తూ జీవో విడుదల చేసింది. సీబీఐ విచారణకు అన్నివిధాలుగా సహకరిస్తామని ప్రభుత్వం పేర్కొంది.

# కెసిఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలి

## రెడ్కో మాజీ చైర్మన్ వై సతీష్ రెడ్డి



ములుగు సెప్టెంబర్ 02(విజన్ ఆంధ్ర ప్రతినిధి): కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని మాజీ రెడ్కో చైర్మన్ వై సతీష్ రెడ్డి కోరుతూ తన జీవితమంతా తెలంగాణ కోసం ధారపోసి తెలంగాణను బ్రతికించి తెలంగాణ ప్రజలకు బ్రతుకు నేర్పి బంగారు తెలంగాణగా తయారు చేసి వాడిపోయిన ప్రజల ముఖాలలో సంతోషం నింపి 7 పదుల వయస్సులో ప్రశాంతంగా విశ్రాంతి తీసుకోవాల్సిన సమయంలో కెసిఆర్ చావు కోరుకుంటూ,ప్రత్యర్థులు రాక్షసుల వలె వెంటాడుతుంటే ప్రజలు ఆ పెద్దాయన ఆరోగ్యంగా ఉండాలి మళ్లీ మాకోసం రావాలని ఎదురు చూస్తుంటే ఆ పెద్దాయనని దగ్గరగా చూసిన వాళ్ళు ఆయనకు రక్షణగా నిలవాల్సిన వాళ్ళు కూడా తలపోటుగా మారడం తెలంగాణ సమాజం జీర్ణించుకోలేక పోతుంది. 4 కోట్ల ప్రజల ఆశీస్సులతో మళ్లీ సీఎం అయి ప్రజల కష్టాలు తీర్చాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు.

# భాషా పండితుల పాత్ర కీలకం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్ (విజన్ ఆంధ్ర) : విద్యార్థులను మలచడంలో భాషా పండితుల పాత్ర చాలా కీలకమైనదని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబ్ నగర్ ఫస్ట్ కార్యాలయంలో ప్రభుత్వ పాఠశాలల బాషా పండితులకు మహబూబ్ నగర్ ఫస్ట్, వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సుకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చిన్నప్పటి నుంచి అన్ని ల్యాంగ్వేజెస్ లో మెరుగ్గా రాణించడానికి భాషా పండితులు నాకు సహకరించారని అందువల్లనే నేను ఈ రోజు ఏ వేదిక మీదైనా అనర్గళంగా మాట్లాడ గలనంటే అది మా భాషా పండితుల ఆశీర్వాదమే అని ఆయన చెప్పారు. మ్యాథ్స్, సైన్స్, బయాలజీ, సోషల్ స్టడీస్ సబ్జెక్టుల్లో పట్టు సాధించేందుకు ల్యాంగ్వేజెస్ ప్రధాన భూమిక పోషిస్తాయన్నారు. ఇతర సబ్జెక్టులను సులభంగా అర్థం చేసుకోవచ్చు అని ఆయన చెప్పారు. శతశాతం కార్యక్రమం ద్వారా పాఠశాలలో విద్యార్థుల డ్రాపౌట్స్ తగ్గాయని ఇది ఎంతో సంతోశించదగ్గ విషయం అన్నారు. కార్పోరేట్ విద్యావ్యవస్థ ద్వారా గత పది పదిహే నేళ్ళుగా ల్యాంగ్వేజెస్ ను విద్యార్థులు వారి తల్లిదండ్రులు సైతం విస్మరిస్తూ వస్తున్నారని, ప్రధానంగా సైన్స్ ,మ్యాథ్స్ , సోషల్ స్టడీస్ సబ్జెక్టుల్లో మాత్రమే విద్యార్థులకు మెలుకువలు నేర్పించి , ల్యాంగ్వేజెస్ ను విస్మరించే ప్రయత్నం జరిగింది అని ఆయన చెప్పారు. ఇది విద్యార్థుల భవిష్యత్తుకు ఇబ్బందులు తెచ్చిపెట్టే అంశం అని అన్నారు. భాషమీద పట్టు ఉండే వారికే నాయకత్వ





లక్షణాలు ఉంటాయన్నారు. పివి నర్సింహారావు , ఎన్టీఆర్ లాంటి వారు భాషపైన పట్టు సాధించారు కాబట్టే వారు నాయకత్వాన్ని పునికిపుచ్చుకు న్నారని ఆయన చెప్పారు. ఉపాధ్యాయులు అందరూ సమన్వయంతో పనిచేయాలని, విద్యార్థులకు సూచనలు సలహాలు ఇస్తూ అన్ని సబ్జెక్టులలో కేవలం పాస్ మార్కులతో కాకుండా మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించడానికి కృషి చేయాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులకు పుస్తక పఠనం అలావాటు చేయాలని, నిత్యం ఏదైనా దిన పత్రికను విద్యార్థుల చేత చదివించాలని, పత్రికలు చదివితేనే విద్యార్థుల భవిష్యత్తుకు పునాది పడుతుందన్నారు. విద్యార్థులను మంచి పౌరులుగా, నాగరికులుగా తయారు చేయడానికి భాషా పండితులు పనిచేయాలని ఆయన సూచించారు. ప్రతి పాఠశాలలో స్కూల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ రిజిస్టర్ మేయింటేన్ చేయాలన్నారు. మారుతున్న పరిస్థితుల దృష్ట్యా ఎన్నో కంపెనీలు మన దేశానికి వచ్చే అవకాశం ఉందన్నారు. మన పిల్లలు ప్రపంచంలో ఎవరికీ తీసిపోరన్నారు. మన జిల్లాను కాపాడేది కేవలం విద్య ఒక్కటే అన్నారు. మనకు చదువు ఒక్కటే వనరులు కాబట్టి, పెట్టుబట్టి వరంగల్ నగరానికి తేలిపోయే ఐఐఐటి కళాశాలను పట్టుబట్టి మహబూబ్ నగర్ కు తీసుకురావడం జరిగిందన్నారు. రానున్న వార్షిక ఫలితాల అనంతరం మహబూబ్ నగర్ గురించి రాష్ట్ర వ్యాప్తంగా చర్చించేలా నేను చేస్తానని, మీరు క్షేత్రస్థాయిలో పనిచెయాలని ఆయన సూచించారు. ఉత్తీర్ణత శాతం పెంచడమే కాదు, పోటీ పరీక్షల్లో సైతం విద్యార్థులు విజయం సాధించాలని ఆయన ఆకాంక్షించారు. కనీసం ప్రతి పాఠశాల నుంచి ఒక్కరు ఐఐఐటి కళాశాలలో సీటు సంపాదించే విధంగా విద్యార్థులకు తర్ఫీదు ఇవ్వాలి అని ఆయన సూచించారు. వందేమాతరం ఫౌండేషన్ ఫౌండర్ రవీందర్ మాట్లాడుతూ బడుగుల జీవితాల్లో వెలుగులు నింపాలనుకున్న ఏకైక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అని , తలరాతను తరతరాలు మార్చాలనుకొనే సంకల్పం ఎమ్మెల్యేదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్, సిఎంఓ బాలు యాదవ్, ఎఎంఓ దుంకుడు శ్రీనివాస్, ఎంఇఓ తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరంపై సిబిఐ విచారణకు సిఫారసు చేయడం సిగ్గుచేటు

**ఘోష్ నివేదికను పక్కనపెట్టి సిబిఐ కి అప్పగించడంలో ఆంతర్యం ఏమిటి?**

**తెలంగాణ అపర భగీరథుడు కేసీఆర్ గారిని బదునాం చేసేందుకు కాంగ్రెస్ కుట్ర**

**పల్లె ప్రజలకు మంచినీళ్లు ఇచ్చింది తప్పా?**

**బీడు భూములకు సాగునీళ్లు ఇవ్వడం నేరమా?**

**కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ప్రజలంతా కేసీఆర్ ని తలుస్తున్నారు, ఇది కేసీఆర్ గొప్పతనం**

**రాష్ట్ర అభివృద్ధిని మర్చిపోయి రాష్ట్రాన్ని ప్రగతి వైపు నడిపిన నేతపై నిందలు వేయడం కాంగ్రెస్ కే చెల్లింది**

**కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దిక్కుమాలిన రాజకీయాలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు**

**కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ మండిపాటు**

**షాద్ నగర్ చౌరస్తాలో బీఆర్ఎస్ శ్రేణుల నిరసన**

**కాళేశ్వరం ప్రాజెక్టును నీరుగార్చేందుకు ప్రయత్నిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరును ఎండగట్టిన నేతలు**

**సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసి నిరసనలు తెలిపిన గులాబీ శ్రేణులు**



రంగారెడ్డి బ్యూరో, సెప్టెంబర్ 02(విజన్ ఆంధ్ర): తెలంగాణ బీడు భూములకు సాగునీళ్ళు కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం సిబిఐ విచారణకు సిఫారసు చేయడం సిగ్గుచేటని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై సిబిఐ కేసు వేయడాన్ని నిరసిస్తూ మంగళవారం షాద్ నగర్ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి నిరసనలు తెలిపిన అనంతరం మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం వేసిన ఘోష్ కమిటీ నివేదికను పక్కనపెట్టి, కేవలం కేసీఆర్ ను బదునాం చేయాలనే ఉద్దేశంతో, దిక్కుమాలిన, కుట్రపూరిత రాజకీయాలకు కాంగ్రెస్ ప్రభుత్వం తెరలేపిందని మండిపడ్డారు. ఉమ్మడి రాష్ట్రంలో అన్ని రంగాలలో వెనుకబడిపోయిన తెలంగాణ ప్రాంతం కేసీఆర్ పాలనలోనే ప్రగతి వైపు నడిచిందని చెప్పారు. పల్లె ప్రజలకు తాగునీలు ఇవ్వడం తప్పా? బీడు భూములకు సాగునీలనివ్వడం నేరమా? రైతులకు రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలను అందించడం మోసమా ? అని ప్రశ్నించారు. దేశంలోని ఎక్కడలేని విధంగా రైతు సంక్షేమం కోసం, రైతు బాగు కోసం నిరంతరం శ్రమించి కాళేశ్వరం, పాలమూరు ఎత్తిపోతల వంటి సాగునీటి ప్రాజెక్టులను నిర్మించిన గొప్ప నేత, తెలంగాణ అపర భగీరథుడు కెసిఆర్ అనే విషయం తెలంగాణ ప్రజలందరికీ తెలుసని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వేసిన కమిటీని కాదని, రాజకీయ సిబిఐకి అప్పగించడం దేనికి నిదర్శనమో తెలంగాణ ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి చేయించిన కమిటీ పైనే వాళ్లకు నమ్మకం లేదని, నివేదికలో ఎలాంటి అక్రమాలు జరగలేదని విషయం తెలిపోవడంతో ఏం చేయాలో తోచక సిబిఐ కి అప్పగించారని, ఈ తరహా చర్యలు తెలంగాణ రైతంగాన్ని అవమానపరచడమేనని అభిప్రాయపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ నేతలకు కనీస అవగాహన లేదని, బ్యారేజీలు, కాలువలు, ఆయకట్టు, రిజర్వాయర్లు, తూములు, ఎత్తిపోత, టీఎంసీలు, క్యూసెక్కులు, వరద జలాలు, నిఖర జలాలు, మిగులు జలాలు, నదులపై తెలంగాణ హక్కు వంటి అంశాల పైన కాంగ్రెస్ నేతలకు కనీస జ్ఞానం లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి కుట్రపూరిత రాజకీయ తత్వంలను తెలంగాణ ప్రజలు గ్రహిస్తున్నారని, సరైన సమయంలో సరైన సమాధానం చెబుతారని హెచ్చరించారు. నెల రోజుల నుంచి తెలంగాణ రైతులు ఎరువుల కోసం హరిగోస పడుతున్న కనీస చర్యలు తీసుకోవడంలో శ్రద్ధ చూపని రేవంత్ రెడ్డి రైతుల సంక్షేమం కోసం ఆలోచన చేస్తారా? అనే విషయాన్ని తెలంగాణ ప్రజలు గ్రహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, రవీందర్ యాదవ్, మాజీ సహకార యూనియన్ చైర్మన్ రాజవరప్రసాద్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, మాజీ మార్కెట్ చైర్మన్ మన్నె కవిత నారాయణ, రాజ్యలక్ష్మి, నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు, మాజీ జడ్పీటీసీలు, పీఏసీఎస్ చైర్మన్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటీసీలు, మాజీ కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పిసి ఘోష్ కమిషన్ కాదది గోస్ట్ కమిషన్

**- ఆర్థిక అభివృద్ధికి కృషి చేసిన వారిపై సీబీఐ కేసులా**

**- వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 02 ( విజన్ ఆంధ్ర ) : ఘోష్ కమిషన్ కాదది ఘోస్ట్ కమిషన్ అని వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్ ఘాటుగా విమర్శించారు. మంగళవారం కాళేశ్వరం ప్రాజెక్టుపై, కేసీఆర్ పై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ధర్నా నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఘోష్ కమిషన్ కాదు ఘోస్ట్ కమిషన్ అనే ఫ్లెక్సీని ప్రదర్శించారు. స్వయంగా తానే తబలా వాయిస్తూ... ప్రజల కష్టాలు పట్టించుకునేలా, ఇచ్చిన హామీల అమలుపై దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వాన్ని మేలుకొలుపాలని ఆ విఘ్నేశ్వరుడిని వేడుకుంటూ బిజేఆర్ చౌరస్తా నుండి ఎన్టీఆర్ చౌరస్తా వరకు కాలినడకన వెళ్లి నిరసన వ్యక్తం చేసారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీల అమలుపై దృష్టి సారించే తెలివి ప్రభుత్వానికి ఇవ్వాలని ఆ గణనాథుడిని సవినయంగా వేడుకున్నారు. రాష్ట్రాన్ని బాగు చేసిన కేసీఆర్ మీద కుట్రలు మాని, రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం ఆలోచించాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం అమరవీరుల స్థూపం వద్ద నివాళు లు అర్పించారు.

# దరఖాస్తులు పెండింగ్లో ఉండడం వల్ల కలెక్టర్ అసహనం

**భూ భారతి రెవెన్యూ గ్రామ సదస్సులలో వచ్చిన దరఖాస్తులు పెండింగ్లో లేకుండా చూడాలి,**

**ప్రభుత్వ సూచనలు ప్రకారం చర్యలు తీసుకోవాలి,**

**నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ,**





నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర) సెప్టెంబర్ 02: భూభారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన ప్రతి దరఖాస్తుపై సమగ్ర పరిశీలన చేసి ప్రతి దరఖాస్తును శాశ్వత పరిష్కారానికి రెవి జిల్లాన్యూ అధికారులు దరఖాస్తులను పెండింగ్లో లేకుండా చర్యలు వేగవంతంగా చేపట్టాలని నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. మంగళవారం అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని లింగాల తాహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతు సదస్సులో వచ్చిన భూ భారతి దరఖాస్తులను కలెక్టర్ పరిశీలించారు. మండలంలో మొత్తం 652 దరఖాస్తులు రాగా ఇప్పటివరకు కేవలం 82 దరఖాస్తులు మాత్రమే పరిష్కారమయ్యాయని, మిగతా దరఖాస్తులు ఎందుకు పరిష్కారం కాలేదో అందుకు గల వివరాలను తాహసిల్దార్ తో అడిగి తెలుసుకున్నారు. భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పెండింగ్లో ఉంచినందుకు కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన భూభారతి రెవెన్యూ చట్టం ద్వారా ప్రతి సామాన్య రైతులకు ప్రజలకు భూ సమస్యల పరిష్కారంలో అధికారులు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన అర్హత ఉన్న ప్రతి దరఖాస్తును శాశ్వత పరిష్కారానికి రెవిన్యూ అధికారులు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. భూ రికార్డులలో పేరు తప్పులు, విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్–బి లో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు సదస్సులలో స్వీకరించి భూ భారతి కొత్త ఆర్. ఓ. ఆర్ 2025 చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువులోపు సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. తాహసిల్దార్ కార్యాలయానికి సమస్యల పరిష్కారానికై వచ్చే ప్రజలకు అధికారులు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట మండల తహసిల్దార్ పండు నాయక్, డిటికృష్ణాజి, ఆర్ ఐ,అనిల్, ఇతర రెవెన్యూ అధికారులు తదితరులు ఉన్నారు.

# మహిళా మణులకు మాట ఇచ్చా...

# నేడు ఆ మాట నెరవేర్చుకుంటున్నా...

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**7వ వార్డులో రేషన్ దుకాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే**


**హర్షం వ్యక్తం చేస్తున్న మహిళామణులు**

**హాజరైన కాంగ్రెస్ నేతలు, కాలనీ వాసులు**



రంగారెడ్డి బ్యూరో, సెప్టెంబర్02(విజన్ ఆంధ్ర): మహిళా మణులకు మాటిచ్చా.. రేషన్ పరేషాన్ తీరుస్తానని.. నేడు ఆ మాట నెరవేర్చుకుంటున్నానని, వారి అభీష్టం మేరకు 7వ వార్డులో నూతన రేషన్ దుకాణాన్ని అందజేయడం జరిగిందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్నగర్ మున్సిపల్ పట్టణ పరిధిలోని 7వ వార్డులోని న్యూ భాగ్యనగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన రేషన్ దుకాణాన్ని మంగళవారం ఉదయం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీలోని మహిళలకు రేషన్ బియ్యం అందజేశారు. అంతకముందు కాలనీకి విచ్చేసిన ఎమ్మెల్యే కు స్థానిక కాంగ్రెస్ పార్టీ వార్డు ఇంచార్జ్ కొప్పునూరి ప్రవీణ్ ఆధ్వర్యంలో మహిళలు, కాలనీ వాసులు శాలువాలతో సత్కరించి, ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే స్థానిక మీడియాతో మాట్లాడుతూ... వార్డుల అభివృద్ధి లక్ష్యంగా ఏడవ వార్డులో పర్యటించిన నాకు స్థానిక మహిళలు ఎదుర్కొంటున్న రేషన్ కష్టాలను వివరించారని, వారి కష్టాలను తీరుస్తానని మాట ఇచ్చానని, ఆ మాటను నేడు నెరవేర్చుకుంటూ రేషన్ దుకాణాన్ని అందజేయడం జరిగిందని ఆయన మీడియాకు వివరించారు. గత పది ఏళ్లలో గత ప్రభుత్వం అభివృద్ధిని విస్మరించిందన్నారు. ప్రజలు తీవ్ర అవస్థలు తీర్చడం ప్రజా ప్రతినిధిగా నా బాధ్యత అని, ప్రజల సమస్యలను తీర్చడంలోనే నిజమైన ఆనందం ఉందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో సైతం సమస్యలను తీర్చడంలో ముందుంటానని, కాలనీలోని అవసరాలను మీ వార్డు అభివృద్ధికి కృషి చేస్తున్న కొప్పునూరి ప్రవీణ్ ద్వారా తెలియజేయొచ్చు అని ఆయన మహిళలకు సూచించారు. వార్డు అభివృద్ధికి సుమారు 4 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందని, మరింత అభివృద్ధి కి మరిన్ని నిధులు మంజూరు చేయడానికి కృషి చేస్తానని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, సీనియర్ నేతలు కృష్ణారెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ అగునూరు విశ్వం, చెంది తిరుపతిరెడ్డి, పట్టణ అధ్యక్షులు కొంకళ్ల చెన్నయ్య, కర్ణాకర్, సుదర్శన్, కాలనీవాసులు మంచిరేవుల అశోక్, కుమ్మరి శ్రీశైలం, కాంతయ్య, దాసరి నరేష్, విభూతి, వినోద్, డీసీఎం రాజు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల భద్రత, ఫోక్సో చట్టం- 2012 పై ఉపాధ్యాయులకు అవగాహన కార్యక్రమం



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 02, (విజన్ ఆంధ్ర) ఉపాధ్యాయులకు దిశా నిర్దేశ కార్యక్రమం, పిల్లల భద్రత పోక్సో చట్టం – 2012 పై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించే నిమిత్తం, మహిళా, శిశు, వికలాంగులు ,సీనియర్ సిటిజన్ల సంక్షేమ విభాగం ఆధ్వర్యంలో "రైజింగ్ 2047" కార్యక్రమం సెప్టెంబర్ 2, 3 2025 తేదీలలో రెండు రోజుల అవగాహన కార్యక్రమం డబ్ల్యూ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కె. ప్రభాకర రావు, ప్రిన్సిపాల్ జిల్లా సెషన్స్ జడ్జి, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ హాజరై జ్యోతి ప్రజ్వలనం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అవగాహన కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పలు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యా శాఖ అధికారులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిల్లల రక్షణ, పోక్సో చట్టంలోని ప్రధాన అంశాలు, ఉపాధ్యాయుల బాధ్యతలు వంటి అంశాలపై మేధో సమాలోచనలు నిర్వహించడం జరిగింది. జిల్లా సెషన్స్ జడ్జి మాట్లాడుతూ చట్టాల పై అవగాహన కల్పించేందుకే ఈ అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని 2012 చట్టం పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఎన్ని చట్టాలు వచ్చిన మనషుల ఆలోచనలో మార్పు రానంతవరకు ఎన్ని చట్టాలు వచ్చిన వృధా అన్నారు. ప్రతి ఒక్కరూ చట్టాలను తెలుసుకోవాలని, ఉపాధ్యాయులు విద్యార్థులను మీ పిల్లలుగా భావించి బాల్యాన్ని కాపాడాలని అన్నారు. విద్యా సంస్థలన్నీ పిల్లల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఏవైనా అనుమానాస్పద సంఘటనలు వెలుగులోకి వస్తే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ లు మాట్లాడుతూ పిల్లల భద్రత కోసం పోక్సో చట్టం – 2012 పై అవగాహన అవసరం, పిల్లలపై లైంగిక నేరాలను నివారించేందుకు రూపొందించబడిన పోక్సో చట్టం – 2012 ( ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రమ్ సెక్సువల్ అఫెన్స్ యాక్ట్ )పై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, బాలల సంరక్షణలో ఉన్న ప్రతి ఒక్కరికీ పూర్తి అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందని సూచిం చారు. ఈ సందర్భంగా అధికారులతో పాటు న్యాయ నిపుణులు పోక్సో చట్టంలోని ముఖ్యమైన సెక్షన్లు, శిక్షలు, బాధితులను సంరక్షించే విధానాలు వంటి అంశాలను వివరించారు. పోక్సో చట్టం అనేది బాలల హక్కులను పరిరక్షించేందుకు చాలా కీలకమైన చట్టం. ప్రతి ఒక్కరికి దీనిపై అవగాహన ఉండాలి. శిక్షల విషయంలో ఇది చాలా గంభీరంగా ఉంటుంది, బాలల భవిష్యత్తును కాపాడడం మన బాధ్యత ప్రతి విద్యాసంస్థలో బాలల భద్రతకు ప్రత్యేక శ్రద్ధ చూపాలి. ఏవైనా అనుమానాస్పద సంఘటనలు జరిగినపుడు వెంటనే చైల్డ్ లైన్ (1098) లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలి

చట్టంలోని ముఖ్యాంశాలు: 18 సంవత్సరాల లోపు పిల్లలపై లైంగిక వేధింపులు, దాడులు, అసభ్య ప్రవర్తనలకు కఠిన శిక్షలు. బాధితుల గోప్యతకు పూర్తి భరోసా. బాధితుల పై మానసిక ఒత్తిడి లేకుండా విచారణ మరియు న్యాయ ప్రక్రియ. తల్లి లేదా మహిళా అధికారిని సమక్షంలో మౌఖిక సమాచారం నమోదు. ఈ చట్టంపై ప్రతి పాఠశాల, విద్యా సంస్థ, బాల సంరక్షణ కేంద్రాల్లో అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాల్సిన అవసరం ఉంది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, డీఎస్పీ జీవన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


# గర్భిణీ స్త్రీలపై ప్రత్యేక శ్రద్ధ తీసు కోవాలి

**కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ,**

**సిబ్బంది విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవు,**

**ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం పెంచేలా సేవలు అందించాలి,**

**నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,**



నాగర్‌కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): 02కలెక్టర్ బాదావత్ సంతోష్, లింగాల మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ, ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల నమ్మకాన్ని పెంపొందించాలని కలెక్టర్ సూచించారు. కేంద్రంలోని వైద్య సదుపాయాలు, రోగులకు అందిస్తున్న సేవలపై వివరంగా ఆరా తీశారు. కమ్యూనిటీ సెంటర్లో విధులు నిర్వహించే సిబ్బంది తమ విధులను సమర్థవంతంగా పని చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు సేవలందించాలని సూచించారు, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తగిన సూచనలు చేశారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్యులు, సిబ్బంది గురించి ఆరా తీసిన కలెక్టర్ అటెండెన్స్ రిజిస్టర్ తనిఖీ చేశారు. ప్రతి రోజు ఎంత మంది పేషంట్లు వస్తున్నారు, స్థానికంగానే కాన్పులు చేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. సాధ్యమైనంత వరకు సాధారణ ప్రసవాలు జరిగేలా కృషి చేయాలని వైద్యులకు సూచించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించేలా అంకిత భావంతో పని చేయాలని హితవు పలికారు. అనంతరం పలువురు రోగులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో నమ్మకం పెరగాలంటే ప్రతి ఉద్యోగి తన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించాలన్నారు. సేవల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తీసుకోవడానికీ సిద్ధంగా ఉన్నామని కలెక్టర్ హెచ్చరించారు. భారీ వర్షాల నేపథ్యంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిత్యం వచ్చే గర్భిణీ స్త్రీలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ప్రసవాలకు దగ్గర తేదీల్లో ఉండే గర్భిణీలను కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ముందుగానే నమోదు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. వైద్య సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పతనం పురిటి గడ్డ నుండే- తెలంగాణ ప్రధాతలు..

**సాగు నీటి సాధకులపైనే సిబిఐ విచారణ నా?**
**రైతులకు నీళ్లు ఇచ్చిందుకు సిబిఐ విచారణ నా..**
**రేవంత్ రెడ్డి ని ప్రజలు నమ్మే పరిస్థితి లేదు..**
**ఆరు గ్యారంటీల ఇవ్వకుండా..**
**కాళేశ్వరం పై తప్పుడు ప్రచారం చేస్తున్నారు**



సిద్దిపేట జిల్లా, సెప్టెంబర్ 2 ( విజన్ ఆంధ్రప్రతినిధి ): సిద్దిపేట జిల్లా కేంద్రంలో గల రంగనాయక సాగర్ కు వచ్చి నేరుగా చూస్తే కనబడుతుందని కప్పి పుచ్చుకుంటున్న రేవంత్.. – రంగనాయక సాగర్ కి వచ్చి చూడు.. – నిన్ను మీ కాంగ్రెసోళ్లను ముంచితేతెలుస్తుంది..కాళేశ్వరం నీల్లా కదా అని.. – రంగనాయక సాగర్ పై 100మీటర్ల బ్యానర్ ప్రదర్శన చేసిన బి ఆర్ ఎస్ నేతలు..– సిద్దిపేట పట్టణం, నంగునూర్, నారాయణ రావు పెట, చిన్నకోడూరు మండల కేంద్రాల్లో ధర్నా, రాస్తా రోకోలు చేసి ఆందోళన చేపట్టిన బి ఆర్ ఎస్ పార్టీ.చిన్న కోడూరు, పాల మాకుల లో సిఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం. మరో ఉద్యమం సిద్దిపేట నుండి ప్రారంభం చేస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వం పతనం సిద్దిపేటనుండేజరుగుతుందని బి ఆర్ ఎస్ నేతలు కాంగ్రెస్ ప్రభుత్వం పై మండి పడ్డారు. కెసిఆర్, హరీష్ రావు లపై సిబిఐ విచారణ కు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు.. సిద్దిపేట జిల్లా కేంద్రం లో పాత బస్టాండ్ వద్ద సిద్దిపేట పట్టణం, సిద్దిపేట రూరల్, అర్బన్ మండలపార్టీ ఆధ్వర్యంలో, చిన్నకోడూరు మండల పార్టీ ఆధ్వర్యంలో చిన్న కోడూరు మండల కేంద్రం లో, నంగునూర్ మండల పార్టీ ఆధ్వర్యంలో పాలమాకుల వద్ద జాతీయ రహదారి పై, నారాయణ రావు పేట మండల పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రం లో ని తెలంగాణ తల్లి చౌరస్తా లో ధర్నా, రాస్తా రోకులు నిర్వహించారు.. చిన్న కోడూరు, నంగునూర్ మండలం పాల మాకుల వద్ద సిఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేశారు.. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం పతనం... పురిటి గడ్డ నుండేనని తెలిపారు.. తెలంగాణ ప్రధాతలు..సాగు నీటి సాధకులపైనే సిబిఐ విచారణ నా అని మండి పడ్డారు... కాళేశ్వరం లో నీల్లు ఉన్నది నిజం కదా.. రంగనాయక సాగర్ లో కాళేశ్వరం జలాలు కదా. రైతులకు నీళ్లు ఇచ్చింది నిజం కాద అని.. ఎందుకు కెసిఆర్ హరీష్ రావు ల పై సిబిఐ విచారణ.. తెలంగాణ తెచ్చినందుక, రైతు లకు నీళ్లు ఇచ్చినందుకా సిబిఐ విచారణ నా ఆవేదన వ్యక్తం చేశారు.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు అమలు కానీ హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చాక హామీలు తుంగలో తొక్కారని, రేవంత్ రెడ్డి ని ప్రజలు నమ్మే పరిస్థితి లేదు.ఆరు గ్యారంటీల ఇవ్వకుండా కాళేశ్వరం పై తప్పుడు ప్రచారం చేస్తూ తప్పుడుకప్పిపుచ్చుకుంటున్న రేవంత్ రెడ్డని అన్నారు. – రంగనాయక సాగర్ పై 100మీటర్ల బ్యానర్ ప్రదర్శన చేసిన బి ఆర్ ఎస్ నేతలు..రంగనాయక సాగర్ కి వచ్చి చూడు.. నిన్ను మీ కాంగ్రెసోళ్లను ముంచితే తెలుస్తుంది..కాళేశ్వరం నీల్లా కదా అని వారు విమర్శించారు... ' ఇది కదా కాళేశ్వరం..ఇదే కదా కాళేశ్వరం ' అనే 100మీటర్ల బ్యానర్ ని రంగనాయక సాగర్ పై ప్రదర్శించారు.. అటు చూడు ఇటు చూడు కాళేశ్వరం జలాలు చూడు రేవంత్ రెడ్డి అంటూ నినాదాలు ఇచ్చారు.. రిజర్వాయర్ పై పైకి ఎత్తి, నీటి వద్ద బ్యానర్ ను ప్రదర్శన చేసారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్సీ ఫారూక్ హుస్సేన్, రాష్ట్ర పార్టీ కార్యదర్శి రాధాకృష్ణ శర్మ, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, మాజీ సూడా చైర్మన్ రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు భూపేష్, మోహన్ లాల్, ఎల్లారెడ్డి, మొహన్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభాకర్ వర్మ, మాజీ ఎంపీపీ లు కురా మాణిక్య రెడ్డి, చందర్ రావు, జాప శ్రీకాంత్ రెడ్డి, బాల మల్లు, పట్టణ అధ్యక్షులు కొండం సంపత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు మచ్చ వేణుగోపాల్ రెడ్డి, పాల సాయి రాం, సారయ్య, సోమిరెడ్డి, వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, కొండం రవీందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కాముని శ్రీనివాస్, లింగం గౌడ్, కొనయ్య గారి ఎల్లయ్య, యాదయ్య, యాదగిరి, ప్యాక్స్ చైర్మన్లు కోల రమేష్, కనకరాజు, సదానందం, చింతల శ్రీనివాస్, సీనియర్ నాయకులు వేముల వెంకట్ రెడ్డి, దువ్వాల మల్లయ్య, కమల్ షరీఫ్, భూం రెడ్డి, మెడికాయల వెంకటేశం, శ్రీహరి యాదవ్, మట్టే బాల్ రెడ్డి, బాలకృష్ణ రెడ్డి, ఇట్ట బోయిన శ్రీనివాస్, జంగిటి శ్రీనివాస్ చంద్రకాంత్, మాజీ వైస్ ఎంపీపీ లు అల్లం ఎల్లం, కిసర పాపయ్య, సంతోష్ వేణు, వేణు చక్రవర్తి, ఉమేష్, ఆంజనేయులు, హంసకేతన్ రెడ్డి, యువజన, విద్యార్థి విభాగం అధ్యక్షులు, నాయకులు, మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు..

# లయన్స్ క్లబ్ ములుగు ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు

**- గెలుపొందిన వారికి మెమొంటోల బహుకరణ**



ములుగు సెప్టెంబర్ 02 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ములుగు బాలుర హైస్కూల్, జడ్పీ బాలుర హైస్కూల్, జడ్పీ బాలికల హై స్కూల్ విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ అంశంపై వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఒక్కొక్క పాఠశాల నుండి గెలుపొందిన ముగ్గురు విద్యార్థినీ విద్యార్థులను ఎంపిక చేసి ప్రథమ,, ద్వితీయ,తృతీయ మొమెంటోలతో పాటు ప్రశంసాపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమానికి జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పుష్ప హాజరై విద్యార్థినీ విద్యార్థులకు ప్రశంసా పత్రాలు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పర్యావరణ పరిరక్షణ అంటే మన చుట్టూ ఉండే పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, మన ఇండ్లలో చెట్లను నాటుకోవాలని,ప్లాస్టిక్ ను వాడకూడదని , పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ అవగాహన కోసం లయన్స్‌క్లబ్ వారు మంచి కార్యక్రమం చేశారని అభినందించారు. ఈ కార్యక్రమంలో ములుగు లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి చుంచు రమేష్, దొంతిరెడ్డి బలరాం రెడ్డి, సానికొమ్మ రవీందర్ రెడ్డి, కొండి రవీందర్, జగన్,లయన్ ఉదయ్‌ల తో పాటు పాఠశాలల ఉపాధ్యాయునీ,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వర్ణగిరి గణపయ్య.. మమ్మేల రావయ్య..

**స్వర్ణ గిరి గణపతి వద్ద ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పూజలు..**
**గణపయ్య సమాజానికి శాంతిని అందించాలి: ఎమ్మెల్యే**
**ఘన స్వాగతం పలికిన నిర్వాహకులు**



రంగారెడ్డి బ్యూరో, సెప్టెంబర్02(విజన్ ఆంధ్ర): స్వర్ణ గిరి గణపయ్య.. మమ్మేల రావయ్య.. అంటూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ భక్తితో స్వామిని కొలిచారు.. స్థానిక వెంకటేశ్వర థియేటర్ కాంపౌండ్ లో ఏర్పాటుచేసిన స్వర్ణ గిరి గణపయ్యను మంగళవారం ఆయన సందర్శించారు. షాద్ నగర్ పట్టణంలోనే నెంబర్ వన్ గా, సర్వాంగ సుందరంగా ఈ గణేష్ మండపాన్ని తయారు చేశారు. చూడ చక్కని విగ్రహాన్ని నిర్వాహకులు ప్రతిష్టించాలి.ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నవరాత్రుల ఉత్సవాలు ప్రజలలో శాంతిని నిలిపి వారికి సకల కోరికలు తీర్చాలని ఆకాంక్షించారు. షాద్ నగర్ లో గతంలో ఎప్పుడూ లేని విధంగా అత్యద్భుతంగా ఇక్కడ వినాయకుడిని ప్రతిష్టించారని అభినందించారు.స్థల యజమాని బెజవాడ వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అగ్గనూరు విశ్వం, కాంగ్రెస్ నాయకులు కృష్ణారెడ్డి, చెంది తిరుపతి రెడ్డి, వివేకానంద సేవ సమితి నిర్వాహకులు సాయి వెంకట్ రెడ్డి, యువజన సంఘం సభ్యులు షేక్ రోషన్, యశ్వంత్, వంశీ, శివ, చరణ్ గౌడ్, శశాంక్, సందీప్, మనోజ్, సందీప్ యాదవ్, శరత్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా సరఫరా మీద బిఆర్ఎస్, బీజేపీ తప్పుడు ప్రచారం,ఆరోపణలు మానుకోవాలి

**జిల్లా కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్.**



ములుగు సెప్టెంబర్ 02 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): మంగళవారం నాడు జిల్లా కేంద్రంలో సీతక్క ఆదేశాలతో పైడాకుల అశోక్ సూచన మేరకు ములుగు మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జిల్లా నాయకుల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కిసాన్ సెల్ ములుగు జిల్లా అధ్యక్షుడు " గొల్లపల్లిరాజేందర్ గౌడ్ " పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో యూరియా కొరత ఉందని, రైతులు ఇబ్బంది పడుతున్నారని, బి ఆర్ ఎస్, బీజేపీ తప్పుడు ప్రచారం చేస్తుంది. కనీస సమాచారం, అవగాహన లేకుండా మతి భ్రమించి మాట్లాడుతున్నారని, అసలు యూరియా సరఫరా చేయాల్సింది కేంద్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో కావాలనే యూరియా మీద తప్పుడు సమాచారం ఇచ్చి ఆందోళకు గురి చేశారన్నారు. జిల్లాకి గత ఆగస్టు నెల సంవత్సరం 10 వేల మెట్రిక్ టన్నులు యూరియా ఇవ్వగా ఈ సంవత్సరం ఆగస్టు నెల వరకు సుమారు 11 వేల మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందని ఇంకా రావలసింది ఉందని మంత్రి సీతక్క అన్ని జిల్లాల కంటే ఎక్కువగా ములుగు జిల్లాకి ఎక్కువ యూరియా తీసుకువచ్చిందని రైతులు ఎవ్వరు కూడా బి ఆర్ ఎస్, బీజేపీ మాటలు నమ్మి ఆందోళన చెంద వద్దని ప్రతి రైతుకు యూరియా అందిస్తామని చెప్పారు . కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన అంటేనే రైతుల శ్రేయస్సు కోరే పార్టీ రైతుల కోసం 2 లక్షల రుణ మాఫీ,సన్న వడ్లకు 500 బోనస్,సబ్సిడీ లో రైతులకు పనిముట్లను అందించడానికి సిద్ధంగా ఉందని ఇలా రైతుల కోసం పాటు పడుతున్న ప్రభుత్వాన్ని చూసి ఓర్వలేక కొన్ని పార్టీలు తప్పుడు ప్రచారం,ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుతున్నారని,మీ నీచ రాజకీయాల కోసం అనవసరంగా రైతులను వాడుకుంటున్నారని వారికి పుట్టగతులుండవని అన్నారు. ఈ సమావేశములో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ ,జిల్లా నాయకులు కార్యకర్తలు,సీనియర్ నాయకులు, యూత్ నాయకులు,మహిళ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు,చైర్మన్లు, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# గోవుల సంరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

**హిందూ ఉత్సవ కమిటీ నాయకులు**




జన్నారం, సెప్టెంబర్ 02 (విజన్ అంధ్ర) : గోవుల సంరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని జన్నారం మండల హిందూ ఉత్సవ కమిటీ నాయ కులు అన్నారు. మండలకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం సమీపంలో మండల ఆర్యవైశ్య, వర్తక సం ఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా గణపతి మండపం వద్ద మంగళవారంరోజున హిందూ ఉత్స వ కమిటీ ఆధ్వర్యంలో గోపూజ కార్యక్రమాన్ని ని ర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు గుండి సత్తయ్య శర్మ గోమాతకు ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం హిందూ ఉత్సవ సమితి నా యకులు మాట్లాడుతూ గోమాతను పూజించడం మన హిందూ ధర్మం అని గోమాతను భక్తి శ్రద్ధలతో పూజిస్తే ముక్కోటి దేవతలను పూజించిన పుణ్యం వస్తుందని అన్నారు.అదే విధంగా గోవులను రక్షిం చడం హిందువుల బాధ్యతగా భావించాలని అ న్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సం ఘం (పోనకల్ మాజీ సర్పంచ్) జక్కు భూమేష్, వర్తక సంఘం అధ్యక్షులు వొజ్జల వామన్, హిందూ ఉత్సవ కమిటీ అధ్యక్షులు అత్తె రఘు, ప్రధాన కా ర్యదర్శి ఒడిపెల్లి రాజేష్, హిందూ వాహిని జిల్లా స హ సంయోజన్ దండేవేణి శ్రీధర్, బిజెపి మండల అధ్యక్షులు మధుసూదన్ రావు, కొంతం శంకర య్య, గోలి చందు, రమేష్ గౌడ్, శ్రీరాముల గంగాధ ర్,జలపతి, ప్రణయ్, గంగారెడ్డి, ఎంబడి సత్యం, దే వేందర్, నరేష్, పవన్ , మనీష్, కృష్ణ, కమిటీ సభ్యు లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలకు ఆద్యుడు డాక్టర్ వైయస్సార్

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**
**షాద్ నగర్ లో వైయస్సార్ కు ఘన నివాళులు**
**కాంగ్రెస్ నేత ఇబ్రహీం ఆధ్వర్యంలో వైయస్సార్ విగ్రహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు**



రంగారెడ్డి బ్యూరో, సెప్టెంబర్02(విజన్ ఆంధ్ర): సంక్షేమ పథకాలకు ఆద్యుడిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి, ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని, ప్రజాసేవకు అంకితమైన వైఎస్ఆర్ స్ఫూర్తి కి వందనమని షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. మంగళవారం దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్సార్ 16వ వర్ధంతి పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండీ ఇబ్రహీం, పట్టణ అధ్యక్షులు చెన్నయ్య ఆధ్వర్యంలో పట్టణ ముఖ్య కూడలిలోని వైఎస్ఆర్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ... వైస్సార్ అందించిన సేవలు నేటికీ ప్రజల స్మృతిలో నిలిచి ఉన్నాయి. ముఖ్యంగా రైతులకు, పేదలకు, విద్యార్థులకు ఆయన అందించిన సేవలు అమోఘమని అన్నారు.?వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయగానే రైతులకు ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రారంభించారని, ఇది ఆనాటి రైతాంగానికి ఎంతో ఉపశమనం కలిగించిందన్నారు. అంతేకాకుండా, వ్యవసాయ రుణాలను మాఫీ చేసి, లక్షలాది మంది రైతులపై ఉన్న ఆర్థిక భారాన్ని తగ్గించారన్నారు. ?పేదల ఆరోగ్యం కోసం రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి ఈ పథకం ద్వారా, పేదలు కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచితంగా చికిత్స పొందే అవకాశం లభించిందన్నారు. ఇది ఎందరో నిరుపేద కుటుంబాలకు ప్రాణదాతగా నిలిచిందని ఆయన కొనియాడారు. ?ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ద్వారా పేద విద్యార్థులు ఇంజనీరింగ్, మెడికల్ లాంటి ఉన్నత విద్యను అభ్యసించే అవకాశం కల్పించి వేలాది మంది విద్యార్థులు తమ కలలను సాకారం చేసుకునే విధంగా వైస్సార్ కృషి చేశారన్నారు. ఇందిరమ్మ పథకం కింద లక్షలాది మంది నిరుపేదలకు ఇళ్లను నిర్మించి ఇచ్చి, వారికి సొంత గూడు కల్పించారని ఆయన గుర్తు చేశారు. ఒక నాయకుడిగా కాకుండా, ప్రజల మనిషిగా, వారి గుండెల్లో మహానేతగా నిలిచిపోయారని. వైఎస్సార్ అందించిన సేవలు, ఆయన స్ఫూర్తి తరతరాలకు ఆదర్శనీయమన్నారు. వైస్సార్ స్ఫూర్తి తో నేడు ముఖ్యమంత్రి సహితం ప్రజలు మెచ్చిన పాలన అదజేస్తున్నారని, అతి కొద్దీ కాలంలోనే సీఎం రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజల మన్ననలు పొదుతున్నారని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా గత పాలకులు పోరాడి సాధించుకున్న తెలంగాణ ను అప్పులా కుప్పగా మార్చి, రాష్టాన్ని పూర్తిగా దోచుకున్నారని మాజీ సీఎం కెసిఆర్ పాలనను ఆయన ఎండగట్టారు. కెసిఆర్ ముద్దుల కూతురే నేడు వారి పార్టీ చేసిన తప్పులను ఎండగడుతూ ప్రజలకు తెలియజేస్తున్నారని, ప్రజలు బీఆర్ఎస్ మోసాన్ని గమనించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ విశ్వం, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, చెంది తిరుపతి రెడ్డి, రఘు, దంగు శ్రీను, కరుణాకర్ ఉన్నారు.




శేరిలింగంపల్లి సెప్టెంబర్ 2 (విజన్ ఆంధ్ర): కొండాపూర్ డివిజన్, కొత్తగూడ గ్రామంలో గణేష్ ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు సభ్యుల వినాయక పూజ కార్యక్రమంలో పాల్గొన్న కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్

# సామాజిక ఆరోగ్య కేంద్రమును సందర్శించిన జిల్లా ఆరోగ్య సూపరిండెంట్



ముధోల్, సెప్టెంబర్ 2,( విజన్ ఆంధ్ర): ముధోల్ మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రమును నిర్మల్ జిల్లా ఆరోగ్య సూపరిండెంట్ సుధాకర్ సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నిర్మల్ జిల్లా కలెక్టర్,ఆరోగ్య కమిషనర్ ఆదేశాల మేరకు ఆసుపత్రిని సంర్శించానని అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల ప్రభావం వలన పాత ఆసుపత్రి భవనంతో పాటు సామాగ్రి దెబ్బతిందని పేర్కొన్నారు. ప్రస్తుత సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఐదుగురు డాక్టర్స్, స్టాఫ్ నర్స్ లు, స్టాఫ్ పూర్తి స్థాయిలో ఉన్నారని పేర్కొన్నారు. రోజువారీగా ఔట్ పేషెంట్ 400 మంది వస్తున్నారన్నారు.డెంగ్యూ కేసులు జిల్లాలో ఇప్పటి వరకు 20 నమోదు అయ్యాయని, అందులో ముధోల్ ఒకటి నమోదైందని అన్నారు. ఎప్పటికప్పుడు కేసుల వివరాలను కలెక్టర్, కమిషనర్ కు అందజేస్తున్నామన్నారు. 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి నిధులు మంజూరు కాకపోవడంతో కాంట్రాక్టర్ పనులు నెమ్మదిగా చేస్తున్నారన్నారు. ఈ విషయం ఆసుపత్రి సూపరిండెంట్ జాధవ్ అనిల్ ముధోల్ శాశన సభ్యులకు తెలియజేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రథోత్సవం సందర్భంగా అన్ని ఏర్పాట్లు పూర్తి : ఈవో పెంచల కిషోర్



కాణిపాకం, సెప్టెంబర్ 02 (విజన్ఆంధ్ర) : స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం కాణిపాకం శ్రీ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల భాగంగా రేపు రథోత్సవం సందర్భంగా విస్తృత ఏర్పాట్లు నిర్వహించడం జరుగుతుంది, ఆలయంలో విదేశీ పుష్పాలతో అలంకరణలు, రథం తిరుగు ప్రదేశాల్లో దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్, కాణిపాకం ఎస్సై, ఐరాల ఎంపీడీవో, కాణిపాకం గ్రామ పురవీధుల్లో తిరిగి పరిశీలించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఈ.ఈ వెంకటనారాయణ, ఇంజనీరింగ్ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటిని త్వరగా నిర్మించుకునేలా అవగాహన కల్పించాలి

## నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్





నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర) సెప్టెంబర్02: ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరగా, నాణ్యతతో, ప్రభుత్వం రూపొందించిన నమూనాతో నిర్మించుకునేలా, ఇందిరమ్మ నమూనా ఇంటి నిర్మాణాన్ని సందర్శింపజేసి అవగాహన కల్పించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా, అచ్చంపేట నియోజకవర్గంలోని లింగాల మండల కేంద్రంలో జరుగుతున్న ఇందిరమ్మ నమూనా ఇళ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నిర్మాణానికి సంబంధించిన పూర్తి వివరాలను అధికారుల నుంచి తెలుసుకున్నారు. ప్రతి ఇల్లు ఎన్ని చదరపు అడుగుల్లో నిర్మాణం జరుగుతోందో, ఒక ఇల్లు పూర్తి చేయడానికి సగటున ఎన్ని రోజులు పడుతుందో అనేవి కలెక్టర్ ఆరా తీశారు. కలెక్టర్ మాట్లాడుతూ నమూనా ఇల్లు మండలంలోని అన్ని లబ్ధిదారులు చూసేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. తద్వారా లబ్ధిదారులు ప్రభుత్వ ప్రమాణాల ప్రకారం ఇల్లు ఎలా ఉండాలో తెలుసుకొని నిర్మాణంలో నాణ్యతను నిర్ధారించుకోవచ్చని ఆయన అన్నారు. మండల వ్యాప్తంగా జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, పనుల నాణ్యతపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి లబ్ధిదారు సమయానికి తన ఇల్లు అందుకునేలా సంబంధిత విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట మండల తహసిల్దార్ పండు నాయక్, ఎంపీడీవో ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

# రిమ్స్ ప్రభుత్వ వైద్యశాలలో కాంటాక్ట్ పద్ధతిన పనిచేసేందుకు...

**స్పెషలిస్ట్ డాక్టర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం**

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 02, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ రిమ్స్ ప్రభుత్వ వైద్య కళాశాల లో వివిధ విభాగములలో గల స్పెషలిస్ట్ డాక్టర్ పోస్ట్ లను భర్తీ చేయుటకు డైరెక్టర్ అఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం జరిగింది. దానికి అనుగుణంగా జిల్లా కలెక్టర్, ఆదిలాబాద్ జిల్లా అనుమతి తో రిమ్స్ ప్రభుత్వ వైద్య కలాశాల లో వివిధ విభాగము లలో గల స్పెషలిస్ట్ డాక్టర్ పోస్టులను గౌరవ వేతనం తో కాంట్రాక్టు ప్రాతిపదికన భర్తీ చేయుటకు అర్హులైన వైద్యుల నుండి అసిస్టెంట్ ప్రొఫెసర్లు, సీనియర్ రెసిడెంట్, సివిల్ అసిస్టెంట్ సర్జన్స్ సి.ఎం.ఓ, మరియు సివిల్ అసిస్టెంట్ సర్జన్ – ఆర్.ఎం.ఓ పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానించడమైనది. పైన తెలిపిన పోస్టులకు వయస్సు, విద్య అర్హతలు ( MBBS, MD, MS / DNB) ఇతర పూర్తి వివరాలకు rimsadilabad.org & adilabad. telangana. gov.in వెబ్ సైట్ లో పొందుపరచబడి ఉన్నవి. కావున అర్హులైన వైద్య అభ్యర్థులు తేదీ 08.09.2025 ( సోమవారము) రోజు ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 04:00 గంటల వరకు డైరెక్టర్ రిమ్స్ ఆదిలాబాద్ కార్యాలయము రిమ్స్ మెడికల్ కళాశాల యందు వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహించబడును. కావున అర్హత గల వైద్య అభ్యర్థులు తమ ఒరిజినల్ ధ్రువపత్రాలతో హాజరు కావలసిందిగా కోరడమైనది అని .. ఆదిలాబాద్ రిమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్. జైసింగ్ తెలిపారు.

## వైయస్సార్ సేవలు చిరస్మరణీయం....
### కాంగ్రెస్ పార్టీ నాయకుడు బెజ్జంకి అనిల్ కుమార్



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 02, (విజన్ ఆంధ్ర) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి దివంగత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అందించిన సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ పార్టీ నాయకుడు బెజ్జంకి అనిల్ కుమార్ అన్నారు. వైయస్సార్ 16వ వర్ధంతి పురస్కరించుకొని మంగళవారం కడప జిల్లాలోని ఇడుపుల పాయలోని వైయస్సార్ సమాధి వద్ద కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల, మాజీ ఎమ్మెల్యే వైయస్ విజయమ్మ లతో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయలేనటువంటి సంక్షేమ అభివృద్ధి పథకాలను అమలు చేసిన వైయస్సార్ ప్రజల గుండెల్లో చెరగని ముద్రవేశా రన్నారు. రైతులకు ఉచిత విద్యుత్తును అందించడంతోపాటు, జలయజ్ఞం ద్వారా అనేక ప్రాజెక్టులను నిర్మించిన ఘనత ఆయనకే సొంతమన్నారు. ఆరోగ్యశ్రీ పథకంతో ఎంతోమంది పేద ప్రజల ప్రాణాలను కాపాడిన దేవుడని కొనియాడారు. అదిలాబాద్ జిల్లా విషయానికొస్తే రిమ్స్ ఆస్పత్రి, మత్తడి వాగు ప్రాజెక్టు వైయస్సార్ పుణ్యమేనని తెలిపారు. చివరి తుది శ్వాస వరకు పేదల కోసమే పనిచేసిన అపర భగీరథుడు డాక్టర్ వైయస్సార్ అని కొనియాడారు.

## కాళేశ్వరంపై సిబిఐ విచారణ..

**కోటి ఎకరాలకు నీళ్లు ఇచ్చినందుకా ?**
**గోదావరి జలాలను ఆంధ్రకు తరలించేందుకు**
**బాబు మోడీ లతో కలిసి రేవంత్ రెడ్డి కుట్ర....**
**బీడు భూములను సస్యశ్యామలం**
**చేసిన ఘనత కేసీఆర్ దే...**
**రైతులకు సకాలంలో యూరియా అందించాలి..**
**“బడే నాగజ్యోతి”. .... మాజీ జెడ్పి చైర్మన్ ,**
**ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్.**





ములుగు సెప్టెంబర్ 02 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): మంగళవారం బిఆర్ఎస్ నాయకులతో కలిసి “నాగజ్యోతి” పోస్ట్ ఆఫీస్ నుంచి ర్యాలీగా వెళ్లి జాతీయ రహదారిపై పెద్ద ఎత్తున ధర్నా రాస్తారోకో చేసి ఆమె మాట్లాడుతూ కాళేశ్వరం విచారణ పేరుతో తెలంగాణ అస్తిత్వంపై చంద్ర బాబు మోడీలతో కలిసి రేవంత్ రెడ్డి భారీ కుట్ర పన్నుతున్నారని ,తెలంగాణ వరప్రదాయని కాళేశ్వరం ప్రాజెక్టుగా మూసేసి మన గోదావరి జలాలను ఆంధ్రకు తరలించే కుట్రలు చేస్తున్నారని,కాళేశ్వరం విచారణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం సిబిఐకి అప్పగించడం అంటే ప్రాజెక్టును పూర్తిగా ఎండబెట్టడమే అన్నారు. కాళేశ్వరం పేరుతో కాంగ్రెస్ కుట్రలు చేయడం తెలంగాణ సమాజాన్ని మోసం చేసినట్లు లేనని ఆమె పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు గుండెకాయని అలాంటి ప్రాజెక్టును కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. గతంలో ఎస్ ఎల్ బి సి టన్నెల్ కుప్పకూలినప్పుడు, సుంకిసాలులో సైడ్ వాల్ కూలితే, కేంద్ర ప్రభుత్వం కనీసం స్పందించలేదని బడే నాగజ్యోతి గుర్తు చేశారు. పదేండ్ల ప్రగతి ప్రస్థానంలో రెండేళ్లుగా ప్రధాన ప్రతిపక్షంగా తెలంగాణ ఏకైక గొంతులో నిలుస్తున్న కేసీఆర్ బిఆర్ఎస్ పార్టీని అణిచివేసే కుట్రలు తెలంగాణ సమాజం తిప్పి కొట్టాలన్నారు. జిల్లాల్లో రైతులకు సకాలంలో యూరియా అందించాలని, రైతులు ఇబ్బంది పడుతున్న కూడా నియోజకవర్గ ఎమ్మెల్యే, మంత్రి సీతక్క పట్టించుకోవడంలేదని ఆమె ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందనీ , దీనికి ప్రధాన కారణం సమ్మర్ లో వచ్చే యూరియా రాష్ట్ర ప్రభుత్వం సప్లై చేసుకోకపోగా ఇప్పుడు ఇబ్బందులు ఏర్పడ్డాయని దీనికి ప్రభుత్వం బాధ్యత వహించాలని అన్నారు.

రైతులను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని గ్రామాలలో నిలదీయాలని ఆమె పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి, వేములపల్లి బిక్షపతి, పోరిక విజయరామ్ నాయక్, పోమా నాయక్, భూక్య మురళి, కోగిల మహేష్, ఆకుతోట చంద్రమౌళి, గొర్రె సమ్మయ్య, గరిగే రఘు, బైకాని సాగర్, గండి కుమార్, కవ్వంపల్లి బాబు, దాసరి రమేష్, మెరుగు సంతోష్, మసిపెద్ది సత్యనారాయణ రావు, భూక్య అమర్ సింగ్, మూదం సాగర్, వాంకుడోత్ రాందాసు, దూడబోయిన శ్రీనివాస్, ఇరుప విజయ, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## విద్యార్థిని విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**సోషల్ మీడియా వేదికగా వ్యక్తిగత సమాచారం పంచుకోవద్దు.**
**విద్యార్థులు ర్యాగింగ్, గంజాయి వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి.**
**కళాశాల యాజమాన్యం విద్యార్థుల నడవడికను గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలి.**
**విద్యార్థులు సీనియర్స్-జూనియర్స్ అనే తేడాలు లేకుండా స్నేహపూర్వకంగా చదువు కొనసాగించాలి.**
**జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపిఎస్.**



విజన్ ఆంధ్ర రాజన్న సిరిసిల్ల (ఆర్ సి) సెప్టెంబర్ 2: మంగళవారం రోజున పట్టణ పరిధిలోని కల్యాణ లక్ష్మీ ఫంక్షన్ హాల్లో వికాస్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన విద్యార్థులకు స్వాగతం చెప్పే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నా జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఈసందర్భంగా ఎస్పీ మహేష్ బిగితే మాట్లాడుతూ... సైబర్ నేరాల బారిన పడుతున్న వారిలో యువత ఎక్కువ సంఖ్యలో ఉన్నారని,చారవణిలో ఆకట్టుకునే ప్రకటనలు చూసి అత్యాశకు పోయి సైబర్ మోసగాల్లో వలలో చిక్కుకోవద్దన్నారు. విద్యార్థులలో సైబర్ నెరలపై చైతన్యం తీసుకరవలనే ఉద్దేశ్యంతో జిల్లాలోని విద్యాసంస్థలలో సైబర్ వారియర్ల చేత అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థినులు సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలియను వ్యక్తులతో వ్యక్తిగత సమాచారం పంచుకోవద్దని తెలిపారు. సైబర్ నేరానికి గురైనప్పుడు వెంటనే 1930 కి కాల్ చేసి పిర్యాదు చేయాలని భయపడవద్దని తెలిపారు. విద్యార్థులకు లోన్ యాప్స్, షేర్ మార్కెట్, ఏపీకే ఫైల్స్, కొరియర్ ,క్రెడిట్ కార్డ్,మ్యాట్రి మోని,లాటరీ గిఫ్ట్,మల్టీ లెవల్ మార్కెటింగ్ ,క్రిప్టో కరెన్సీ, డిజిటల్ అరెస్ట్, లాటరీ ఫ్రాడ్, గిఫ్ట్ ఫ్రాడ్ సోషల్ మీడియా తదితర మోసలపై విద్యార్థులకు జిల్లా సైబర్ సెల్ టీమ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. కళాశాలల్లో యాంటీ ర్యాగింగ్ కమిటీలు ఏర్పాటు చేసి ర్యాగింగ్ తొలి దశలోనే కట్టడి చేయాలని,ర్యాగింగ్ కి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కళాశాల యాజమాన్యం ఎప్పటికప్పుడు విద్యార్థుల నడవడికను గకనిస్తూ ఉండాలని తెలిపారు.కళాశాల ఆవరణలో సీనియర్స్-జూనియర్స్ అనే తేడాలు లేకుండా స్నేహపూర్వకంగా చదువు కొనసాగించాలని ర్యాగింగ్ కు దూరంగా ఉంటూ భవిష్యత్తులో ఉన్నత స్థానంలో స్థిరపడి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ మహేష్ బి గితే పిలుపునిచ్చారు. విద్యార్థులు గంజాయి, డ్రగ్స్ వంటి మత్తుపదార్థాల లకు అలవాటుపడి భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని,గంజాయి రహిత జిల్లాగా మర్చడంలో విద్యార్థులు కూడా భాగస్వామ్యం కావాలని,గంజాయి లాంటి మత్తుపదార్థాలకు సంబంధించిన సమాచారాన్ని పోలీస్ వారికి అందివ్వాలని తెలిపారు. విద్యార్థులు చేడు వ్యసనాలకు దూరంగా ఉంటూ తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టుకుని,కష్టపడి చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని సూచించారు. ఈకార్యక్రమంలో డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ కృష్ణ, సైబర్ సెల్ ఆర్.ఎస్.ఐ జునైద్, కళశాల ప్రిన్సిపాల్ జగన్, కళశాల యాజమాన్యం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలోపట్టించుకోని చిన్నకోడూరు పోలీసులు అధికారిపై చర్యలు తీసుకోండి
### సిటిజెన్ రైట్స్ కౌన్సిల్ చైర్మన్ గుండ్ల శివచంద్రం




సిద్దిపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 2 (విజన్ ఆంధ్ర): నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్న చిన్నకోడూరు ఎస్సై పై చర్యలు తీసుకోవాలని సిటిజెన్ రైట్స్ కౌన్సిల్ చైర్మన్ గుండ్ల శివ చంద్రం, బాధితుడు తిరుపతి రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వారు మాట్లాడుతూ. చిన్నకోడూరు మండలం మాచపూర్ గ్రామానికి చెందిన బొబ్బల తిరుపతి రెడ్డి ఏలేటి రాజిరెడ్డి కి మధ్య భూ వివాదం సిద్దిపేట కోర్టు లో నడుస్తుంది. ఈ క్రమంలో బొబ్బల తిరుపతి రెడ్డికి కి అనుకూలంగా కోర్టు తీర్పు ఇచ్చిందని. అయిన రాజిరెడ్డిస్థలాన్నిఆక్రమించుకోవడానికిప్రయత్నంచేస్తున్నాడన్నాడని తెలిపారు. ఈ విషయం పై చిన్నకోడుర్ పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. కోర్టు జడ్జిమెంట్ చూపెట్టిన లెక్కచేయడం లేదని అన్నారు. ఫిర్యాదు చేసినట్టు కనీసం రసీదు ఇవ్వమన్నా... ఎంక్వయిరీ చేశాక ఇస్తామని ఇస్తామున్నట్టు మాట్లాడుతూనానరని ఆరోపించారు. కోర్టు ఆర్డర్ లెక్కచేయకుండా.. సివిల్ కేసులో తల దూర్చుతు చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న చిన్నకోడూరుఎస్సై పై జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయం పై డీజీపీ కికూడా ఫిర్యాదు చేయానున్నట్టు తెలిపారు. సమావేశం లో సీఆర్ సీ సభ్యులు తుమ్మ రాజు,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వెలిజర్ల గ్రామం ముస్లింల ఔదార్యం..


**పోచమ్మ గుడి నిర్మాణానికి వారి పట్టా భూముల్లో అనుమతి**
**స్థలాన్ని దానం చేయాలని అడిగిన గ్రామస్తులు**
**సామరస్యంగా అంగీకరించిన ముస్లిం సోదరులు**
**హిందూ ముస్లింల ఐక్యత చాటిన వెలిజర్ల గ్రామస్తులు**
**మొదటి విరాళం ఇచ్చిన కావాలి బాల నరసింహ, తుప్పరి మల్లయ్య**



గ్రామంలో పోచమ్మ గుడి పునర్నిర్మాణ చేపట్టాలని గ్రామస్తులు గ్రామస్తులు ఓ కమిటీని నియమించుకొని పోచమ్మ గుడి పునర్నిర్మాణం నిర్మాణం చేయాలని నిర్ణయించుకున్నారు. అయితే నిర్మాణ స్థలం ముస్లింలదని,సర్వే నెంబర్ 340 వెలిజర్ల 2 లో స్థలంలో గతంలో కూడా పోచమ్మ గుడి నిర్మాణం చేసి ఉన్నందున, గ్రామస్తులందరూ ముస్లిం నేతలతో సామరస్యంగా చర్చలు జరిపి, స్థలాన్ని దానమియాలని గ్రామస్తులందరూ కోరగా,ఆ భూమికి పట్టాదారుడుగా ఉన్న మహమ్మద్ బాబు మియా హాఫీజ్ పట్టాదారుడుగా ఉన్నారు, ఆయన చట్టబద్ధ వారసులైన మహమ్మద్ జాంగిర్ నేతృత్వంలో ముస్లిం సోదరులందరూ పోచమ్మ గుడికి నిర్మాణానికి కావలసిన స్థలాన్ని దానం చేసి ఔదార్యాన్ని చాటుకున్నారు, హిందూ ముస్లింల వెల్జర్ల గ్రామస్తులు ఐక్యతను చాటుకుని ఆదర్శంగా నిలిచారు, స్థల పరిశీలన అనంతరం హిందూ ముస్లిం నాయకులందరూ తేనీటి విందులో పాల్గొని , ఒకరికొనరు ఖరచలనాలు చేసుకున్నారు, అనంతరం గుడి నిర్మాణానికి మొదటి విరాళంగా కావాలి బాల నరసింహులు 11000/- రూపాయలు కమిటీకి అందజేయగా,అనంతరం కమిటీ ఉపాధ్యక్షులు తుప్పరి మల్లయ్య 5,100/- రూపాయల విరాళాన్ని కమిటీ అందజేసి గుడి నిర్మాణ కార్యక్రమానికి ముందడుగు వేశారు. ఈ కార్యక్రమంలో పోచమ్మ గుడి పునర్నిర్మాణ కమిటీ అధ్యక్షులు కావలి నర్సింలు , ఉపాధ్యక్షులు తుప్పరి మల్లయ్య, ప్రధాన కార్యదర్శి దొడ్డి రవీందర్, కార్యదర్శి బైండ్ల మల్లేష్, కోశాధికారి జాంగారి జంగయ్య, కార్యవర్గ సభ్యులు దొడ్డి రాందాస్, కావాలి యాదయ్య (బిజెపి), దొడ్డి శ్రీనివాస్ అడ్వకేట్ , కావాలి నర్సింలు (కెవిఎం), తుప్పరి యాదయ్య, కావాలి బాల్ నర్సింలు, కావాలి లక్ష్మయ్య, తుప్పరి శేఖర్, దొడ్డి జంగయ్య, తుప్పరి యాదయ్య ,తుప్పరి కుమార్(టీ కె ర్), జాంగారి రవి, దొడ్డి విక్రమ్, కావలి మహేష్, వొట్టేల బాలరాజ్ లివెలిజర్ల గ్రామ ముస్లిం నాయకులు, మహమ్మద్ రంజాన్, మహమ్మద్ ఇమామ్, , మహమ్మద్ ఖాజా మొయినుద్దీన్, మహమ్మద్ మోహిన్, మహమ్మద్ జహంగీర్, మహమ్మద్ హబీబ్, మహమ్మద్ మక్బూల్, మహమ్మద్ అన్వర్, షేక్ సాదక్, తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకులను పూజిద్దాం
### పర్యావరణంను పరిరక్షిద్దాం

**శేరిలింగంపల్లి నియోజకవర్గ సమస్త ప్రజలకు**
**వినాయక చవితి పర్వదినం శుభాకాంక్షలు**
**PAC చైర్మన్ ఆరెకపూడి గాంధీ**



శేరిలింగంపల్లి. సెప్టెంబర్ 2: ( విజన్ ఆంధ్ర): ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని జయశంకర్ నగర్ కాలనీలో వినాయక చవితి పర్వదినంను పురస్కరించుకుని వినాయక మండపం వద్ద నిర్వహించిన పూజ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన పీఏసీ చైర్మన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ జీవితంలో ఎదురయ్యే విఘ్నాలు తొలగించి విజయాలను దరిచేర్చేవాడు వినాయకుడు. అని అందుకే ఆయన్ను విఘ్నేశ్వరుడు అంటారు అని ఎంతోమంది దేవుళ్లు ఉన్నప్పటికీ మొదట పూజలు అందుకునేది ఆయనే కాబట్టి ఆదిదేవుడుగా కొలుస్తారు అని ఏనుగు తల, మనిషి శరీరం కలిగి ఉండి ఒకే దంతం కలిగి ఉండ టం చేత ఏకదంతుడుగా కీర్తించబడుతున్నాడు అని దేవగణాలకు అధిపతి కాబట్టి గణపతిగా పూజలు అందుకుంటున్నాడు అని సకల లోకాల సర్వ జనులకు శుభాలు కలిగించే ఆ బొజ్జ గణపయ్య పండుగ వినాయక చవితిని అందరూ ఘనంగా జరుపుకుంటారు. అని తెలియజేసారు. పండుగ ను నేను చక్కటి వాతావరణం లోకుటంబ సభ్యుల మధ్య ఆనందాయకంగా ,సంతోషకరంగా జరుపుకోవాలని పిలుపునివ్వడం జరిగినది . అదేవిదంగా వినాయక చవితి పండుగను ఘనంగా నిర్వహించుకోవడానికి అన్ని రకాల వసతులు కలిపించాలని ,పకడ్బందీ ఏర్పాట్లు చేయాలనీ అధికారులను ఆదేశించడం జరిగినది. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చక్కటి వాతావరణం లో జరుపుకునేందుకు వీలుగా అన్ని రకాల వసతులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించడం జరిగినది అని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను పూజించి మన యొక్క పర్యావరణాన్ని కాపాడుకుందాం , చెరువులను కలుషితం చేయకుండా వీలైనంత వరకు మట్టి వినాయకులను మన యొక్క స్వగృహం ప్రాంగణంలో నే నిమర్జనం చేసుకోవాల్సిందిగా కోరుతున్నాము అని , అదేవిధంగా పర్యావరణ హితం మట్టి గణపతులను పూజించాలని ఈ విషయంలో మహిళలు ముందుండాలని, ప్రతి ఒక్కరికి అవగహన కలిపించాలని, మట్టి వినాయకులను పూజించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అదేవిధంగా భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకొని సమాజ హితం పర్యవరణ పరిరక్షణలో భాగంగా పర్యావరణ హితం ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను పూజించాలని సూచించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసిన వినాయక విగ్రహాల ద్వారా చెరువులు కలుషితం అవుతాయి అని ,పర్యావరణ సమతుల్యత దెబ్బ తింటుంది అని కావున భావితరాలను దృష్టిలో పెట్టుకొని మట్టి వినాయక విగ్రహాలను ప్రతి ఒక్కరు తప్పకుండా పూజించి పర్యావరణంను పరిరక్షించాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, భక్తులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు,కాలనీవాసులు పాల్గొన్నారు.

## చిత్తూరుకు మరిన్ని కంపెనీలు వస్తాయి..
## ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి

**జాబ్ మేళాలను యువత సద్వినియోగం చేసుకోవాలి**
**ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**



చిత్తూరు, సెప్టెంబర్ 02 (విజన్ ఆంధ్ర ) : చిత్తూరు నియోజకవర్గానికి పేరున్న కంపెనీలు వస్తాయని.. యువతకు స్థానికంగానే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. మంగళవారం పీవీకేఎన్ కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గడిచిన ఏడాది కాలంలో ఇది మూడో జాబ్ మేళా నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రస్తుత జాబ్ మేళాలో టాప్ టెన్ కంపెనీస్ పాల్గొంటున్నందున యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంపెనీలు స్థాపనకు సంబంధించి భూ కేటాయింపుల్లో సమస్యలను కలెక్టర్ దృష్టి తీసుకెళ్లి పరిష్కరించామని త్వరలోనే పలు కంపెనీలకు భూమి కేటాయింపులు చేపట్టనున్నట్లు చెప్పారు. ప్రముఖ అరవింద్ మిల్స్ త్వరలో ఏర్పాటు కానుందని సుమారు 40,000 మందికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. చిత్తూరు మీదుగా రెండు ఎక్స్ ప్రెస్ హైవేలు త్వరలోనే పూర్తికానున్నాయని వీటిని అనుసంధానుస్తూ దుబాయ్ కి చెందిన లాజిస్టిక్స్ కంపెనీలు రానున్నట్లు వివరించారు. పాత న్యూట్రిన్ ఫ్యాక్టరీ స్థలంలోనూ మాల్స్, హెూటల్స్ నిర్మాణం ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అందిస్తామన్నారు. చిత్తూరు యువతకు చిత్తూరులోనే ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తోందని వివరించారు. జాబ్ మేళాలో పాల్గొన్న కంపెనీలు, ఉద్యోగ అవకాశాలు తదితర అంశాలపై స్కిల్ డెవలప్మెంట్ అధికారులతో చర్చించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జీవన జ్యోతి, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, స్కిల్ డెవలప్మెంట్ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## శ్రీశైలం నుండి స్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించిన దేవస్థానం ఈవో



కాణిపాకం సెప్టెంబర్ 02 ( విజన్ ఆంధ్ర ) : స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం కాణిపాకం శ్రీ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్స వాలలో భాగంగా ఈరోజు శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి దేవస్థానం శ్రీశైలం నుండి స్వామి వారికి సాంప్రదాయంగా పట్టువస్త్రాలను సమర్పించిన దేవస్థానం ఈవో ఎం.శ్రీనివాస్ రావు, కుటుంబ సమేతంగా దేవస్థానం అతిథిగృహం నుండి మేల తాళాల నడుమ ఆలయానికి విచ్చేసి స్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించడం జరిగింది, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రం, చిత్రపటాన్ని అందజేసిన దేవ స్థానం ఈ.వో పెంచల కిషోర్, ఈ కార్యక్రమంలో డీఈవో సాగర్ బాబు, శ్రీశైల దేవస్థానం ఏఈఓ హరిదాస్ కాణిపాకం దేవస్థానం ఏఈవోలు ఎస్వి కృష్ణారెడ్డి, రవీంద్రబాబు, ధనంజయ, ప్రసాద్, ధనపాల్, సూపర్డెంట్లు కోదండపాణి, వాసు, బాల రంగస్వామి, టెంపుల్ ఇన్స్పెక్టర్ చిట్టిబాబు, బాలాజీ నాయుడు, వేద పండితులు, అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎపి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



జన్నారం, సెప్టెంబర్ 02 (విజన్ అంధ్ర) : ఎపి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల ను ఆయన అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ 54వ జన్మ దినాన్ని పురస్కరించుకుని మంగళవారం రోజున జన్నారం మండలకేంద్రంలో పవన్ కళ్యాణ్ అభి మానులు ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు, పార్టీ కార్యకర్తలు కలసి కేక్ కట్ చేసి సంబరాలు జ రుపుకున్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులను పరామర్శించి పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన పా ర్టీపై ప్రజల్లో నమ్మకం పెరుగుతుందని, ప్రజా సమ స్యల పరిష్కారానికి పవన్ కళ్యాణ్ నిరంతరం కృ షి చేస్తున్నారని అన్నారు. సామాజిక సేవా కార్యక్ర మాల ధ్వారా పవన్ కళ్యాణ్ కు తమ అభిమానం వ్యక్తం చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మూగల వెంకటేష్, జంగం రవి, సం జీవ్, పాత రవిచంద్ర, రాజేందర్, సిద్ధూ, దిలీప్, సి ద్దార్థ క్రాంతి, బీజేపీ నాయకులు గోలి చందు, సం దవేణి పవన్, నల్లపు కృష్ణ, చెరుకు ప్రణయ్ యు వతతో పాటు పలువురు అభిమానులు పాల్గొ న్నారు

## నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలంలో కత్తెర పోట్ల కలకలం

**ఒకేసారి నలుగురిని కత్తెరతో పొడిచిన నిందితుడు**
**చికిత్స నిమిత్తం జిల్లా కేంద్రంలోని ఆసుపత్రికి తరలించిన స్థానికులు**
**విచారణ చేపడుతున్న పోలీస్ యంత్రాంగం**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 02:(విజన్ ఆంధ్ర)ధర్పల్లి మండలకేంద్రంలో కత్తెర పోట్లు కలకలం రేపాయి. ఎన్టీఆర్ కాలనికి చెందిన వడ్ల దాసు అనే వ్యక్తి కాలనీలో నలుగురిని దర్జీ కత్తెర తో పొడిచారు.మొదటగా కాలనీలో గల మచ్చ లక్ష్మీ ని కత్తెరతో పొడవగా ఆమె కూతురు గౌతమి అడ్డు వెళ్ళగా ఆమెను కూడా పొడిచాడు.అక్కడ గొడవ జరుగుతుందని గమనించి పక్కింటి వారు వెళ్ళగా వారిలో శెట్పల్లి నాగరాజు,అతని భార్య శోభ ను కూడా కత్తెరతో పొడిచి,అక్కడి నుండి కాలనీలో కిరాణా షాపు నిర్వహిస్తున్న శెట్పల్లి భోజేశ్వర్ అనే వ్యక్తి షాపు దగ్గరికి వెళ్లి అతన్ని కూడా కత్తెరతో పొడవడం జరిగింది.గాయపడ్డ నలుగురిని నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించడం జరిగిందని, లక్ష్మి చికిత్స పొందుతూ మృతి చెందిందని, మిగతావారికి ప్రాణాపాయం లేదని,సంఘటనకు చెందిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని,ప్రస్తుతం విచారణ జరుగుతుందని పూర్తి వివరాలు తరువాత వెల్లడిస్తామని స్థానిక పోలీసులు తెలిపారు.

## ఇంటిగ్రేటెడ్ ఐ ఎం బి ఏ కోర్సును రెగ్యులర్ చేయాలి

### తే.యూ పి డి ఎస్ యు




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 02: (విజన్ ఆంధ్ర)అత్యధిక శాతం పేద విద్యార్థులు చదువుకునే తెలంగాణ యూనివర్సిటీ లో ఐఎంబీఏ కోర్సును సెల్ఫ్ ఫైనాన్స్ గా మార్చటం సరైంది కాదని పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ అన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కి తే యూ పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ యూనివర్సిటీ లో మెజారిటీ పేద విద్యార్థులు చదువుకుంటారని,రెంగులర్ కోర్సును సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుగా మార్చటం అంటేనే విద్యార్థులకు అదనపు ఆర్థిక భారం వేస్తూ అడ్మిషన్స్ తగ్గిపోయేలా చేసి కోర్సును ఎత్తివేసే కుట్ర అని విమర్శించారు.సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులకు ప్రభుత్వం ఇవ్వాల్సిన ట్యూషన్ ఫీజును పూర్తి స్థాయిలో ఇవ్వదని అన్నారు.విద్యార్థులకు వ్యతిరేకంగా తీసుకున్న నిర్ణయాలపై ప్రభుత్వ యూనివర్సిటీ అధికారుల తీరు సరైంది కాదని అన్నారు.విద్యార్థులకు సకాలంలో ట్యూషన్ ఫీజు మరియు స్కాలర్షిప్ లను విడుదల చేయాలని పి జి ఇంటిగ్రేటెడ్ విద్యారులకు నెలకు 3000 రూపాయలు స్టైఫండ్ ఇవ్వాలి.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ తే. యూ నాయకులు ప్రిన్స్,దేవిక, గౌతం రాజ్, బిందు, భారత్, అక్షయ్,తదితదిరులు పాల్గొన్నారు.

## కలమడుగు గ్రామ గౌడ సంఘం నూతన కమిటీ ఎన్నిక



జన్నారం, సెప్టెంబర్ 02 (విజన్ అంధ్ర) : కలమడుగు గ్రామ గౌడ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం రోజునజన్నారం మండలంలోని కలమడుగు గ్రామ గౌడ కులస్తులు సమావేశమై గీత కార్పొరేషన్ సొసైటీ అధికారి ప్రసాద్ రావు సమక్షంలో గ్రామ గౌడ కమి టీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా నెరేళ్ల రాజగౌడ్, ఉ పాధ్యక్షులుగా తిరుమల అంజగౌడ్,ప్రధాన కార్య దర్శిగా తిర్రి శ్రీనివాస్ గౌడ్, కోశాధికారిగా సుద్దాల నగేష్ గౌడ్, సలహాదారులుగా చిన్న రాజగౌడ్, స త్యగౌడ్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను పలువురు గౌడ కుల పెద్దలు శాలువలతో సన్మానించారు.

## తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ ను వెంటనే సస్పెండ్ చేయాలి

### ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు మాలోత్ నవరామ్ నాయక్.

జయశంకర్ భూపాలపల్లి.: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహా ముత్తారం మండలం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ తిప్పని సంతోష్ ను వెంటనే సస్పెండ్ చేయాలి. అమాయక రైతుల పేరా బినామీ వ్యవసాయ రుణాలు తీసుకొని వారి ఖాతాలో జమ చేయకుండా తన అనుచరులకు డబ్బులు బదిలాయించి అక్రమాలకు పాల్పడ్డాడని లంబాడి హక్కుల పోరాట సమితి జయశంకర్ జిల్లా అధ్యక్షులు మాలోతు నవరాం నాయక్ డిమాండ్ చేశారు. ఈ విషయమై బాధితులు బ్యాంకు ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది అదేవిధంగా తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు కూడా చేశారు. ఈ నేపథ్యంలో నిన్న బ్యాంకులో విచారణకు వచ్చిన అధికారి కొంతమంది స్థానిక నాయకులను వెంట వేసుకుని మేనేజర్ కు కొమ్ముగాస్తు విచారణను నీరు గార్చుచున్నారని ఆయన ఆరోపించారు.

## ప్రెస్ క్లబ్ నిధుల దుర్వినియోగం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**కేసు విచారణలో తాత్సారం చేసిన పోలీసులపై విచారణ జరుపాలి**
**వరంగల్ సీపీకి ఐజేయూ, ప్రెస్ క్లబ్ బాధ్యుల వినతి**



హన్మకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 2 ( విజన్ ఆంధ్ర )ప్రెస్ క్లబ్ నిధులు దుర్వినియోగం చేసిన పూర్వ అధ్యక్ష, కార్యదర్శులు తుమ్మ శ్రీధర్ రెడ్డి, పెరుమాండ్ల వెంకటేశ్వర్లు లపై పెట్టిన కేసు విషయంలో తక్షణమే చర్యలు తీసుకోవాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ), గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ప్రతినిధులు మంగళవారం వరంగల్ సిపిని కోరారు. అలాగే అట్టి కేసు విచారణలో జాప్యం చేసిన పోలీసు అధికారులపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని,తక్షణమే అట్టి నిధులు రికవరి చేసి క్లబ్ అక్కౌంట్ కు జమచేయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీతి సింగ్ కు పోలీస్ కమిషనరేట్ లో వినతి పత్రం అందజేశారు. ప్రెస్ క్లబ్ నిధులను దుర్వినియోగం చేసిన క్లబ్ పూర్వ అధ్యక్ష,కార్యదర్శులు తుమ్మ శ్రీధర్ రెడ్డి, పెరుమాండ్ల వెంకటేశ్వర్లులపై సుబేదారి పోలీస్ స్టేషన్లో గతంలో ఫిర్యాదు చేయటంతో అట్టి ఫిర్యాదుపై సుబేదారి పీఎస్ లో ఎఫ్ఐఆర్ నెంబర్ 206/2024 కేసు నమోదైందని వివరించారు. వారి నుండి సొమ్ము రికవరీ చేయకపోవటం, చట్టపరమైన చర్యలు తీసుకోకపోవటంతో వారు క్లబ్ సభ్యులను తప్పుదోవ పట్టించేలా ప్రవర్తిస్తూ, తప్పుడు ప్రకటనలు చేస్తూ ఇష్టారీతిన పలువురు సభ్యులను దర్భాషలాడుతున్నారని తెలిపారు. సభ్యులకు సంబంధించిన సొమ్మును దిగమింగిన వారి నుండి రికవరీ చేసి జర్నలిస్టులకు తగిన న్యాయం చేయగలరని కోరారు. దసరాలోగా దుర్వినియోగమైన నిధులను రికవరీ చేసి క్లబ్ కు జమచేస్తే ఆ డబ్బులను "దసరా" పండగకు ప్రెస్ క్లబ్ గౌరవ సభ్యులకు కానుకగా అందిచనున్నామని సీపీకి వివరించారు. కేసు విచారణ పురోగతి విషయంలో నిందితులకు పరోక్ష సహకారం అందించిన పోలీసు అధికారులపై విచారించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కేసు విచారణను "ఐపీఎస్"అధికారికి అప్పగించాలని విజ్ఞప్తి చేశారు. డిసెంబర్ నాటికి క్లబ్ లో జరుగుతున్న అన్ని అభివృద్ధి పనులు పూర్తిచేసేందుకు నిర్ణయించామని వివరించారు. కాగా నిధులు దుర్వినియోగం చేసిన వ్యక్తులు క్లబ్ లో ప్రశాంత వాతావరణాన్ని కలుషితం చేస్తున్నారని చెప్పారు. అభివృద్ధికి అడ్డుపడుతున్నారని, తక్షణమే నిధులు రికవరీ చేయించాలని కోరారు. ఈ వినతిపై కమిషనర్ సానుకూలంగా స్పందించి తక్షణమే పోలీసు అధికారులను కేసు దర్యాప్తు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ)రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు, నేషనల్ కౌన్సిల్ సభ్యులు నల్లాల బుచ్చిరెడ్డి, కొండం రవీందర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెండెం వేణుమాధవ్, జిల్లా కార్యదర్శి తోట సుధాకర్, ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు గడ్డం కేశవమూర్తి, ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారం సదయ్య, బండారి ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ నుంచి తెలంగాణ మాజీ సీఎం కూతురు కవిత సస్పెండ్

**కవిత రాష్ట్రంలో కొత్త పార్టీ పెట్టనున్నట్లు జోరుగా చర్చలు**
**బీఆర్ఎస్ పార్టీ నుండి సస్పెన్షన్ చేయడంతో తీవ్ర నిరాశలో కవిత అనుచరులు, అభిమానులు**




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 02:(విజన్ ఆంధ్ర)ఎమ్మెల్సీ కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు మంగళవారం ప్రకటించాయి. ఆమె వ్యాఖ్యలు పార్టీకి నష్టం కలిగిస్తున్నాయని సస్పెన్షన్ వేటు వేసినట్లు ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి రవీందర్ రావు ప్రకటన విడుదల చేశారు. కొంతకాలంగా కవిత పార్టీ వ్యతిరేక స్వరాన్ని వినిపిస్తున్న సంగతి తెలిసిందే. నిన్న ఏకంగా హరీశ్ రావుపైనే అవినీతి ఆరోపణలు చేశారు. కాళేశ్వరంలో హరీశ్, సంతోష్ రావులు అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది కానీ బహిష్కరించలేదు. సస్పెండ్ చేస్తే మళ్లీ పార్టీలోకి వచ్చేందుకు అవకాశం ఉంటుంది. కొంత కాలం తర్వాత వారిలో మార్పు వచ్చి, వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని క్షమాపణ చెబితే సస్పెన్షన్ ఎత్తివేయొచ్చు. గతంలో బీఆర్ఎస్ పార్టీ గాదె ఇన్నయ్య, విజయశాంతి, ఈటల రాజేందర్, ఆలె నరేంద్ర, రెహమాన్ లాంటి కీలక నేతలను బహిష్కరించింది. బహిష్కరిస్తే తిరిగి పార్టీలోకి వచ్చేందుకు అవకాశం ఉండదు.అయితే మరోవైపు కవిత కొత్త పార్టీ పెట్టబోతున్నారంటూ వార్తలొస్తున్నాయి.బీసీ కాన్సెప్ట్ ప్రధానాంశంగా 'తెలంగాణ బహుజన రాష్ట్ర సమితి' పేరుతో దీపావళికి లాంచ్ చేయనున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. పార్టీ కార్యాలయం కోసం బంజారాహిల్స్లో ఇంటిపక్కనే మూడంతస్తుల భవనం తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే ' టీఆర్ఎస్' పేరూ పరిశీలనలో ఉందని, ఇప్పటికే ఈ పేరుకు ప్రాచుర్యం ఉండటంతో జనాల్లోకి వెళ్లడం సులభం అని భావిస్తున్నారని కవిత అభిమానులు చర్చించుకుంటున్నారు. అయితే రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో పదేళ్లపాటు నిజామాబాద్ ఎంపీగా చురుకుగా రాజకీయాల్లో పాల్గొంటూ కార్యకర్తల్లో ఆమె అనుచరులలో నూతన ఉత్తేజం కలిగించిన ఘనత ఆమెకే దక్కుతుంది. తెలంగాణ ఆడపడుచులు ఎంతో ఘనంగా నిర్వహించుకునే బతుకమ్మ పండగను అంతర్జాతీయంగా విదేశాలకు సైతం తీసుకెళ్లిన ఘనత ఆమెకే దక్కుతుంది. అయితే ఇటీవల ఆ పార్టీలో చోటు చేసుకున్న నాటకీయ పరినామాల నడుమ మంగళవారం ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు అధికారికంగా ప్రకటించారు. నిజామాబాద్ కు కల్వకుంట కవితకు ఎనలేని సంబంధం ఉంది.

## ఆర్థిక సాయం అందజేత

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 2 (విజన్ఆంధ్ర)కామారెడ్డి జిల్లా దోమకొండ మండలంలోని సంగమేశ్వర్ గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వాగు ప్రవాహంలో కొట్టుకుపోయిన గోత్రాల బాలరాజు కుటుంబానికి దోమకొండ మండల వ్యవసాయ అధికారిని మణిదీపిక 20,000 రూపాయలను ఆర్థిక సహాయంగా ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇతర మండలాలు, జిల్లాలలో తోటి వ్యవసాయ శాఖ అధికారులుగా పనిచేస్తున్న 30 మంది కలసి ఆర్థిక సహాయంగా అందజేయడం జరిగిందని తెలిపారు. పిల్లలకు చదువు నిమిత్తం కావలసిన అవసరాలుంటే తమను సంప్రదించాలని సూచించారు. రుత్విక్ సాకేత్ ను ఓదార్చారు.



## అర్హులైన నిరుపేదలకు రెండు పడక గదుల ఇండ్లు

### రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద

మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబర్ 02,(విజన్ ఆంధ్ర)అర్హులైన నిరుపేదలకు రెండు పడక గదుల ఇండ్లను అందించడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. మంగళవారం జిల్లాలోని మందమర్రి మండలం రామకృష్ణాపూర్ ప్రాంతంలో గల ఆఫీసర్స్ క్లబ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, అధికారులతో కలిసి హాజరై లబ్ధిదారులకు రెండు పడక గదుల ఇండ్ల పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు రెండు పడక గదుల ఇండ్ల పట్టాలు అందజేయడం జరిగిందని తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. గత 10 సంవత్సరాలుగా అర్హులకు అందని రేషన్ కార్డులను ప్రభుత్వం అందించిందని, 500 రూపాయలకు రాయితీ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, చౌక ధరల దుకాణాల ద్వారా రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా రైతు భరోసా పథకంలో 20వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేసి పంట సాగుకు ముందే పెట్టుబడి సాయం అందించడం జరిగిందని తెలిపారు. వ్యవసాయ సాగుకు అవసరమైన యూరియా జిల్లాలో



అందుబాటులో ఉందని, సాగు దశకు అనుగుణంగా రైతులకు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఫర్టిలైజర్ డీలర్లు రైతులకు కార్యచరణ ప్రకారం యూరియా, ఇతర ఎరువులను అందించాలని, రైతులకు విక్రయించిన వాటికి సంబంధించి రసీదులు చారి చేయడంతో పాటు రికార్డులు సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో ఇటీవల అక్రమ రవాణా జరుగుతున్న వాహనాన్ని పట్టుకొని కేసులు నమోదు చేయడం జరిగిందని, ఫర్టిలైజర్ డీలర్లు నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రైతులు, సాగు చేస్తున్న భూమి వివరాలు, ఆధార్ అనుసంధానం ప్రకారం అధిక మొత్తంలో యూరియా, ఇతర ఎరువుల కొనుగోలు చేసినట్లయితే వివరాలపై ప్రత్యేక నిఘా ఉంచడం జరిగిందని తెలిపారు. రెండు పడక గదల ఇండ్లను అర్హులకు మాత్రమే అందిస్తామని, ఉద్యోగులు, ఇండ్లు కలిగిన వారు, అనర్హులకు కేటాయించడం జరుగదని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు రాని అర్హులైన వారు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిబంధనల ప్రకారం 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో మాత్రమే ఇల్లు నిర్మించుకోవాలని, బిల్లులు మంజూరు చేసేందుకు సులభతరం అవుతుందని తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 3 వేల ఇందిరమ్మ ఇండ్లకు 1 లక్ష రూపాయలు అందించడం జరిగిందని తెలిపారు.అనంతరం 230 మంది లబ్ధిదారులకు రెండు పడక గదుల ఇండ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా భీమారం మండల కేంద్రానికి చెందిన తగరపు కావ్య కు మంజూరు చేసిన 10 లక్షల రూపాయల విలువ గల సంచార చేపల విక్రయ వాహనం ప్రారంభించారు. ఇందులో 6 లక్షల రూపాయలు ప్రభుత్వం రాయితీ అందించగా జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 4 లక్షల రూపాయల స్వయం సహాయక సంఘాల రుణ సదుపాయం కల్పించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద అర్హత ఉన్న వారందరూ దరఖాస్తు చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





నల్లగొండ, ఆర్ సి సెప్టెంబర్ 02 (విజన్ ఆంధ్ర) : జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద అర్హత ఉన్న వారందరూ దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఆసరా పెన్షన్ లాంటివి వస్తున్నప్పటికీ ఈ పథకానికి అర్హులని తెలిపారు. కుటుంబ పెద్ద మరణించిన సందర్భంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు చేసే ఈ పథకం కింద ఒకేసారి 20 వేల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని చెప్పారు.మంగళవారం ఆమె నల్గొండ జిల్లా, గుండ్లపల్లి (డిండి) ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు.రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ స్టేషన్లపై సమీక్షించారు. ఆయా పోలింగ్ కేంద్రాల వారిగా మౌలిక వసతులు, ఓటర్లు ,మండలంలో ఉన్న పోలింగ్ కేంద్రాలు, ఉన్న ఓటర్ల సంఖ్య ఆధారంగా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.జాతీయ కుటుంబ ప్రయోజన పథకంపై తహసిల్దార్ శ్రీనివాస్ తో మాట్లాడుతూ జాతీయ కుటుంబ ప్రయోజన పథకం దరఖాస్తులన్నింటిని విచారణ చేసి త్వరితగతిన ఆర్డీవో కు పంపించాలని చెప్పారు.అనంతరం మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని సందర్శించి వంటగదిని,డైనింగ్, పరిసరాలను తరగతి గదులను తనిఖీ చేశారు. తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థినిలతో ముఖాముఖి మాట్లాడుతూ వివిధ కూరగాయలు, ఆకుకూరల వల్ల కలిగే ప్రయోజనాల పై వారికి అవగాహన కల్పించారు. పాఠశాల ఆవరణ ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ జాతీయ కుటుంబ ప్రయోజనం నిరంతరం కొనసాగే ప్రక్రియ అని, అయితే గడిచిన కొన్ని సంవత్సరాల నుండి ఈ పథకం కింద సరైన దరఖాస్తులు రానందున నల్గొండ జిల్లాలో ప్రత్యేకంగా డ్రైవ్ లా నిర్వహించి అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఏప్రిల్ 1,2017 నుండి ఇప్పటివరకు కుటుంబ పెద్ద మరణించి ఉంటే ఆ కుటుంబానికి ఒకేసారి 20 వేల రూపాయల ఆర్థిక సహాయం జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద అందుతుందని తెలిపారు. అందువల్ల అర్హత ఉన్న ప్రతి ఒక్కరు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. తహసిల్దారులు వారికి వచ్చిన దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిశీలించి ఆర్డీవోలకు పంపించాలని చెప్పారు.దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి, ఎంపీడీవో ఎస్ టి వెంకన్న ,కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్, తదితరులు ఉన్నారు

## గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, సిపి గౌస్ అలాం

### నిమజ్జన ప్రాంతాల పరిశీలన

ఉమ్మడి కరీంనగర్ బ్యూరో సెప్టెంబర్ 02 (విజన్ ఆంధ్ర)కరీంనగర్ జిల్లాలో గణేష్ నిమజ్జన ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, సీపీ గౌస్ అలం, అధికారులను ఆదేశించారు.మంగళవారం పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి గణేష్ నిమజ్జన ప్రాంతాలైన మానకొండూర్ చెరువు, కొత్తపల్లి చెరువు, చింతకుంట కెనాల్ పరిశీలించారు. నిమజ్జన ప్రాంతాల్లో చేస్తున్న ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఈ నెల 5న నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. నిమజ్జన ప్రాంతాల్లో భారీకేడ్లు ఏర్పాటు చేయాలని, తగిన సామర్థ్యంతో ఉన్న క్రేన్లు ఏర్పాటు చేయాలని అన్నారు. అవసరమైన మరమ్మతులు తక్షణం చేసేందుకు నిపుణులను అందుబాటులో ఉంచాలన్నారు. చెరువులో బోట్లను, ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని సూచించారు. నిమజ్జన ప్రాంతాల్లో శానిటేషన్, తగినంత హై మాస్ట్ లైటింగ్, మంచినీటి సౌకర్యం, ఏర్పాట్లు ఉ ండేలా చూడాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. నీటిపారుదల, విద్యుత్, అగ్నిమాపక, పోలీసు, మున్సిపల్ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నిమజ్జనానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ.... గణేష్ నిమర్జనం నేపథ్యంలో నగరంలో, నిమజ్జన ప్రాంతాల వద్ద భారీగా బందోబస్తు ఏర్పాటు చేస్తామని అన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా దారి మళ్లింపు, వన్ వే వంటి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జనం జరిగేలా అధికారులకు ప్రజలు సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా కలెక్టర్, సిపి నిమజ్జన ప్రాంతాలను, చెరువు పరిసరాలను డ్రోన్ సాయంతో పర్యవేక్షించారుఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, వివిధ శాఖల అధికారులు, గణేష్ ఉత్సవ సమితి నాయకులు రాధాకృష్ణారెడ్డి, రమేష్ విద్యాసాగర్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# చరిత్రాత్మక బిల్లును పెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీదే

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముజాఫర్ అలీ ఖాన్జి



జన్నారం, సెప్టెంబర్ 02 (విజన్ ఆంధ్ర) : అసెంబ్లీలో చరిత్రాత్మక బిల్లును ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని కాంగ్రెస్ పార్టీ జన్నారం మండల అధ్య క్షులు ముజాఫర్ అలీ ఖాన్ అన్నారు. స్థానిక సంస్థ ల ఎన్నికలలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అ మలు చేసే బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపిన సం దర్భంగా మంగళవారంరోజున జన్నారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నా యకులు హర్షం వ్యక్తం చేస్తూ బాణసంచా పేల్చి స్వీట్లు పంచుకొంటూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముజాఫర్ అలీ ఖాన్ మాట్లాడు తూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని కామారెడ్డి డిక్ల రేషన్ లో ఇచ్చిన హామీని నిలబెట్టుకుందని అ న్నారు. ఎన్నో సంవత్సరాల బిసిల కలను నెరవే ర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అ న్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, మండల ప్రధానకార్యదర్శి మేకల మాణి క్యం, సీనియర్ నాయకులు సయ్యద్ ఇసాక్,నందు నాయక్, సుధాకర్, పోనకల్ పిఏసీ ఎస్ చైర్మన్ ఆల్లం రవి, మచ్చ శంకరయ్య, పట్టణ అధ్యక్షుడు ధుమల్ల రమేష్, ఇందయ్య, అరె శిరీష్, బిసి సంఘం మండల అధ్యక్షుడు అశోక్, షాకిర్, అబ్దుల్ ముజ్జు, రాకేష్, రాహుల్, తదితరులు పా ల్గొన్నారు.

## శ్రీ ఓం గణేష్ మండలి యందు అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్న

### జిల్లా కలెక్టర్ , పోలీస్ కమిషనర్

నిజామాబాద్ సెప్టెంబర్02:(విజన్ ఆంధ్ర)పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో గల శ్రీ ఓం గణేష్ మండలి వద్ద మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిలుగా ,నిజామాబాద్ జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, పాల్గొన్నారు.మొదట పూజా కార్యక్రమం అనంతరం నిజామాబాద్ జిల్లా కలెక్టర్ ,పోలీస్ కమిషనర్ కలిసి అన్నదాన కార్యక్రమం లో పాల్గొని వచ్చినటు వంటి వారికి స్వయంగా భోజనం వడ్డించడం జరిగింది. ఈ అన్నదాన కార్య క్రమంలో పెద్ద మొత్తంలో స్నేహ సొసైటీ విద్యార్థులు , పోలీస్ సిబ్బంది, సామన్య ప్రజలు హజరు కావడం జరిగింది.ఈ కార్యమ్రం లో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ దినేష్ , అదనపు డి.సి.పి ( అడ్మిన్ ) జి.బస్వా రెడ్డి , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ రాజశ్రీ , ఏడి ఫిషరీస్ ఆంజనేయులు , నిజామాబాద్ ఏసిపి రాజా వెంకట్ రెడ్డి, ట్రాఫిక్ ఏసిపి మస్తాన్ అలీ , రిజర్వు ఇన్స్పెక్టర్స్ లు , ఆర్.ఎస్.ఐలు , ఏ.ఆర్ హెడ్ క్వార్టర్ సిబ్బంది, రేంజ్ కార్యాలయం సిబ్బంది , పోలీస్ కమిషనరేట్ కార్యాలయం సిబ్బంది , పోలీస్ గణేష్ మండలి సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# మహనీయుడు వై ఎస్ రాజశేఖర్ రెడ్డి

## ఘనంగా వై ఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి నివాళులర్పించిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 02: (విజన్ ఆంధ్ర) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర రెడ్డి గారి వర్ధంతి సందర్భంగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి ఆ మహానేతకు ఘనంగా నివాళులర్పించారు.నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నిజాంబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి మాట్లాడుతూ పార్టీలకు కులాలకు మతాలకు అతీతంగా జనహృదయాలు నిలిచిపోయిన మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మంచి ముఖ్యమంత్రి పేరు తెచ్చుకున్నాడని,ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు,ఆరోగ్యశ్రీ,ఉచిత కరెంటు, ఇందిరమ్మ ఇండ్లు, రుణమాఫీ వంటి పథకాలను ఆయన ప్రవేశపెట్టారని అన్నారు.ఆయన 2004 నుండి 2009 వరకు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే ఇటువంటి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని అన్నారు.అలాగే స్వర్గీయ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నిజామాబాద్ జిల్లాకు మెడికల్ కాలేజ్, తెలంగాణ యూనివర్సిటీ, బాసర వద్ద ఐఐఐటి, విద్య,ఇరిగేషన్ వంటి అభివృద్ధి కార్యక్రమాలు వచ్చాయని అన్నారు. అట్లాగే నిజామాబాద్ జిల్లాకు నిజాం సాగర్ నుండి గుత్ప, అలీసాగర్ ఎత్తిపోతల పథకం ద్వారా నీళ్లు వచ్చాయని గుర్తు చేశారు. 90 వేల ఎకరాల పంట భూములకు నీరును తీసుకొచ్చిన ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డిది అని అన్నారు. మన నిజామాబాద్ జిల్లాకు ఎంతో కృషి చేశారని అన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత టిఆర్ఎస్ ప్రభుత్వం ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయాలని అన్నారు, మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరోగ్యశ్రీ వంటి సంక్షేమ పథకాలకు పెద్దపీట వేసినది అన్నారు. రైతుల ప్రభుత్వం రైతులను రాజులు చేసే ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని, పంట రుణమాఫీ, రైతు భరోసా వంటి సంక్షేమ పథకాలు అమలు చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డిలికెట్ శేఖర్ గౌడ్, ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి,డీసీసీ డెలికెట్ ధర్మగౌడ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అమృతపూర్ గంగాధర్, నిజామాబాద్ రూరల్ యూత్ నాయకులు ఉమ్మాజీ నరేష్, ఏఎంసీ డైరెక్టర్లు నరేందర్, రాజలింగం,గంగారెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రన్న, వాసు బాబు, రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి భూ సేకరణ సమస్యలు పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

ఉమ్మడి కరీంనగర్ బ్యూరో సెప్టెంబర్ 02 (విజన్ ఆంధ్ర)కరీంనగర్ జిల్లా మీదుగా వెళుతున్న జాతీయ రహదారి 563 నిర్మాణం కోసం భూసేకరణ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశించారు.అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, భారత జాతీయ రహదారి సంస్థ ప్రాంతీయ అధికారి శివశంకర్, వరంగల్ ప్రాజెక్ట్ సంచాలకులు నాగరాజు, రెవిన్యూ డివిజనల్ అధికారులు మహేశ్వర్, రమేష్ బాబుతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం భూసేకరణ సమస్యలపై సమావేశం నిర్వహించారు. భూసేకరణకు సంబంధించి పెండింగ్లో ఉన్న అంశాలను గ్రామాలు సర్వే నెంబర్ల వారీగా చర్చించారు. భూములు కోల్పోయిన వారికి అందిన పరిహారం, మార్కెట్ రేటు, భూమి అప్పగించకపోవడానికి కారణాలు వంటి వాటిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇదివరకే పరిహారం చెల్లింపు పూర్తయిన భూమిని స్వాధీనం చేసుకోవాలని ఆదేశించారు. సేకరణ విషయంలో అభ్యంతరాలు ఉన్న వారితో మాట్లాడి సేకరణకు సహకరించేలా చూడాలని అన్నారు. భూసేకరణలో ఉన్న సమస్యలన్నింటిని త్వరితగతిన పరిష్కరించి జాతీయ రహదారి నిర్మాణానికి అవసరమైన భూమిని భారత జాతీయ రహదారి సంస్థకు స్వాధీనం చేయాలని సూచించారు. ఇందుకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో రెవెన్యూ అధికారులు, నేషనల్ హైవే అథారిటీ అధికారులు పాల్గొన్నారు.

# వరంగల్ కమీషనరేట్ పరిధిలో భారీగా పట్టుబడిన గంజాయి

## పాకాల అడవిలో భారీ గంజాయి భారీ డంపు.. 3.81 కోట్ల విలువైన 763 కిలోల గంజాయి పట్టివేత వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ వెల్లడి



హన్మకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 2 (విజన్ ఆంధ్ర)పక్క గా అడవుల్లో గుట్టుగా గంజాయిని దాచి పోలీసులు కంటపడకుండా గుట్టుగా స్మగ్గింగ్ చేస్తున్న ముఠాను అరెస్టు చేసి దాదాపు నాలుగు కోట్ల విలువైన గంజాయిని వరంగల్ పోలీసులు పట్టుకున్నారు. మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ హనుమకొండలోని పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఆయన కథనం ప్రకారం... వరంగల్ జిల్లా ఖానాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని పాకాల అటవీ ప్రాంతంలో చిలుకమ్మ నగర్ గ్రామం దాటిన తర్వాత చిలుకలగుట్ట ఏరియా పైన అనుమానాస్పదంగా కొందరు బస్తా సంచులు పుట్టపై నుంచి తీసుకు వస్తున్నట్లు పోలీసులకు సోమవారం సాయంత్రం సమాచారం అందింది. దీంతో వరంగల్ డ్రగ్ కంట్రోల్ బృందం, ఖానాపురం పోలీసుల ఆధ్వర్యంలోని పోలీసుల బృందం చిలుకలగుట్ట ఏరియాకు వెంటనే వెళ్లి తనిఖీలు చేపట్టారు. అక్కడ నలుగురు వ్యక్తులు నాలుగు బస్తా సంచుల ను ఒక పల్సర్ వాహనంపై రవాణా చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. వెంటనే నర్సంపేట రూరల్ సీఐ సాయి రమణ, ఖానాపురం ఎస్ఐ రఘుపతి ఆధ్వర్యంలో అక్కడ ఉన్న నలుగురు అపరిచిత వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి దగ్గర ఉన్న బస్తా సంచులను పరిశీలించగా ఆ సంచుల్లో గంజాయి ఉంది. ఆ నలుగురిని విచారణ చేయగా అడవిలోని చిలుకల గుట్ట పైన మరికొన్ని గంజాయి బస్తాలను దాచి ఉంచినట్లు ఇవన్నీ ఒరిస్సా-ఆంధ్రా బార్డర్ నుంచి తీసుకు వచ్చినట్లు తెలిపారు. ఖానాపురం పోలీసులు, డ్రగ్ కంట్రోల్ టీం ఆధ్వర్యంలో పోలీసులు చిలకలగుట్ట పైకి వెళ్లి వెతకగా అక్కడ దాచి ఉంచిన మరో 19 బస్తాల ఎండు గంజాయి స్వాధీన పరుచుకున్నారు. నలుగురు ముఠా సభ్యుల అరెస్టుపోలీసులకు పట్టుబడ్డ నలుగురు నిందితుల లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తూర్పుగోదావరి జిల్లా మారేడుమిల్లి మండలం గుంపిన గండి గ్రామానికి చెందిన అందాల పాండు రెడ్డి , ఒరిస్సా రాష్ట్రం మల్కనగిరి జిల్లా కలిమెల ప్రాంతానికి చెందిన గుల్లారి మునిరాజ్ , ఒరిస్సా రాష్ట్రంలోని మల్కనగిరి జిల్లా చిత్రకొండ ప్రాంతానికి చెందిన కొప్పు కోటయ్య లతో, సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం పోలవరం తండాకు చెందిన భూక్య సాయికుమార్ ఉన్నారు. ఈ ముఠాలో వీరితోపాటు మరో నలుగురు పరారీ లో ఉన్నారని సిపి తెలిపారు. ఒరిస్సా రాష్ట్రంలోని కలిమెల మండలం గుర్రలూరు గ్రామానికి చెందిన రమేష్ , గిల్లమడుగు ప్రాంతానికి చెందిన మజ్జిగ కృష్ణ, నిమ్మలపాలెం ప్రాంతానికి చెందిన రమేష్ తో పాటు ఈ గంజాయిని కొనుగోలు చేస్తున్న వ్యక్తి కర్ణాటక రాష్ట్రంలోని బీదర్ ప్రాంతానికి చెందిన ప్రకాష్ అనే వ్యక్తిని గుర్తించినట్లు వారిని త్వరలోనే అరెస్టు చేస్తామని సిపి తెలిపారు.ఒరిస్సా టు కర్ణాటక గంజాయి సరఫరాపెద్ద ఎత్తున తరలిస్తున్న ఈ గంజాయిని ఒరిస్సా నుంచి కర్ణాటక రాష్ట్రానికి సరఫరా చేస్తున్నారని సిపి సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. నెలరోజుల క్రితం ఒరిస్సా బోర్డర్ నుంచి 60 గంజాయి ప్యాకెట్లు కారులో తీసుకువచ్చి సూర్యాపేటకు తరలించారని సిపి తెలిపారు. ఒరిస్సా ఆంధ్రప్రదేశ్ బార్డర్ లోని అటవీ ప్రాంతంలో నిందితులు సేకరించి పోలీసుల కంటపడకుండా కర్ణాటక కు తరలించేందుకు ప్రయత్నించారని ఆ ప్రయత్నంలో భాగంగా పాకాల ఏరియా అటవీ ప్రాంతంలోని రహదారుల వెంబడి వెళ్లేందుకు ప్రయత్నిస్తుండగా పోలీసులు తనిఖీ చేస్తున్నారని గమనించారని, ఆటో ట్రాలీలో చిలకలగుట్ట పైన పోలీసుల కంటపడకుండా బస్తాలు ఉంచి వాటిపైన వర్షానికి పడకుండా కవర్ కప్పి దాచి పెట్టారని తెలిపారు.ఈ క్రమంలో అక్కడ నుంచి సూర్యాపేట మీదుగా కర్ణాటక ప్రాంతానికి తరలించేందుకు ప్రయత్నిస్తుండగా తమ డ్రగ్ కంట్రోల్ టీంకు వచ్చిన పక్కా సమాచారంతో ఖానాపురం పోలీసులు ట, స్పెషల్ పార్టీ ఆధ్వర్యంలో ఉమ్మడిగా జాయింట్ ఆపరేషన్ చేసి పెద్ద ఎత్తున 23 సంచుల గంజాయిని స్వాధీన పరుచుకున్నామని ఆయన తెలిపారు. పట్టుకున్న గంజాయి 763 కిలోలు ఉందని, దీని విలువ రూ. 3,81,92,000 రూపాయల విలువ ఉంటుందని సిపి తెలిపారు. ఇంత పెద్ద ఎత్తున విలువైన నిషేధిత గంజాయిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్, నర్సంపేట ఏసిపి రవీందర్ రెడ్డి, ఖానాపురం, ఎస్సై రఘుపతి, వరంగల్ స్పెషల్ బ్రాంచ్ ఏసిపి జితేందర్ రెడ్డి, డ్రగ్ కంట్రోల్ టీం, ఏఆర్ సీఐలను, ఆర్ ఐ, ఎస్ఐలను, ఏఆర్ కానిస్టేబుల్ లను అభినందించి నగదు రివార్డులను అందించారు. నిందితులను రిమాండ్ కు తరలిస్తున్నట్లు, మిగిలిన నలుగురు నిందితులను త్వరలోనే పట్టుకొని అరెస్టు చేస్తామని ఆయన తెలిపారు.

# ఆత్మీయ భరోసా, మహాలక్ష్మి పథకాలను తక్షణమే అమలు చేయాలి

## -ఈనెల ఎనిమిదిన కలెక్టరేట్ ఎదుట ధర్నా
## -సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్



ఖమ్మం , సెప్టెంబర్ 2 (విజన్ ఆంధ్ర)వ్యవసాయ కూలీ మహిళలందరికీ ఆత్మీయ భరోసా, మహాలక్ష్మి పథకాలను తక్షణమే అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ తెలిపారు. మంగళవారం స్థానిక సిపిఐ గిరిప్రసాద్ భవన్లో తెలంగాణ వ్యవసాయ కార్మిక -సంఘం (బికెఎంయు) జిల్లా అధ్యక్షులు తాటి వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఖమ్మం జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జరిగింది. ఈ -సమావేశంలో ముఖ్య అతిథిగా దండి సురేష్ పాల్గొని మాట్లాడారు. గ్రామీణ పేద కూలీల కుటుంబాల భరోసా కోసం యూపిఏ ప్రభుత్వంలో కమ్యూనిస్టు పార్టీ పోరాడి సాధించిన ఉపాధి హామీ పథకాన్ని నరేంద్ర మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తుందన్నారు. పేద ప్రజల హక్కులను, ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసే మోడీ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులను ఐక్యం చేసి పోరాటాల ద్వారా రాజ్యాంగబద్దంగా ప్రజలకు దక్కాల్సిన హక్కులను సాధిస్తామన్నారు. మోడీ ప్రభుత్వానికి తగిన బుద్ది చెబుతామని హెచ్చరించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్నా ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం శోచనీయమన్నారు. అర్హులైన నిరుపేద వ్యవసాయ కూలీ మహిళలందరికీ మహాలక్ష్మి పథకం ద్వారా -నెలకు రూ.2500, ఆత్మీయ భరోసా ద్వారా ఏడాదికి రూ. 12వేలు తక్షణమే అమలు చేయాలన్నారు. ఇచ్చిన హామీ మేరకు పింఛన్లను రెండు వేల నుంచి నాలుగువేలకు పెంచాలని, దివ్యాంగుల పింఛన్ ను ఆరువేలకు పెంచాలని, కొత్త పెన్షన్లు మంజూరు చేయాలన్నారు. అర్హులైన పేదలందరికీ విడతల వారీగా కాకుండా ఒకేసారి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. పోడు సాగుదారులందరికీ పట్టాలు మంజూరు చేయాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేని పక్షంలో రానున్న ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకుంటారన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం వ్యవసాయ కూలీల పోరాటాలకు కమ్యూనిస్టు పార్టీ పూర్తి మద్దతు ఉంటుందని దండి సురేష్ తెలిపారు. బికెఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్దినేని కర్ణకుమార్ మాట్లాడుతూ ఈనెల ఎనిమిదిన కలెక్టరేట్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాను జిల్లాలోని వ్యవసాయ కూలీలు, మహిళా కూలీలు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శులు, ఉపాధ్యక్షులు బత్తిని సీతారాములు, సింగారపు సత్యనారాయణ, పిట్టల రాంబాబు, బోడా చీనా, మేళ్లచెరువు -వీరబాబు, మదారి ఈశ్వరమ్మ, లచ్చిరాం, బట్టు బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం కై పోరాటాలు శింగు నర్సింహారావు



ఖమ్మం ఆర్.సి, సెప్టెంబర్ 2 (విజన్ ఆంధ్ర)అసంఘటిత, సంఘటిత రంగాల్లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పోరాటాలకు సిద్ధం కావాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి శింగు నర్సింహారావు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక గిరిప్రసాద్ భవన్లో ఏఐటియుసి ఖమ్మం జిల్లా సమితి సమావేశం జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మి నారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి -శింగు నర్సింహారావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ, సరళీకరణ విధానాలు తారాస్థాయికి చేరుతున్న తరుణంలో సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. పెట్టుబడిదారి -సమాజం చేస్తున్న శ్రమదోపిడీ రూపం మారుస్తూ వస్తుందన్నారు. కార్మికుల శ్రమను దోచే పెట్టుబడిదారులు ప్రస్తుతం పాలకులను అడ్డుపెట్టుకుని పని గంటలు పెంచుతూ శ్రమ దోపిడీ చేస్తున్నారన్నారు. ప్రభుత్వాలే కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ విధానాలను తీసుకువచ్చి సంఘటిత రంగంలో అసంఘటిత రంగాన్ని సృష్టిస్తున్నారన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులు, అంగన్వాడీ, ఆశ, నేషనల్ హెల్త్ స్కీమ్ తదితర స్కీమ్ వర్కర్లందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేసిన పనికి సరిపడ వేతనాలు చెల్లించకపోవడం, శ్రమ దోపిడీ చేయడం కారణంగానే కంపెనీ యాజమాన్యాలు వేల కోట్లకు పడగలెత్తుతున్నారని ఆయన ఆరోపించారు. ఏఐటియుసి రాష్ట్ర కార్యవర్గ -సభ్యులు బిజి క్లెమెంట్ మాట్లాడుతూ బోనస్లు, రాయల్టీలు, డివిడెండ్స్ సంగతి తర్వాత ముందు నెల నెల జీతాలు -ఇవ్వాలన్నారు. కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ ఉద్యోగులు ప్రతినెల వేతనాల కోసం ఆందోళన చేస్తుంటే పాలకులు మాత్రం తమకేమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. వేతనాలు చెల్లించేందుకు బడ్జెట్ లేదంటున్న ప్రభుత్వాలు సంక్షేమ పథకాల పేర వేల కోట్ల రూపాయలు ఎలా ఖర్చుపెడుతున్నారని ఆరోపించారు. కార్మికులు, ఉద్యోగులు కూడా సమాజంలో భాగమేనన్నారు. మోడీ తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ల వల్ల ఎనిమిది గంటల పని విధానం పోయి పది గంటల పని విధానం వచ్చిందన్నారు. ఏఐటియుసి దీనిని తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 282 జీవోను తక్షణమే రద్దు చేయాలని -ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, కార్యనిర్వాహక అధ్యక్షులు రావి శివరామకృష్ణ, ఉపాధ్యక్షులు నిమ్మటూరి రామకృష్ణ, పేరబోయిన మోహన్రావు, కార్యదర్శులు గుండపొంగు -మల్లేష్, ఎండి జాకీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# నిప్పు అంటించింది బిఆర్ఎస్ వాళ్ళ హ జాగృతి వాళ్ళ హ?



సిద్దిపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 2 విజన్ ఆంధ్ర తెలంగాణలో గత రెండు రోజుల నుండి అసెంబ్లీ సమావేశాల అనంతరం కాలేశ్వరం విషయం నేరుగా సిబిఐకి అప్పగించడంతో ముదిరిన వివాదంగా అనుకుంటున్నారు జనాలు దీనితో కెసిఆర్ కూతురు అయినా కవిత హరీష్ రావు పై సంతోష్ రావు పై వి విమర్శలు చేయడం ఘాటుగా బి.ఆర్.ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేయడంకవిత సస్పెన్షన్ తర్వాత తెలంగాణ భవన్లో మంటలు చెలరేగాయి కొందరు రాజకీయ విశ్లేషకులు ఇది కవిత ను సస్పెండ్ చేసినందుకు తెలంగాణ భవన్ లో మంటలు చెలరేగాయని చెప్తున్నారు ఇంకా ముందు ముందు భారీ మూల్యంచెల్లించుకోవాల్సి వస్తుంది కావచ్చని తెలిపారుఇంక కొందరు ఆడబిడ్డ పాపం తగిలిందని అందుకే %దీ=ా% భవన్ అంటుకుందని అంటున్నారుఏది ఏమైనా ఎందుకుఅంటుకుంటుందో తెలియదు గానీ భారతీయ రాష్ట్ర సమితి భవన్ లో ముందు ముందు ఇంకా అనర్థాలు జరుగుతాయేమో అని ప్రజలనుకుంటున్నారుమొన్నటిదాకా కవితక్కకి చేయి కొట్టిన నాయకులు అటు ఉంటారో ఇటు ఉంటారులి

# నీరజాదేవికి ఘనంగా నివాళులు



ఖమ్మం ఆర్సి, సెప్టెంబర్ 2 (విజన్ ఆంధ్ర) ప్రముఖ విద్యావేత్త, రిటైర్డ్ ప్రిన్సిపాల్ సూర్యదేవర జానకి రామారావు సతీమణి శ్రీమతి నీరజాదేవి రెండు రోజుల క్రితం విజయవాడలో అనారోగ్యంతో కూడిన వయోభారంతో మరణించారు. ఈరోజు ఖమ్మం, ఇందిరానగర్లోని వారి నివాసం నుండి హిందూ స్మశాన వాటిక వరకు అంతిమయాత్ర నిర్వహించారు. అనేకమంది సిపిఎం పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, జర్నలిస్టులు, అధ్యాపకులు, పూర్వాధ్యాపకులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆమెకు ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు సంతాప సానుభూతుల్ని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటి సభ్యులు కళ్యాణం వెంకటేశ్వరరావు, వై విక్రమ్, సిపిఎం సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వర్రావు, మాదినేని రమేష్, దొంగల తిరుపతిరావు, బండారు రమేష్, ఎస్ నవీన్ రెడ్డి, వజీనేపల్లి శ్రీనివాసరావు, రాజారావు, టీఎల్ నర్సయ్య, విద్యాసాగర్రావు, వై కృష్ణయ్య, బోసు, వై.శ్రీనివాసరావు, వికాస్ రెడ్డి, వాసిరెడ్డి వీరభద్రం, తుమ్మల వెంకట్రావు, సామినేని నాగేశ్వరరావు, శ్రీరాములు, వాసిరెడ్డి రవికుమార్, చిత్తూరు నాగన్న, తాళ్లూరి మధు, పుల్లారావు, జూనియర్ అధ్యాపకుల సంఘాల నాయకులు, రిటైర్డ్ కళాశాల అధ్యాపకులు, ప్రముఖ జర్నలిస్టులు కొండూరు వీరయ్య, నూతక్కి భార్గవ్, అర్జున్, కోమటి జయరాం, ఇతర రాజకీయ ప్రముఖులు నివాళ్లు అర్పించారు .

# గంగాపూర్ కు రూ.42 లక్షల మూడ నిధులు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



జడ్చర్ల (విజన్ ఆంధ్ర) జడ్చర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి గంగాపూర్ గ్రామంలో నూతనంగా వేసిన సిసి రోడ్లను, అండర్ డ్రైనేజ్ వ్యవస్థను ప్రారంభించారు. అదేవిధంగా గ్రామంలోని లక్ష్మీ చెన్నకేశవస్వామి దేవాలయం వద్ద నూతన షెడ్‌ను ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈరోజు గంగాపూర్ గ్రామపంచాయతీలో దాదాపు రూ. 81 లక్షల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించామని తెలిపారు. గత ప్రభుత్వంలో గంగాపూర్ గ్రామానికి మూడ నిధులను రాకుండా అడ్డుపడిన దుర్వినియోగాలను ప్రజలు మరచిపోలేరని విమర్శించారు. ప్రజా ప్రభుత్వంలో మీ గంగాపూర్ గ్రామానికి మాత్రమే రూ. 42 లక్షల మూడ నిధులు కేటాయించి అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని స్పష్టం చేశారు. అభివృద్ధి పనులతో పాటు గ్రామంలోని దేవాలయాల అభివృద్ధికి కూడా కృషి చేస్తామని తెలిపారు. గంగాపూర్ ప్రజలకు సమగ్ర అభివృద్ధి అందించడమే తన ధ్యేయమని ఎమ్మెల్యే అన్నారు. చివరగా లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆశీస్సులు జడ్చర్ల నియోజకవర్గ ప్రజలందరికీ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత నరసింహులు, చైర్ పర్సన్ తంగేళ్ల జ్యోతి అల్వాల్ రెడ్డి గారు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆశా వర్కర్స్ కు కనీస వేతనం 20వేల రూపాయలు ఇవ్వాలి

## ఆశా యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వెంపటి గురూజీ



సూర్యాపేట సెప్టెంబర్ 02:(విజన్ ఆంధ్ర)ఆశా వర్కర్స్ కు కనీస వేతనం 20వేల రూపాయలు ఇవ్వాలని బి ర్ టి యు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు,ఆశా యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వెంపటి గురూజీ అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రం అంబేద్కర్ నగర్, గిరినగర్ అర్బన్ హాస్పిటల్ ముందు ఆశా వర్కర్స్ ఆందోళన చేశారు కనీస వేతనం 20 వేల రూపాయలు పెంచాలని ధర్నా చేసి వైద్యాధికారికి ఆశా వర్కర్లు మెమోరాండం అందజేశారు. అనంతరం బి ర్ టి యు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఆశా యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వెంపటి గురూజీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వస్తే ఆశ వర్కర్స్ కు 18వేల రూపాయలు వేతనం ఇస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత కల్పించి అధికారుల వేధింపులు ఆపాలని ఏపి ప్రభుత్వం ఇచ్చిన ప్రకారం ఆరోగ్య బీమా,ప్రమాద భీమా,ఇన్సూరెన్స్ సౌకర్యం 50 లక్షలు ఇవ్వాలని, ఆశా చనిపోతే మట్టి ఖర్చులకు ముప్పై వేలు ఇవ్వాలని, రిటైర్ మెంట్ బెనిఫిట్స్ అయిదు లక్షలు ఇవ్వాలని, అర్హులైన ఆశాలకు వెయిటేజీ ఇచ్చి ఏఎన్ఎం పోస్టుల్లో భర్తీ చేయాలని, ఆశా వర్కర్స్ కు 6 నెలల వరకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలని, ఫిక్సడ్ వేతనం నిర్ణయి%శీ%చాలని ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ సూర్యాపేట పట్టణ అధ్యక్షురాలు జి. సక్కుబాయి,నాగలక్ష్మి, వెంకటరమణ,ఉమ,విజయలక్ష్మి, రెహానా, పర్వీన్, మరియమ్మ, సైదాబాయి, నవ్య,వసంత, కవిత, బుజ్జి నాగపూర్ణిమ,ఉమా నాగమణి, సైదమ్మ,రజిత,సునీత శైలజ, పారిజాత,భవాని తదితరులు పాల్గొన్నారు

# రైతుల సంక్షేమం, పంటల రక్షణ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



ఖమ్మం సెప్టెంబర్ 2 (విజన్ ఆంధ్ర)నిన్న ఒక్కరోజే 9000 మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి సరఫరా ఈ రోజు రానున్న మరో 5000 మెట్రిక్ టన్నులు ఈ యూరియా రైల్వే రేక్ పాయింట్లయిన సనత్ నగర్, వరంగల్, జడ్చర్ల, నాగిరెడ్డిపల్లి, మిర్యాలగూడ, కరీంనగర్, నిజామాబాద్ ప్రాంతాలకు చేరుకుంటుంది. మరో వారం రోజుల్లో 27,470 మెట్రిక్ టన్నుల యూరియా5 రోజులలో పంట నష్టం సర్వే పూర్తి చేయాల్సిందిగా అధికారులకు ఆదేశాలు రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఎరువుల సరఫరా విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు రైతులకు అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచడానికి, కేంద్రంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు ఇంకా, వచ్చే వారం రోజుల్లో కరాయికల్, గంగవరం, ధామ్ర పోర్టుల ద్వారా మరో 27,470 మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి చేరనుంది ఈ ఎరువులను రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా డిమాండ్ కు అనుగుణంగా పంపిణీ ఇటీవల వర్షాల కారణంగా జరిగిన పంట నష్టానికి పరిహారం రైతులకు ఎటువంటి అన్యాయం జరగకుండా, సకాలంలో సహాయం 5 రోజుల్లోపు పంటనష్టంపై పూర్తి నివేదికరాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు

# మంజూరు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగంగా పూర్తయ్యేలా చర్యలు

## రాష్ట్ర హౌజింగ్ ఎండి వి.పి. గౌతమ్



ఖమ్మం బ్యూరో, ఆగస్టు 2 (విజన్ ఆంధ్ర)జిల్లాలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర హౌజింగ్ ఎండి వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం కూసుమంచి మండలం నాయకన్ గూడెం, ఖమ్మం రూరల్ మండలం ఆరేంపుల గ్రామాల్లో హౌజింగ్ ఎండి పర్యటించి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి, లబ్ధిదారులతో ఇంటరాక్ట్ అయ్యారు. ఈ సందర్భంగా హౌజింగ్ ఎండి కూసుమంచి మండలం నాయకన్ గూడెం లో నిర్మాణంలో ఉన్న కె. ఉమ, సిహెచ్. సునీత, వెంకటమ్మ, ఆండాలమ్మ, లలిత, వెంకటరమణమ్మ ల ఇందిరమ్మ ఇండ్లను, ఖమ్మం రూరల్ మండలం ఆరేంపుల గ్రామంలో నిర్మాణాలు పూర్తయిన విజయకుమారి, నరేష్, మమత, రాజ్యం ల ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. లబ్ధిదారులతో నిర్మాణాల్లో ఇబ్బందులు కల్గుతున్నాయా, ఇసుక సరఫరా, ఇటుకల కొనుగోలు, నిర్మాణం ఖర్చు, బిల్లులు జమ అవుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముందు ఎలాంటి ఇంట్లో ఉంటున్నది, మంజూరు మొదలు ఏ దశలోను అధికారులు ఎవరైనా లంచాలు అడుగుతున్నారా అని లబ్ధిదారులను ప్రశ్నించారు. ఇంతవరకు ఎన్ని విడతల డబ్బు ఖాతాల్లో జమ అయింది అడిగి తెలుసుకున్నారు. ఎవ్వరికీ ఒక్క పైసా ఇవ్వాల్సిన అవసరం లేదని, మీ ఖాతాలో జమ మొత్తం ఇంటి నిర్మాణానికి వాడాలన్నారు. ఎంత ఎస్ఎఫ్టి లో ఇల్లు కడుతున్నది, ఇప్పటికి అయిన ఖర్చు, ఇంకనూ అయే ఖర్చు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇసుక ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తుందని, రవాణా ఖర్చులు మాత్రమే లబ్ధిదారులు భరించాలని అన్నారు. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లతో సంతోషం వ్యక్తపరుస్తూ అధికారులు తమ వంతు సహకారం అందిస్తున్నారని అన్నారు. అధికారులు తక్కువ ఖర్చులో నిర్మాణం పూర్తయ్యేలా లబ్ధిదారులకు సహకరించాలన్నారు. పంచాయతీ కార్యదర్శులకు ఇందిరమ్మ ఇండ్ల విషయమై సంపూర్ణ అవగాహనకు శిక్షణ ఇవ్వాలన్నారు. ఒకరి కంటే ఎక్కువ మందిని గ్రూప్ గా ఏర్పాటు చేసి, ఇటుక, సిమెంట్, ఐరన్, తదితర నిర్మాణ సామాగ్రి బల్క్ గా తక్కువ రేట్ లో ఇప్పించేలా చర్యలు చేపట్టాలన్నారు. నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లు వేగంగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. హౌజింగ్ ఎండి పర్యటన సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, తహశీల్దార్లు రవికుమార్, రాంప్రసాద్, ఎంపిడివోలు రామచందర్, శ్రీదేవి, అధికారులు, తదితరులు ఉన్నారు.

# క్రాంతి కాలనీ రోడ్ నం.1లో ఘనంగా గణేష్ ఉత్సవాలు



కెమ్మసారం రాజు ( గోల్డ్ ) మంజుల దంపతుల ఆధ్వర్యంలో అన్నదానం

బోడుప్పల్, సెప్టెంబర్ 02(విజన్ ఆంధ్ర):బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని క్రాంతి కాలనీ రోడ్ నం.1లో శ్రీశ్రీశ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఏడవ రోజు మంగళవారం కెమ్మసారం రాజు ( గోల్డ్ ) మంజుల కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్ ను ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో పల్సం సోమన్న గౌడ్ ఈదుల రాజు గౌడ్ క్రాంతి కాలనీ పెద్దలు, స్థానిక నాయకులు, భక్తులు పాల్గోన్నారు.

# బిఆర్ఎస్ పై కాంగ్రెస్ చేస్తున్న కుట్రలను తిప్పికొడతం

## బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గాదె సత్యం

## మంచిర్యాల లో బిఆర్ఎస్ నాయకుల నిరసన



మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబర్ 02,(విజన్ ఆంధ్ర)బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మంచిర్యాల మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు ఆదేశానుసారం జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తాలో మంగళవారం పార్టీ పట్టణ అధ్యక్షులు గాదె సత్యం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్ట్ పైన,కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను ఖండిస్తూ మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. కేంద్రంలోని బిజెపి,రాష్ట్రంలోని కాంగ్రెస్ చేస్తున్న కుట్రలు అని ఆరోపించారు. అధికారం లోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా ఇంతవరకు ఏ ఒక్క హామీ నెరవేర్చ లేదని కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డారు. రాష్ట్రంలో అభివృద్ధి కుంటు పడిందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పాలన చేత కావడం లేదని ఆరోపించారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలు సుభిక్షం గా ఉన్నారని తెలిపారు. తెలంగాణ ఉద్యమ నేత,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మళ్లీ రాష్ట్ర ముఖ్యమంత్రి గా కావాలని ప్రజలు కోరుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం లో ప్రాజెక్టుల నిర్మాణం కోసం కేసీఆర్ అహర్నిశలు కృషి చేశారని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం లో రాష్ట్రంలోని ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు,టిబిజికేఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీజేఎఫ్ నగర మహాసభలను జయప్రదం చేయండి

## టియుడబ్ల్యూజే టీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ పిలుపు




ఖమ్మం ఆర్ సి, సెప్టెంబర్ 2 (విజన్ ఆంధ్ర)ఈనెల 5వ తేదీన జరిగే తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టి జె ఎఫ్) ఖమ్మం నగర మహాసభలను విజయవంతం చేయాలని, ఈ సభలకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని టి యు డబ్ల్యూ జే (టి జే ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు పిలుపునిచ్చారుఖమ్మం ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఖమ్మం నగర కమిటీ, ప్రెస్ క్లబ్ కమిటీ, ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ జర్నలిస్టు ఫోరం ముందుండి పోరాడుతుందని, ప్రధానంగా ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారం కోసం దశల వారి ఆందోళనలకు సిద్ధం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అక్రిడేషన్ ల ప్రక్రియకు కాలయాపన చేయకుండా త్వరితగతిన అక్రిడేషన్లు ఇవ్వాలని, అదే విధంగా హెల్త్ కార్డులను అర్హులైన జర్నలిస్టులకు అందే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాల సాధన కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధమని, యూనియన్ పక్షాన చేపట్టే ఆందోళనలో ప్రతి జర్నలిస్టు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈనెల 5 న ఐఎంఏ హాల్లో జరిగే యూనియన్ నగర మహాసభలను విజయవంతం చేయాలని ఈ కార్యక్రమానికి జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈ మహాసభలకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని కావున ఈ సభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జె (టి జె ఎఫ్) ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు వెలుగు ప్రశాంత్ రెడ్డి, మందుల ఉపేందర్, వనం నాగయ్య, సీనియర్ జర్నలిస్ట్ రామిశెట్టి విజేత, మందటి రమణ,చక్రవర్తి, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు యలమందల జగదీష్, కార్యదర్శి కర్రిషా అశోక్, నాయకులు సంతోష్, పి.పానకాల రావు, మీడియా ఇంచార్జ్ తిరుపతిరావు, అప్పారావు, ఇసాంపల్లి వెంకటేశ్వర్లు, మోహన్, వెంకటకృష్ణ, గోవింద్, పులి శ్రీను, నల్లమోతు శ్రీనివాస్ , వెంకటరెడ్డి , ప్రభాకర్ రెడ్డి,రోజా, పెంటి వెంకటేశ్వర్లు, కుమార్, ఉపేందర్, ఎస్ డి యాదగిరి, శ్రీధర్, నున్న నాగేశ్వరరావు, రాయల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యల కు పాల్పడటం సరికాదు

## మండల ప్రధాన కార్యదర్శి సులువ జనార్దన్



జన్నారం, సెప్టెంబర్ 02 (విజన్ ఆంధ్ర) : కేసీఆర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడ టం సరికాదని బీఆర్ ఎస్ పార్టీ జన్నారం మండల ప్రధాన కార్యదర్శి సులువ జనార్దన్ అన్నారు. మా జీ ముఖ్యమంత్రి కేసీఆర్ తో పాటు పార్టీ నాయకులపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కక్ష సాధింపు చర్య లకు బీఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కల్వకుం ట్ల తారకరామారావు ఆదేశాల మేరకు ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జి భూక్య జాన్సన్ నాయక్ పి లుపు మేరకు బీఆర్ ఎస్ మండల శాఖ ఆధ్వర్యం లో మండలకేంద్రంలోని ప్రధాన రహదారిపై రాస్తా రోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండ ల ప్రధాన కార్యదర్శి సులువ జనార్దన్ మాట్లాడు తూ తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు తన ప్రాణాల ను సైతం లెక్కచేయకుండా పోరాడి తెలంగాణ తొ లి ముఖ్యమంత్రిగా రాష్టాన్ని అన్ని విధాలా అభి వృద్ధి చేసిన మాజీ ముఖ్యమంత్రి బీఆర్ ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావుపై అధికార కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాజకీయంగా ఎదుర్కోలేక కాళేశ్వరం డ్యామ్ పేరుతో ఆయనపై కక్ష సాధింపు ధోరణిలో చర్యలు చేపట్టడం చాలా బాధాకరమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ కక్ష సాధిం పు ధోరణిని మానుకోవాలని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం అయిందని ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని మా పార్టీ ఆధ్వ ర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నందుకు మా పార్టీ నాయకులపై మా పార్టీపై కక్ష కట్టి ఈ వి ధంగా అనిచివేయాలని చూస్తున్నారని ఆయన తె లిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర మండల జిల్లా నాయకులు సిటీ మల్ల భరత్ కు మార్ జాడి గంగాధర్, మున్వర్ అలీ ఖాన్, ఫజల్ ఖాన్, సుతా రి వినయ్, రాగుల శంకర్, ఆంధ్ర పురుషోత్తం, ఒల్లా ల నర్సాగౌడ్, దుమల్ల ఎల్లయ్య, మెంగని సదన్న, రవీందర్, సాయి, రాజు నాయక్ సత్యం, తదిత రులు పాల్గొన్నారు.

## దేవరకొండ డివిజన్ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులను కల్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు

నల్గొండ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 2(విజన్ ఆంధ్ర): రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల దృష్ట్యా దేవరకొండ డివిజన్ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల ప్రచురణను చేయాలని, అన్ని పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులను కల్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. మంగళవారం ఆమె ఆర్ డి ఓ కార్యాలయంలో గ్రామ పంచాయతీ ఎన్నికల ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాల ప్రచురణ, పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలు, , ఇందిరమ్మ ఇండ్లు,జాతీయ కుటుంబ ప్రయోజన పథకం, వీధి కుక్కల పై అవగాహన అంశాలపై సమీక్షించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో తుది ఓటరు జాబితాను మంగళవారమే ప్రచురించాలని ఆదేశించారు. అలాగే పోలింగ్ కేంద్రాల జాబితాను సైతం ప్రచురించాలని చెప్పారు. ఎక్కడైనా తాత్కాలిక పోలింగ్ కేంద్రాల అవసరం ఉంటే వెంటనే ప్రతిపాదించాలన్నారు. ఆయా పోలింగ్ కేంద్రాల వారిగా ఓటర్లు, పోలింగ్ కేంద్రంలో ప్రస్తుతం ఉన్న మౌలిక వసతులను క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించాలన్నారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం పై సమీక్షిస్తూ తహసీల్దారులు, ఎంపీడీవోలు గ్రామాల నుండి దరఖాస్తులను స్వీకరించడమే కాకుండా, త్వరగా పరిశీలించి ఆర్ డి ఓ కు పంపించాలన్నారు. ఆర్డీఓ వీటన్నింటిని పూర్తిస్థాయిలో విచారించి డిఆర్ఓ లాగిన్ కు పంపించాలని చెప్పారు. ఏప్రిల్ ఒకటి, 2017 నుండి కుటుంబ పెద్ద మరణించి ఉంటే కుటుంబం ఈ పథకం కింద దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని ఆమె తెలిపారు. ఈ పథకం కింద ఒకేసారి 20వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించడం జరుగుతుందన్నారు. వీధి కుక్కలపై అవగాహనను కొనసాగించాలని, ప్రజలు వీధి కుక్కల బారిన పడకుండా మున్సిపల్, గ్రామీణ ప్రాంతాలలో పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని, ముఖ్యంగా మున్సిపల్, గ్రామీణ ప్రాంతాలలో పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని, పాఠశాల విద్యార్థుల కు అవగాహన కల్పించాలని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇందిరమ్మ ఇండ్లపై సమీక్షించారు. దేవరకొండ ఆర్ డి ఓ రమణారెడ్డి ,జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య ,జెడ్పిసిఈఓ శ్రీనివాసరావు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు హాజరయ్యారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆర్ డి ఓ కార్యాలయ ఆవరణలో వీధి కుక్కల పై అవగాహన కై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ బ్యానర్ ను పరిశీలించారు.

# పంట నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందిస్తాం

## రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద



మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబర్ 02,(విజన్ ఆంధ్ర)ఇటీవల ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాల కారణంగా జిల్లాలో పంట నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. మంగళవారం జిల్లాలోని చెన్నూర్ మండలం సుందర శాల గ్రామంలో కాళేశ్వరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ వలన నష్టపోయిన పంట పొలాలను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ భారీ వర్షాలు, వరదల కారణంగా పంట నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ కారణంగా గత 5 సంవత్సరాల నుండి రైతులు పంట నష్టపోతున్నారని, గత సంవత్సరం కూడా పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించడం జరిగిందని తెలిపారు. చెన్నూరు ప్రాంతంలో ప్రాజెక్టు లేని సమయంలో కూడా రైతులు సాధారణం కంటే 70 శాతం అధికంగా పంట దిగుబడి సాధించారని, ఇలాంటి సందర్భంలో ఈ సంవత్సరం పంట నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం చేసే విధంగా నష్టపరిహారం అందిస్తామని తెలిపారు. సుమారు 200 ఎకరాల మేర పంట నష్టం జరిగినట్లు రైతులు రాష్ట్ర మంత్రి దృష్టికి తీసుకురాగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారుల సమన్వయంతో స్పష్టమైన నివేదికలు రూపొందించి, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిహారం మంజూరు అయ్యే విధంగా కృషి చేస్తామని తెలిపారు. దుగ్నేపల్లి గ్రామపంచాయతీలోని పెద్దగూడెం, నారాయణపూర్ గ్రామాలలో పర్యటించి ప్రజలకు అందుతున్న ప్రభుత్వ పథకాలు, సౌకర్యాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తూ అభివృద్ధి, సంక్షేమ పథకాలను మారుమూల గ్రామాల వరకు అమలు చేస్తుందని తెలిపారు. గ్రామంలో నీటి అవసరాలను తీర్చేందుకు బోర్ వెల్ లు, ఇతర సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు ప్రజల ఆరోగ్యం దృష్ట్యా పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టడం జరుగుతుందని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో అవసరమైన మందులు అందుబాటులో ఉంచి ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందించడం జరుగుతుందని, వ్యాధుల వ్యాప్తిని నియంత్రించేందుకు పాటించవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం కోటపల్లి మండలం అన్నారం గ్రామంలో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా అధికార యంత్రాంగం ప్రజలకు అందుబాటులో ఉంటూ అత్యవసర సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. లోతట్టు, వరద ప్రభావితం ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాసం కల్పించడం జరిగిందని తెలిపారు. గ్రామ పంచాయతీల పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, వర్షపు నీరు నిలువ ఉండకుండా అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త చర్యలతో పాటు ప్రజా రక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అంతకు ముందు చెన్నూర్ పట్టణంలోని శాసనసభ్యుల క్యాంపు కార్యాలయంలో కొలువుదీరిన గణనాథుడికి రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా, సంతోషంగా ఉండాలని కోరుతూ ప్రత్యేక పూజలు చేశారుఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి వైద్య సేవలు అందించడం కోసం నిబద్ధతతో ముందుకు సాగుతున్నాం

## రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 02 (విజన్ ఆంధ్ర):మహబూబాబాద్ పట్టణంలోని మెడికల్, నర్సింగ్ కాలేజ్ ప్రారంభోత్సవ మంగళవారం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీరాజ్, దేవాదాయ అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ.. మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో 186 కోట్ల వ్యయంతో ప్రభుత్వ మెడికల్, నర్సింగ్ కాలేజ్, 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్, బాలికలు,బారుల, హాస్టల్ ప్రారంభించి, మూడవ సంవత్సరం చదువుతున్న దమయంతి, స్వాతి, ప్రకాష్ పాండే, మైదేహి వర్మ, అనీషా, యతేశం, తదితర వైద్య విద్యార్థిని,విద్యార్థులతో స్వయంగా మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఆదివాసి ప్రాంతాల్లో వైద్య సేవలు అందించడం కోసం ప్రభుత్వం పత్యేక ప్రణాళిక చేపట్టిందని అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా వైద్య కళాశాలలు (16) ప్రభుత్వ నర్సింగ్ కాలేజీలు నిర్మించి ప్రతి ఒక్కరికి వైద్య సేవలు అందించడం కోసం నిబద్ధతతో ముందుకు సాగుతుందని అన్నారు.రాష్ట్రంలోని అన్ని వైద్య కళాశాలలో మౌలిక వసతుల కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. వైద్య విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నర్సింగ్ కాలేజీల ద్వారా విద్యార్థిని విద్యార్థులకు ఉపాధి కల్పించడం కోసం ఇతర దేశాల భాషలపై నైపుణ్యత కల్పించడం కోసం వినూత్న కార్యక్రమం చేపడుతుందన్నారు. తద్వారా ఆర్థికంగా స్థిరపడతారని అన్నారు,ఎన్సిడి నీ నియంత్రించాలని అందుకు వైద్యశాఖ కృషి చేయాలన్నారు, అవయవాల మార్పిడి ద్వారా ఈస్టర్న్ తెలంగాణ హబ్ గా మారాలని సూచించారు. వైద్య రంగంలో నూతన టెక్నాలజీ వినియోగించి ముందుకు సాగాలన్నారు. జిల్లా కేంద్రంలో క్యాన్సర్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్య, వైద్యంకు కోసం ప్రత్యేక కార్యచరణ ద్వారా క్షేత్రస్థాయిలో ఆసుపత్రులు విద్యాసంస్థలు అభివృద్ధికి పకడ్బందీ ప్రణాళికతో అభివృద్ధి, సంక్షేమంపై ముందుకు సాగుతుందని, జిల్లాకు (18) టన్నుల యూరియా రావడం జరుగుతుందని ప్రతి ఒక్క రైతుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం కేంద్రంతో చర్చలు జరిపి మరింత యూరియా కోటాను సాధించడం కోసం మంత్రివర్గం ఢిల్లీకి వెళ్లనుందని ఆయన చెప్పారు, వైద్య ఆరోగ్య శాఖ బలోపేతానికి పదోన్నతులు కల్పించి అవసరం ఉన్న మౌలిక వసతులను ఏర్పాటు చేయడం కోసం కృషి చేస్తామని తెలిపారు.రాష్ట్ర అటవీ,దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికి ఆరోగ్యం బాగుగా ఉంటేనే ఏదైనా చేయగలమని అందుకోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకొని వైద్యశాఖ బలోపేతానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ లో వైద్యుల పోస్టులను భర్తీ చేయాలని మంత్రిని కోరారు.ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. మహబూబాబాద్ జిల్లా గిరిజన ప్రాంతం కాబట్టి పూర్తిస్థాయిలో అధిక నిధులు కేటాయించి జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని అందులో భాగంగానే వైద్య,నర్సింగ్ కళాశాలు నిర్మించి మౌలిక వసతులను కల్పించడం జరుగుతుందని అన్నారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గూడూరును అపరేట్ చేయాలని, నెల్లికుదురు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జేఎన్టీయూ, జూనియర్ కాలేజీలు, పాఠశాలలు, స్టేడియం, మహబూబాబాద్ జిల్లా సమగ్ర అభివృద్ధికి పక్కా ప్రణాళికతో ముఖ్యమంత్రి ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు.ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, జిల్లా అభివృద్ధికి వైద్య ఆరోగ్యశాఖ, రెవెన్యూ హౌసింగ్ సమాచార శాఖ, అటవీ దేవదాయ శాఖ మంత్రులను కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో (రెవెన్యూ) కె. అనిల్ కుమార్, డిఎంఈ డాక్టర్ కె. నరేంద్ర కుమార్, ఎన్ఎంసి రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ విమల తమస్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లకావత్ వెంకట్, ప్రభుత్వ హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్లగొండ, ఆర్ సి సెప్టెంబర్ 02 (విజన్ ఆంధ్ర) : వినాయక నిమజ్జనానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని వల్లభ రావు చెరువులో నిమజ్జనం జరిగే ప్రాంతాన్ని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి పరిశీలించారు. ఈనెల 5 న గణేష్ నిమజ్జనం జరగనున్న దృష్ట్యా వల్లభ రావు చెరువుతోపాటు, హలియా సమీపంలోని 14 వ మైలురాయి వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు.వినాయక విగ్రహాల నిమజ్జనానికి క్రేన్ల ఏర్పాటు,గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని, అవసరమైనంత వెలుతురు ఉండేలా లైటింగ్,తాగు నీరు,బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవార్,ఆర్ డి ఓ వైఅశోక్ రెడ్డి,డి ఎస్ పి శివరాం రెడ్డి,మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ ,తదితరులు ఉన్నారు.

## శ్రీ ఓం గణేష్ మండలి యందు అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ , పోలీస్ కమిషనర్



నిజామాబాద్ సెప్టెంబర్02:(విజన్ ఆంధ్ర)పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో గల శ్రీ ఓం గణేష్ మండలి వద్ద మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిధిలుగా ,నిజామాబాద్ జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, పాల్గోన్నారు.మొదట పూజా కార్యక్రమం అనంతరం నిజామాబాద్ జిల్లా కలెక్టర్ ,పోలీస్ కమిషనర్ కలిసి అన్నదాన కార్యక్రమం లో పాల్గోని వచ్చినటు వంటి వారికి స్వయంగా భోజనం వడ్డించడం జరిగింది. ఈ అన్నదాన కార్య క్రమంలో పెద్ద మొత్తంలో స్నేహ సొసైటీ విధ్యార్దులు , పోలీస్ సిబ్బంది, సామన్య ప్రజలు హజరు కావడం జరిగింది.ఈ కార్యమ్రం లో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ దినేష్ , అదనపు డి.సి.పి ( అడ్మిన్ ) జి.బస్వా రెడ్డి , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ రాజశ్రీ , ఏడి ఫిషారీస్ ఆంజనేయులు , నిజామాబాద్ ఏసిపి రాజా వెంకట్ రెడ్డి, ట్రాఫిక్ ఏసిపి మస్తాన్ అలీ , రిజర్వు ఇన్స్పెక్టర్స్ లు , ఆర్.ఎస్.ఐలు , ఏ.ఆర్ హెడ్ క్వార్టర్ సిబ్బంది, రేంజ్ కార్యాలయం సిబ్బంది , పోలీస్ కమిషనరేట్ కార్యాలయం సిబ్బంది , పోలీస్ గణేష్ మండలి సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## నందీశ్వర గణేష్ మండలి వద్ద గణపతి రుద్ర హోమం

### ప్రత్యేక పూజలు నిర్వహించిన సీఐ, ఎంవిఐ. మరియు పాత్రికేయులు

నిజామాబాద్ సెప్టెంబర్ 02:(విజన్ ఆంధ్ర)ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని పెర్కిట్ కుక్కల గుట్ట, 20వ వార్డు నందీ కాలనీలో గల నందీశ్వర గణేష్ మండలి వద్ద మంగళవారం రోజు గణపతి, రుద్ర హోమాలను సిద్ధుల గుట్ట ప్రసాద్ పంతులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కుల మతాలకు అతీతంగా 20వ వార్డు కౌన్సిలర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ మున్నుభాయ్, గణపతి విగ్రహ దాతగా ఉండడం చాలా ఆనందదాయకం. వారికి కాలనీవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆర్మూర్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ సిఐ పి సత్యనారాయణ గౌడ్, ఆర్మూర్ డివిజన్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాహుల్ కుమార్ హాజరై విగ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజలు పాల్గొన్న పాత్రికేయులు రాజేశ్వర్ గౌడ్, పద్మారావు, పొట్టి మురళి, రాజేష్, దినేష్, సాయి, రాజేందర్, కేతన్, చేతన్. అనంతరం నందీశ్వర గణేష్ మండలి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నందీశ్వర గణేష్ మండలి సభ్యులు పింజ సుదర్శన్, తోపారం శ్రవణ్ కుమార్, బత్తుల సంతోష్, కోటగిరి స్వామి కుమార్, అలుక రాము గౌడ్, సంతోష్, గోపి, పింజ రుద్రాన్ష్, బత్తుల కౌశిక్, దేవాన్ష్, అన్విక్ తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్2(విజన్ఆంధ్ర)డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పండ్ల రాజు మాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఫీజు రియంబర్స్మెంట్ ద్వారా విద్యార్థులకు ఎన్నో ఉన్నత చదువులను అందించిన గొప్ప నాయకుడు అలాగే రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా కార్పొరేట్ హాస్పిటల్ పేద ప్రజలు చికిత్స చేయించుకునేలా రూపొందించారు.అలాగే ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు ద్వారా కామారెడ్డి నియోజకవర్గ రైతుల కష్టాలను తీర్చాలని ప్రయత్నం చేసినాడు రైతు రుణమాఫీ కూడా చేయడం జరిగిందని అదేవిధంగా పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని ఎన్నో సౌకర్యాలు కల్పించిన గొప్ప నాయకుడు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోనె శ్రీనివాస్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గుడుగుల శ్రీనివాస్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంపరి లక్ష్మణ్, కారంగుల అశోక్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు చాట్ల రాజేశ్వర్ ,కన్నయ్య, రవీందర్ గౌడ్ ,గణేష్ ,తేజపు ప్రసాద్ ,ప్రసన్న ,భుఖ్య రాజు ,జమీల్ ,పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు సిరాజుద్దీన్, పడిహార్ కిరణ్,రవి ఎజాజ్ ,తాహెర్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ మంత్రిని కలిసిన ఆర్మూర్ కాంగ్రెస్ నాయకులు





నిజామాబాద్ సెప్టెంబర్ 02:( విజన్ ఆంధ్ర) ఆర్మూర్ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసినతెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వినయ్ రెడ్డి, ఆర్మూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్ లు హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారిని మంత్రి నియోజకవర్గంలో యూరియా పంపిణీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. యూరియా రైతులకు సరిపడా ఇస్తున్నామని వారు మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పండిత్ పవన్, ముల్లంగి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు గుణాత్మక విద్యా బోధన అందించాలి

### – జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి జిల్లా సెప్టెంబర్ 02(విజన్ ఆంధ్ర ప్రతినిధి) ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు గుణాత్మక విద్యా బోధన అందించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.మంగళవారం వనపర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. ఈ విద్యా సంవత్సరంలో జిల్లా నుండి పదవ తరగతిలో ఏ ఒక్క విద్యార్థి ఫెయిల్ కాకుండా ఉపాధ్యాయులు గుణాత్మక విద్యా బోధనలు అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. పదవ తరగతి విద్యార్థులలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. పాఠశాలను తిరిగి పరిశీలించిన కలెక్టర్ పాఠశాలలో అదనపు గదుల నిర్మాణానికి రూ. 31 లక్షలు ఉన్నాయని వాటితో అదనపు గదులు నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని ఎ. ఈ ను ఆదేశించారు. ప్రస్తుతానికి బాలభవన్ భవనాన్ని కూడా తాత్కాలికంగా తరగతి గదులుగా వాడుకోవాలని సూచించారు. ఖాన్ అకాడమీ కంప్యూటర్ తరగతులను సద్వినియోగం చేసుకోవాలిసామాన్య శాస్త్రం, గణిత శాస్త్రం విద్యను బాగా నేర్చుకునేందుకు ఖాన్ అకాడమీ ద్వారా ఏర్పాటు చేసిన కంప్యూటర్ విద్యను విద్యార్థులకు అందించాలని కలెక్టర్ ప్రధానోపాధ్యాయిని ఆదేశించారు. బాలికల ఉన్నత పాఠశాలలో ఇప్పటికె కంప్యూటర్లు, అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసినందున అవసరమైన విద్యను విద్యార్థులకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. బాలభవన్ కేంద్రంలో నటరాజ విగ్రహానికి పూజలు చేసిన కలెక్టర్ బాల భవన్ భవనాన్ని ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్ అక్కడ నాట్య శిక్షణ పొందుతున్న విద్యార్థులను చూసి ఆనందం వ్యక్తం చేశారు. బాల భవన్ లో ఏ వయసు పిల్లలకు సాంస్కృతిక కార్యక్రమాలు నేర్పిస్తారు, ఏ ఏ సమయాల్లో నేర్పిస్తారు అనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన నటరాజ విగ్రహానికి దీపం వెలిగించి పూజలు చేశారు. అనంతరం విద్యార్థులతో ఫోటో దిగారు. జిల్లా విద్యా శాఖ అధికారి అబ్దుల్ ఘని, ఎ.యం.ఓ మహానంది, మండల విద్యా అధికారి మద్దిలేటి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యం. ఉమాదేవి, ఉపాధ్యాయులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## మహానేత స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి

### – ఎమ్మెల్యే మేఘారెడ్డి



వనపర్తి జిల్లా సెప్టెంబర్ (విజన్ ఆంధ్ర ప్రతినిధి)ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాజీ ముఖ్యమంత్రిస్వర్గీయ డా. వైయస్ . రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా వనపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆయన సేవలను ఆయన కొనియాడారు. మంగళవారం హైదరాబాద్ మాదాపూర్ లో గల కార్యాలయంలో వైయస్ ఆర్ చిత్రపటానికి ఆయన పూలమాలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా కొనసాగిన కాలంలో108 అంబులెన్స్ సర్వీసులను ప్రవేశపెట్టి మనిషికి అత్యవసర వైద్య సేవలు అందించిన గొప్ప నాయకుడ వైయస్సార్ అని ఆయన అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీతో నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించిన ప్రజాపక్షపాతి వైయస్ రాజశేఖర్ రెడ్డి గారిని ఆయన గుర్తుకు చేసుకున్నారు. రైతు పక్షపాతిగా ఉచిత విద్యుత్ అందించాడు. రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తులను చేశారన్నారు. ఉన్నత చదువులు చదివే విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ చేసి ఎంతోమంది విద్యార్థులకు విద్యాపరమైన చేయూతనందించిన మహా నాయకుడని ఆయన పేర్కొన్నారు.మహిళలకు పావుల వడ్డీ రుణాలు అందించారు. ఇలా నిరుపేదలకు ఉపయోగపడే ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయిన దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆయన మనస్ఫూర్తిగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, ఎస్ ఎల్ ఎన్ రమేష్, ఆర్యభవన్ శీను, కొత్తకోట శేఖర్ లు పాల్గొన్నారు

## అభివృద్ధి పనులను శరవేగంగా పూర్తి చేయాలి

### కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి




నిజామాబాద్, సెప్టెంబర్ 02 :( విజన్ ఆంధ్ర) నిజామాబాద్ జిల్లాలో వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను తక్షణమే ప్రారంభించి శరవేగంగా పూర్తి చేయించాలని కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. నిజామాబాద్ నగర పాలక సంస్థతో పాటు బోధన్, ఆర్మూర్, భీమ్గల్ మున్సిపల్ పట్టణాలలో డబుల్ బెడ్ రూం ఇళ్లకు సంబంధించిన పెండింగ్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ లతో కలిసి అధికారులతో ఇందిరమ్మ ఇళ్లు, డబుల్ బెడ్ రూం ఇళ్ల అసంపూర్తి పనులు, ఇతర పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చే నాటికే సాధ్యమైనంత వరకు పెండింగ్ పనులను పూర్తి చేసి, ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలని సూచించారు. అర్బన్ ఏరియాలలో పెండింగ్‌లో ఉన్న రెండు పడక గదుల ఇళ్ల సదుపాయాల కల్పన పనులను పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ కనెక్షన్లు, మంచినీటి సరఫరా, రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాల కల్పన పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. అలాగే, ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ పై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అన్నారు. మంజూరీ తెలుపబడిన లబ్ధిదారులు అందరూ తక్షణమే మార్కింగ్ చేసుకుని ఇంటి నిర్మాణం చేపట్టేలా చొరవ చూపాలని అన్నారు. లబ్దిదారులకు ఐకేపీ, మెప్మా ద్వారా విరివిరిగా రుణాలు మంజూరయ్యేలా చూడాలన్నారు. అదేవిధంగా అసంపూర్తిగా ఉన్న ఆరోగ్య ఉప కేంద్రాలు, అంగన్వాడీ సెంటర్ల భవనాల నిర్మాణాలు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించాలని సూచించారు. ఈ సందర్భంగా ఒక్కో శాఖ వారీగా పనుల ప్రగతిని కలెక్టర్ సమీక్షిస్తూ, అధికారులకు సూచనలు చేశారు. సమీక్షలో జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, హౌసింగ్ పీ.డీ పవన్ కుమార్, డీపీఓ శ్రీనివాస్, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ తదితరులు పాల్గొన్నారు.

విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
బుధవారం 03-09 -2025


# పెండింగ్ ఉన్న స్కాలర్షిప్ పీస్ రివర్స్మెంట్ విడుదల చేయాలి

**సంక్షేమ హాస్టల్లోనే మెస్ కాస్మొస్టిక్ చార్జీలు విడుదల చేయాలని**

**జిల్లా కేంద్రంలోని ఎస్సీ ఎస్ఎంఎచ్ హాస్టల్ మంజూరు చేయాలని కలెక్టరేట్ ముట్టడించిన ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులు**

**ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జాగటి రవి తేజ టి.ఎల్ రవి.**



ములుగు నవంబర్ 02,(విజన్ ఆంధ్ర) : పెండింగ్ ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీమార్స్మెంట్ విడుదల చేయాలని ములుగు జిల్లా కేంద్రంలోని ఎస్ఎంఎస్ హాస్టల్ మంజూరు చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ములుగు కలెక్టరేట్ ముట్టడించడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జాగటి రవితేజ, టిఎల్ రవి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు 8150 కోట్ల పైచిలుకు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రిబర్స్మెంట్ విడుదల గాక పేద మధ్యతరగతి విద్యార్థులకు చదువులు మార్గమధ్యలో ఆగిపోతున్నాయి అన్నారు. దాంతోపాటు సంక్షేమ హాస్టల్లోనే 7,8 పెండింగ్లో ఉన్న మెస్ కాస్మోటిక్ చార్జీలు విడుదల గాక సంక్షేమ హాస్టల్ వార్డెన్ లు అప్పుల అయి వడ్డీలు విపరీతంగా పెరుగుతున్నాయని పలుమార్లు అధికారులు తెలియజేసిన గాని వార్డెన్లు సమస్య పరిష్కరించడం లేదని వారి డిమాండ్ చేశారు. ఏటూరు నాగారం మండల కేంద్రంలో చుట్టుపక్కల ఐదు మండలాలు ఉంటాయి వాజేడు ,వెంకటాపురం , కన్నాయిగూడెం ,మంగపేట ఏటూర్ నాగారం డిగ్రీ ఐటిఐ జూనియర్ కళాశాలకు ఆ మండలాలలో వేలాది మంది చదువుకోటానికి విద్యార్థులు వస్తుంటారు. ఆ విద్యార్థులకు ఎస్సీ బీసీ విద్యార్థులకు కళాశాల హాస్టల్ లేక చదువులు మార్గమ విద్యలు ఆగిపోతున్నాయి అన్నారు. అదేవిధంగా జిల్లావ్యాప్తంగా కళాశాల పాఠశాల సమయంలో బస్సు సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు లేనిపక్షంలో భవిష్యత్తులో ఇంకా ఉద్యమాలు ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సాదు రాకేష్, కోగిల బాలు, జిల్లా సహాయ కార్యదర్శి మోరే లక్ష్మణ్, స్వామి , ధనుష్ ములుగు మండల కార్యదర్శి దీకొండ భరత్, నాయకులు సాయి చరణ్, అరుణ్, అరుణ్, రాజ్ కుమార్, పూర్ణచందర్ పాల్గొన్నారు

# రోడ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్


నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 02,(విజన్ ఆంధ్ర): ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బ తిన్న ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, నీటిపారుదల శాఖ కు సంబంధించిన బీటీ,మట్టి రోడ్లను మంగళ వారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. ముందుగా జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి ఆర్డిఓ ఆఫీస్,పాత బస్టాండ్ మీదుగా పళ్ళా బ్రిడ్జ్,ఎంబీ చర్చి ఆర్ అండ్ బీ రోడ్డు ను చూశారు. అటు నుంచి ఎక్లాస్ పూర్ మార్గంలోని లోకపల్లి లక్ష్మమ్మ గుడికి వెళ్ళే మట్టి రోడ్డును పరిశీలించారు. ఇటివలే లోకపల్లి లక్ష్మమ్మ జాతరకు ముందు ఆ రహదారిని మట్టి వేసి చదును చేయగా వారం క్రితం కురిసిన వర్షాలకు ఆ మట్టి రహదారి కొంచెం దెబ్బతిన్నదని,పై నుంచి వచ్చే వాన నీరు రహదారి పైకి చేరకుండా చిన్న కల్వర్టు మాదిరిగా పైపులు వేయాలంటే రహదారి పక్కన ఉన్న వెంచర్ యజమాని నిరాకరిస్తున్నాడని పీఆర్ ఈ ఈ హీర్యా నాయక్ కలెక్టర్ కు తెలిపారు. స్పందించిన కలెక్టర్ ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని సూచించారు. జాతరకు ఎంత మంది భక్తులు వస్తారని ప్రశ్నించగా దాదాపు 50 నుంచి 60 వేల మంది వస్తారని లోకపల్లి ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఇటీవలే జాతర జరిగిందని వారు చెప్పారు. అనంతరం కలెక్టర్ ఊట్కూరు మండలం వల్లంపల్లి గ్రామానికి వెళ్లే మట్టి రహదారిని పరిశీలించారు. వర్షం వస్తే ఆ రహదారి చిత్తడిగా మారుతుందని, తాత్కాలిక మరమ్మతు పనులు చేస్తామని పంచాయతీ రాజ్ అధికారులు తెలపగా,ఇంతకు ముందు ఆ రహదారి మరమ్మతులకు ఎన్ని నిధులు మంజూరు అయ్యాయి? ఇంకా ఎన్ని మిగిలి ఉన్నాయి అనే వివరాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. చివరగా పట్టణంలోని యాదగిరి రోడ్డు మార్గంలో గల కొత్త కాలనీ కి వెళ్ళే దారిలో ఉన్న లోలెవల్ కల్వర్టును కలెక్టర్ పరిశీలించారు. ఇటీవలే ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు వాన నీరు కల్వర్టుపైకి చేరి రాకపోకలు నిలిచి పోయాయని,స్థానిక



ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి చొరవతో అవతలి వైపు నుంచి తాత్కాలిక దారిని ఏర్పాటు చేయడం జరిగిందని ఆ కాలనీ వాసులు కలెక్టర్ కు తెలిపారు. అయితే కల్వర్టు కింద నుంచి వాన నీరు ముందుకు పోకుండా ప్లాస్టిక్ వ్యర్థాలు,ముళ్ళ పొదలు ఉన్నాయని వాటిని తొలగింపజేయాలని కలెక్టర్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. కల్వర్టు ఎత్తు పెంచి నిర్మించేందుకు ప్రతిపాదిస్తామని కాలనీ వాసులకు కలెక్టర్ భరోసా ఇచ్చారు. అనంతరం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ ఆర్ అండ్ బి,పంచాయతీరాజ్, నీటిపారుదల శాఖ అధికారులతో విపత్తు నిర్వహణ నిధుల వినియోగంపై కలెక్టర్ చర్చించారు. విపత్తు నిర్వహణ నిధులకు సంబంధించి రోడ్లు,కల్వర్టులు, తెగిన చెరువులు,కుంటల మరమ్మతులకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ఇవ్వాలని కలెక్టర్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్ బి ఈ. ఈ. వెంకటరమణ,డీ ఈ రాములు,నీటిపారుదల శాఖ ఈ ఈ బ్రహ్మానందరెడ్డి, మున్సిపల్ కమిషనర్ నర్సయ్య,పి. ఆర్. ఆర్ అండ్ బి ఏ ఈ లు పాల్గొన్నారు.

# అరుదైన వ్యాధికి మెడికవర్ హాస్పిటల్ లో శస్త్ర చికిత్స

## పేషెంట్ చేయి, ప్రాణాలు కాపాడిన వైద్యులు



హన్మకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 2 ( విజన్ ఆంధ్ర ): వరంగల్ మెడికవర్ హాస్పిటల్ లో అరుదైన శస్త్ర చికిత్సతో వైద్య నిపుణులు పేషెంట్ చెయ్యి కాపాడారని మెడికవర్ హాస్పిటల్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో తెలిపారు. మొగుళ్లపల్లి మండలానికి చెందిన తిరుపతి అనే వ్యక్తి బ్రెయిన్ స్ట్రోక్ కి గురై ఒక ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందిన అనంతరం డిశ్చార్జ్ అయ్యారు. ఇంటికి చేరిన రోజే అతనికి కుడి చేయిలో విపరీతమైన నొప్పి రావడంతో స్థానికంగా ఉన్న డాక్టర్ ను సంప్రదించారు. డాక్టర్ పరీక్షించి, రక్త ప్రసరణ ఆగిపోవడం గమనించారు. అక్కడి నుండి వారు మెడికవర్ హాస్పిటల్ చేరుకుని, డాక్టర్లు కన్సల్టెంట్ కార్డియోథరాసిక్ వ్యాస్కులర్ సర్జన్ రవి కిరణ్, కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్ ప్రియాంక అత్యవసరంగా పరీక్షలు చేసి కుడి చేయి బ్రెచియల్ ఆర్టరిస్(చేతి ప్రధాన ధమని), రేడియల్(మణి కట్టు-ముంజేతి), ఉల్నర్ నాడి థ్రోమ్బోసిస్ ఏర్పడినట్లు గుర్తించారు. వెంటనే అర్తెరిల్ థ్రోమ్బెక్టమి శస్త్ర చికిత్స చేసి రక్త గడ్డలను తొలగించి, రక్త ప్రసరణను పునరుద్ధరించారు. సమయానికి చికిత్స అందించడంతో పేషెంట్ చేయి కాపాడగలిగారని తెలిపారు. ఈ సమయంలో పేషెంట్ కి కుడి కన్నులో చూపు మందగించడం కూడా గమనించబడిందని, కంటి వైద్యులు చేసిన టెస్టుల్లో కంటి నరానికి సంబంధించిన రక్తనాళాల్లో కూడా రక్త గడ్డలు ఉన్నట్లు తేలిందన్నారు. తదుపరి పరీక్షల్లో, ఆయన బ్రెయిన్ స్ట్రోక్, బహుళ రక్త గడ్డల ఆంటీ ఫోస్ఫో లిపిడ్ సింద్రోమ్ (ఎ పి ఎల్) వ్యాధి అని గుర్తించారు. ఈ వ్యాధి వల్ల రక్తం సులభంగా గడ్డ కట్టే అవకాశం ఎక్కువగా ఉంటుందని, దీని కోసం కూడా తగిన చికిత్స ప్రారంభించామని చెప్పారు. పేషెంట్ తిరుపతి మాట్లాడుతూ సమయానికి హాస్పిటల్ కి వచ్చానని డాక్టర్లు తగు విధంగా ట్రీట్మెంట్ చేసి నా చేయిని, ప్రాణాలను కాపాడారని కృతజ్ఞతలు తెలిపారు.

# వినాయక నిమజ్జనానికి సంబంధించిన ఏర్పాట్లను

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్‌లు



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ 02, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లోని ఖానాపూర్ (ప్రారంభ స్థానం), వినాయక్ చౌక్ , అంబేద్కర్ చౌక్ ఠాకూర్ హెూటల్, చందా, పెన్ గంగా నది పరిశీలించారు. పబ్లిక్ సేఫ్టీ, ట్రాఫిక్ నియంత్రణ, నిమజ్జన ఘాట్ల వద్ద శుభ్రత, వాహనాల రాకపోకలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాల నడుమ గణేష్ నిమజ్జనోత్సవం జరుపుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అధికారులతో కలిసి వినాయక శోభాయాత్ర కొనసాగే మార్గాలను పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని ఖానాపూర్ నుండి శోభాయాత్ర ప్రారంభం కానుండగా, భారీ విగ్రహాలను నిమజ్జనం చేసే బ్రిడ్జి వరకు గల మార్గాన్ని కలెక్టర్, ఎస్పీ నిశితంగా పరిశీలన జరిపారు. అక్కడక్కడా చెడిపోయి ఉన్న రోడ్డును యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయించాలని పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. శోభాయాత్రకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా రోడ్లకు ఇరువైపులా అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని, తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను పైకి భిగించాలని సూచించారు. ఈ నేపథ్యంలో ఏకధాటిగా భారీ వర్షాలు కురుస్తున్నాయని, పెన్ గంగ బ్రిడ్జ వద్ద నదిప్రవాహాన్ని దృష్టిలో ఉంచుకొని విగ్రహాల నిమజ్జనం కోసం సరిపడా క్రేన్లను అందుబాటులో ఉంచాలని,తగిన లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని, గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని, జనరేటర్, అంబులెన్సు, మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిమజ్జనోత్సవంలో ఏ చిన్న అపశ్రుతి జరగకుండా ముందస్తుగానే అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. వినాయక నిమజ్జన శోభాయాత్రకు అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటున్నామని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాల నడుమ శోభాయాత్ర నిర్వహించుకోవాలని సూచించారు. ప్రధానంగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా, నీటిలో మునిగి గల్లంతు కావడం, రోడ్డు ప్రమాదాలకు గురి కావడం వంటి ఘటనలు ఎక్కువగా జరిగేందుకు ఆస్కారం ఉన్నందున అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. పోలీస్, ఫైర్, ఆర్ అండ్ బీ, ట్రాన్స్కో, పంచాయతీరాజ్, ఫిషరీస్, రెవెన్యూ తదితర శాఖలన్నీ సమన్వయంతో పని చేస్తున్నాయని తెలిపారు. పోలీసు శాఖ సిబ్బంది తో సమన్వయం చేసుకుని, వారి సూచనలు పాటిస్తూ, నిర్దేశించిన మార్గం మీదుగా శోభాయాత్ర జరపాలని గణేష్ మండపాల నిర్వాహకులను కలెక్టర్ కోరారు. కలెక్టర్ వెంట డీఎస్పీ జీవన్ రెడ్డి,ఆర్డీఓ స్రవంతి, అదిలాబాద్ జైనథ్, బోరాజ్ తాసిల్దార్లు మున్సిపల్ కమిషనర్ ఆర్అండ్బీ, అగ్నిమాపక, ఫిషరీస్, పంచాయతీరాజ్, రెవెన్యూ తదితర శాఖల అధికారులు ఉన్నారు.

# భారీ వర్షాలకు జరిగిన నష్టాన్ని తక్షణమే

## కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలి

- కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాల్సిందే
- వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్,అధికారులకు, రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఆదేశాలు
- కింది స్థాయి అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలి



మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, సెప్టెంబర్ 2 ,(విజన్ ఆంధ్ర): ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జరిగిన నష్టాన్ని తక్షణమే కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆయన జిల్లా కలెక్టర్,ఇతర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ భారీ వర్షాల సమయంలో చెరువులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో చెరువుల పరిస్థితి పైన సమగ్ర అధ్యయనం చేయాలని సూచించారు. ఇప్పటి వరకు విపత్తు నిర్వహణ నిధుల కింద చేపట్టిన పనుల వివరాలతో కలెక్టర్లు నివేదిక సమర్పించాలని ఆయన ఆదేశించారు. వర్షాలు,వరదల కారణంగా జరిగిన పంట నష్టం అంచనా వేసి తక్షణమే నివేదిక పంపడంతో పాటు, గత సంవత్సరం ఏర్పాటు చేసిన ఎస్డీ ఆర్ ఎఫ్ వరదల సమయంలో బాగా పని చేసిందని, ఎన్డీఆర్ఎఫ్ తో పని లేకుండా ఎస్డీఆర్ ఎఫ్ సిబ్బందిలో నైపుణ్యాలు పెంచాలని తెలిపారు. రాష్ట్రంలో వర్షాల కారణంగా 1052 చోట్ల 1023 కిలోమీటర్ల మేర కు రోడ్లు దెబ్బతిన్నాయని సీఎం దృష్టికి అధికారులు తేగా, రోడ్ల డ్యామేజ్ పైన సమగ్ర నివేదిక తయారు చేయాలని సూచించారు. హెచ్ఎండీఏ పరిధిలో చెరువుల నోటిఫై చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వరదలలో చనిపోయిన వారి కుటుంబాలకు 5 లక్షల రూపాయల నష్ట పరిహారం అందించాలని, చని పోయిన జంతువులకు కూడా పరిహారం ఇవ్వాలని సూచించారు. కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించా ల్సిందేనని, కింద స్థాయి అధికారులు కూడా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అందరు కలెక్టర్లు,ఎస్పీలు జిల్లాలోనే ఉండి నిరంతరం అప్రమ త్తంగా ఉండాలని, మరి కొన్ని రోజులు వర్షాలు పడే అవకాశం ఉన్నం దున డిజాస్టర్ మేనేజ్మెంట్ పైన సమగ్ర నివేదిక తయారు చేసి కేంద్రానికి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి, మేడ్చల్ డిసిపి కోటిరెడ్డి, మల్కాజిగిరి డిసిపి పద్మజ, అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, ఆర్డిఓలు ఉపేందర్ రెడ్డి, శ్యాంప్రకాష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమీషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

## విద్యాశాఖ మంత్రిని నియమించాలి



నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 02,(విజన్ ఆంధ్ర): భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈరోజు తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపుల భాగంగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని మంగళవారం నారాయణపేట జిల్లా విద్యార్థులతో ర్యాలీగా వచ్చి స్థానిక సత్యనారాయణ చౌరస్తాలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాలో ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్ అధ్యక్షతన ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు నరహరి హాజరై మాట్లాడుతున్న సందర్భంగాలి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయి రెండు సంవత్సరాలు గడుస్తున్న కూడా విద్యారంగానికి ఈ అసెంబ్లీ సమావేశంలో విద్యారంగానికి అధిక బడ్జెట్ కేటాయించాలని మరియు పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ పీజీ నెంబర్స్మెంట్ 8,650 కోట్ల రూపాయలు తక్షణమే విడుదల చేయాలని గురుకుల పాఠశాలకు సొంత భవనాలు నిర్మించాలని సంక్షేమ హాస్టల్ లో ఉన్న విద్యార్థులకు మెస్,కాస్మోటిక్ చార్జీలు పెంచాలి. ప్రజా పాలన అంటూ ప్రభుత్వ మొత్తం పక్క దారి తీస్తున్న పరిస్థితి ఉంది విద్యార్థులకు న్యాయమైన సమస్యలు పరిష్కరించకుండా ఏదో పుక్కిటి పురాణాలతో ఉపన్యాసాలు చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే అసెంబ్లీ సమావేశాల్లో విద్యారంగానికి అధిక బడ్జెట్ కేటాయించాలని లేనియెడల సెక్రటేరియట్ ముట్టడించడానికి విద్యార్థులు సంసిద్ధంగా పూనుకుంటాం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భారీ ఉద్యమాలు నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నాం అన్నారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర సెక్రటేరియట్ ముందు భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో న్యాయమైన డిమాండ్లు అడుగుతుంటే అక్రమ అరెస్టులు చేయడం సరైనది కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల విద్యార్థులు 250 మంది,ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్, జిల్లా నాయకులు అశోక్, మహేష్, నవీన్, కనకప్ప, తదితరులు పాల్గొన్నారు

# నేడు జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన

- చంద్రుగొండ మండలం బెండాలపాడు లో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ మహోత్సవానికి హాజరు
- మంజూరు అయినవి 312, పూర్తి అయిన ఇండ్లు 72
- ముఖ్యమంత్రి చేతుల మీదుగా గృహప్రవేశాలు
- నెరవేరనున్న పేదోడి సొంతింటి కళ.. బెండాలపాడు లో పండుగ వాతావరణం..
- రేవంత్ రెడ్డి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 2(విజన్ఆంధ్ర) : పేదోడి సొంత ఇంటి కల నెరవేరబోతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి పైలెట్ ప్రాజెక్టుగా బెండాలపాడు గ్రామాన్ని ఎంచుకొని నిర్మాణాలు పూర్తి చేసి ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోబోతుంది. సొంత ఇంటి కల నెరవేరబోతున్న పేదవాడి కంట్లో ఆనందాన్ని స్వయంగా ఆస్వాదించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు భద్రాద్రి జిల్లాకు రానున్నారు. మారుమూల గిరిజన ప్రాంతమైన బెండలంపాడు గ్రామం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికై అధిక సంఖ్యలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి కావడం,రాష్ట్ర ముఖ్యమంత్రి ఈగ్రామాన్ని సందర్శించడం రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక ప్రాధాన్యం సంతరించుకుంది. పెద్ద ఎత్తున పూర్తయిన ఇండ్లలో పండుగ వాతావరణంలో గృహప్రవేశాలు జరగడం చారిత్రాత్మకంగా నిలువనుంది. కార్యక్రమం విజయవంతం కావడానికి అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఇప్పటికే అధికారులను ఆదేశించారు. సభా ప్రాంగణానికి వచ్చే లబ్ధిదారులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా రవాణా, త్రాగునీరు, పారిశుధ్యం, వైద్య సహాయం, భద్రత వంటి ఏర్పాట్లు పూర్తిగా చేయాలని సూచించారు. మధ్యాహ్నం 12 గంటలలోపే అన్ని బస్సులు సభా ప్రాంగణానికి చేరుకునేలా ప్రణాళికలు రూపొందించారు. సభలో అధిక జనసంచారం కారణంగా ఒత్తిడి తలెత్తే అవకాశమున్నందున చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీలు సభకు రాకుండా చూడాలని కలెక్టర్ సూచించారు. సభ ముగిసిన తరువాత బస్సుల్లో వచ్చిన లబ్ధిదారులు తిరిగి తమ గమ్యస్థానాలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేరుకునే వరకు అన్ని ఏర్పాట్లు జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది.

-ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట బందోబస్తు జిల్లా ఎస్పీరోహిత్ రాజు

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చంద్రుగొండ పర్యటనకు సంబంధించి జిల్లా పోలీస్ శాఖ తరఫున పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు వెల్లడించారు. చంద్రుగొండ లక్ష్య గార్డెన్స్‌లో సోమవారం బందోబస్తు విధులు నిర్వర్తించనున్న అధికారులు, సిబ్బందితో సమావేశమై ఎస్పీ పలు సూచనలు చేశారు. మొత్తం 1200 మంది పోలీసులు విధుల్లో పాల్గొని ముఖ్యమంత్రి పర్యటనను ఎటువంటి అవాంఛనీయ పరిస్థితులు లేకుండా విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వివరించారు. అధికారులు, సిబ్బంది తమకు కేటాయించిన బాధ్యతలను పూర్తిస్థాయిలో నిర్వర్తించాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల కదలికలపై ముందస్తు నిఘా పెట్టాలని, ఎలాంటి సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు కూడా పోలీసులకు సహకరించాలని కోరారు.

- ట్రాఫిక్ డైవర్షన్...

ముఖ్యమంత్రి పర్యటన సమయంలో వాహనదారులకు అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ట్రాఫిక్ డైవర్షన్ అమలు చేయనున్నట్లు ఎస్పీ తెలిపారు. రేపు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు వి ఎం బంజర నుండి కొత్తగూడెం వైపుకు వెళ్లే వాహనాలు కల్లూరు,తల్లాడ,ఏన్కూర్,జూలూరుపాడు మార్గం ద్వారా ప్రయాణించాలని సూచించారు. అదే విధంగా కొత్తగూడెం నుండి వి ఎం బంజర వైపుకు వెళ్ళే వాహనాలు ఏన్కూర్,తల్లాడ,కల్లూరు మీదుగా వెళ్లాలని సూచించారు. పోలీసుల సూచనలను పాటించి, ట్రాఫిక్ నియమాలను గౌరవించి సహకరించాలంటూ వాహనదారులను జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.


# జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ముందస్తు అనుమతులు లేకుండా ప్రజా బహిరంగ కార్యక్రమాలు, సభలు, ర్యాలీలు నిషేధం.**

**ఈనెల 30 తారీఖు వరకు నిబంధనలు వర్తిస్తాయి**

**నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవు.**

**ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా ఎస్పీ.**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ 02, (విజన్ ఆంధ్ర) :శాంతి భద్రతల పరిరక్షణ దృశ్య, జిల్లాలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా, ఆదిలాబాద్ జిల్లాలో ఉన్న ప్రశాంత వాతావరణ భంగం కాకుండా, సవ్యంగా కొనసాగించడానికి సెప్టెంబర్ 30 వ తారీకు వరకు జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ ఆక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలియజేశారు. ఈ మేరకు మంగళవారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేస్తూ వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 30 పోలీస్ ఆక్ట్ - 1861 అమల్లో ఉన్నందున జిల్లాలో డిఎస్పి లేదా ఆ పై స్థాయి అధికారుల నుండి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ప్రజా సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమిగుడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించరాదని మరియు సన్నాహాలు చేయరాదని తెలిపారు. నిషేధిత ఆయుధాలు, కత్తులు, కర్రలు, దుడ్డు కర్రలు, తుపాకులు, పేలుడు పదార్థాలు, దురుద్దేశంతో నేరాలను ఉసిగొలిపేటువంటి ఆయుధాలు కలిగి ఉండరాదని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది దారి తీసే ప్రజా సమావేశాలు, జన సమూహం లాంటివి పూర్తిగా నిషేధించబడ్డాయని తెలిపారు. అధిక శబ్దం వచ్చే స్పీకర్లు, డీజేలు వంటివి వాటికి అనుమతులు లేవని తెలిపారు. ప్రచార రథాలు, మైకులు, తదితర అధిక శబ్దం పరికరాలు నిషేధించబడ్డాయని సూచించారు. చట్ట ప్రకారం జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని సూచించారు. నిషేధంలో ఉన్న నిబంధనలను తప్పనిసరిగా ప్రతి ఒక్కరు పాటించాలని తెలిపారు. ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తుగా దరఖాస్తు చేసుకొని అనుమతులను పొందాలని సూచించారు. నిబంధనలను అతిక్రమించి ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.